జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 16 జూలై 2026 | సంపుటి: 19 | సంచిక: 131 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , ఆషాఢ మాసము , తిథి: పాడ్యమి - 11:53:40 వరకు నక్షత్రంపుష్యమి - 21:47:53 వరకు కరణంబవ - 11:53:40 వరకు, బాలవ - 22:21:00 వరకు పక్షంశుక్ల యోగంహర్షణ - 08:04:35 వరకు, వజ్ర - 28:30:30 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## అమెరికాలో టైమ్ సవరణ విధానానికి చెక్

### బిల్లును ఆమోదించిన ప్రతినిధుల సభ

వాషింగ్టన్,జూలై15(ప్రజాజ్యోతి): ఏటా రెండుసార్లు గడియారాల్లో సమయాన్ని మార్చే విధానానికి స్వస్తి పలికేందుకు అమెరికా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. 'డేలైట్ సేవింగ్ టైమ్'ను ఏడాది పొడవునా శాశ్వతం చేయడం కోసం ప్రవేశపెట్టిన 'సన్గ్÷న్

## తెలంగాణలో సర్ నమోదు పక్రియ

### గడువును అగస్ట్ 3 వరకు పొడిగించిన ఎన్నికల సంఘం

హైదరాబాద్,జూలై15(ప్రజాజ్యోతి): తెలంగాణలో సర్ నమోదు పక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ఆగస్టు 3 వరకు పొడిగించింది. సెప్టెంబర్ 9 వరకు అభ్యంతరాల స్వీకరణ, అక్టోబర్ 12న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని ప్రకటించింది. ఈనెల 24 వరకు ఉన్న ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ గడువును ఆగస్టు 3వ తేదీవరకు పొడిగించింది. అనేక జిల్లాల్లో

మిగతా 2లో..

## త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీ

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటన



హైదరాబాద్,జులై15(ప్రజాజ్యోతి): ఈనెలలోనే 50 నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గతంలో పనితీరు కనబరిచిన వారిని రెన్యూవల్ చేసే అవకాశం ఉందన్నారు. డీసీసీల పనితీరు బాగోలేకపోతే మార్చే అవకాశం ఉందని వెల్లడించారు. పార్టీ పదవులపై మీనాక్షి నటరాజన్‌తో చర్చించామని తెలిపారు. రెండు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అవుతామన్నారు. రెన్యువల్ విషయంలో ఇంకా ఎలాంటి

## అమృత్ భారత్ కింద రైల్వే స్టేషన్ల ఆధునీకరణ

### హై-టెక్ సిటీ రైల్వే స్టేషన్ పునరుద్ధరణ

### దక్షిణ మధ్య రైల్వే అధికారుల వెల్లడి




హైదరాబాద్,జూలై15(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో రూ. 26 కోట్ల వ్యయంతో పునరుద్ధరించిన హై-టెక్ సిటీ రైల్వే స్టేషన్ భారతీయ రైల్వే' అమృత్ భారత్ స్టేషన్ పథకం' కింద రైలు మౌలిక సదుపాయాలను ఆధునీకరించడం జరిగింది. ప్రయాణీకుల అనుభవాన్ని మెరుగుపరచడం పట్ల తన సంకల్పంలో భాగంగా, దేశవ్యాప్తంగా వివిధ రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధిని చేపట్టింది. ఈ దిశలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో, 40 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధికి ఎంపిక

మిగతా 2లో..

## డీలిమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు: సుప్రియ

హైదరాబాద్,జూలై15(ప్రజాజ్యోతి): డీలిమిటేషన్ బిల్లుపై తమ పార్టీ ఎలాంటి అధికారిక నిర్ణయం తీసుకోలేదని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్‌పవార్ వర్గం) వర్కింగ్ ప్రెసిడెంట్ సుప్రియా సూలే స్పష్టంచేశారు.

మిగతా 2లో..

# చావులోనూ ఎదురీతేనా..!?

## దూరమవుతున్న ఆ నలుగురు..

## చివరి యాత్రలో ఒంటరిగా మారుతున్న మనిషి



ఒకప్పుడు ఒక ఇంట్లో మరణం సంభవిస్తే అది ఆ కుటుంబానికే పరిమితమైన విషాదం కాదు... ఊరంతా ఆ బాధను తనదిగా భావించేది. ఇంటి ముందు పాడె సిద్ధమవుతుంటే భుజం ఇచ్చేందుకు ఎన్నో చేతులు ముందుకు వచ్చేవి. "చావుకు నలుగురు" అనేది కేవలం సామెత కాదు... మనిషి జీవితానికి సమాజం ఇచ్చే చివరి గౌరవం. ఆ నలుగురు నడిచే అడుగుల్లోనే మానవత్వం కనిపించేది. బాధలో ఉన్న కుటుంబానికి "మీరు ఒంటరివారు కాదు" అనే భరోసా వినిపించేది.

కానీ నేడు కాలం మారింది.. సాంకేతికత పెరుగుతున్న నేటి సమాజంలో ఆ బంధాలకు విలువలు సన్నగిల్లాయి. మనుషుల మధ్య దూరం మరింత పెరిగింది. ఫోన్‌లో సంతాపం చెప్పి బాధ్యత ముగిసిందనుకునే పరిస్థితి ఏర్పడింది. శ్మశానానికి వెళ్లేందుకు సమయం లేదని, పనుల ఒత్తిడి ఉందని చెప్పి మనిషిగా తన బాధ్యతల నుండి తప్పించుకునే స్థాయికి నేటి సమాజం వెళ్ళింది. అది కాస్త మనిషి చివరి ప్రయాణంలో భుజం ఇచ్చే నలుగురు కూడా దొరకని దుస్థితికి దారి తీస్తుంది. ఈ దుస్థితికి ఎవరు కారణం?

- పాడె మోసే భుజాలు కరువు..
- యంత్రాలకే చివరిబాధ్యత
- మసకబారుతున్న మానవ సంబంధాలు..
- మౌనంగా ఏడుస్తున్న విలువలు
- చివరి మజిలీకి బంధువులు దూరం..
- వైకుంఠ రథంలోనే అంతిమయాత్ర
- కోట్లు సంపాదించినా ప్రయోజనం ఏమిటి..
- చివరి నడకలో నలుగురు లేకపోతే?



ఒకప్పుడు పాడె భుజాన మోసుకోవడం అంటే మృతుడికి ఇచ్చే చివరి గౌరవంగా భావించేవారు. ఎండైనా... వానైనా... బురదైనా కిలోమీటర్ల దూరం నడుస్తూ చివరి వీడ్కోలు పలికేవారు. అది కేవలం ఆచారం కాదు... మానవత్వానికి ప్రతీక. ఇప్పుడు మాత్రం అనేక చోట్ల మృతదేహాలను భుజాలపై కాకుండా నేరుగా వాహనాల్లోనే శ్మశానానికి తీసుకెళ్తున్నారు. పాడె మోసే భుజాలు కరువవడం... బంధాలు బలహీనపడుతున్నాయనడానికి నిదర్శనంగా మారుతోంది.

### ఆఖరి దారిలో ఒంటరి అడుగులు

ఒకప్పుడు మృతదేహం ముందు దప్పులు మోగేవి... బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు పూలు చల్లుతూ చివరి యాత్రలో నడిచేవారు. నేడు వైకుంఠ రథంలో మృతదేహంతో పాటు కుటుంబ సభ్యులు, తలకొరివి పెట్టే వారు, దప్పులు కొట్టే వారు కూడా అదే వాహనంలో ప్రయాణించడం కనిపిస్తోంది. శ్మశానానికి నడిచే అడుగులు తగ్గిపోయాయి. చివరి యాత్ర కూడా యాంత్రికంగా మారిపోతోంది. బంధాలు తగ్గిపోవడానికి కారణాలెన్నో... ఉపాధి కోసం వలసలు, చిన్న కుటుంబాలు,

మిగతా 2లో..

## 2028 నాటికి వరంగల్ ఎయిర్‌పోర్టు పూర్తి

### బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు వెల్లడి



హైదరాబాద్,జూలై15(ప్రజాజ్యోతి): వరంగల్ ఎయిర్‌పోర్టును 2028 నాటికి పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఈ మేరకు కేంద్రప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందోన్నారు. అయితే ఆ క్రెడిట్ తీసుకునేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. 2011లో రైట్స్ కంపెనీ దేశంలో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు సాధ్యాసాధ్యాలపై చేసిన అధ్యయనంలో వరంగల్, కడప పేర్లు ఉన్నాయి. మోదీ ప్రభుత్వం వచ్చాక ఉడాన్ స్కీంతో ఎయిర్ పోర్టుల పెంపునకు శ్రీకారం చుట్టింది. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులకు ఆమోదం తెలిపింది. అందులో వరంగల్ కూడా ఉంది. భూసేకరణ పూర్తికాకపోవడం వల్లే ఎయిర్ పోర్టు నిర్మాణం ఇంత ఆలస్యమైంది. వరంగల్‌కు ఎయిర్‌పోర్టు వస్తోందంటే దానికి కారణం మోదీ. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్‌పోర్టు రాబోతోందని రామచందర్‌రావు చెప్పారు.

## సీతమ్మసాగర్‌కు పర్యావరణ అనుమతులు

### కేంద్రంతో నిరంతర సంప్రదింపులు

### ఉమ్మడి జిల్లాకు గోదావరి జలాల తరలింపు

### ప్రధాన అంశాలపై మంత్రి ఉత్తమ్‌తో తుమ్మల చర్చ

హైదరాబాద్,జూలై15(ప్రజాజ్యోతి): అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు వీలైనంత త్వరగా లభించేలా కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సీతారామ ఎత్తిపోతల పథకంతోపాటు సీతమ్మసాగర్



## మైనర్ బాలికపై అత్యాచారం కేసు

### ఐదుగురికి జీవిత ఖైదు విధించిన కోర్టు

జగిత్యాల,జూలై15(ప్రజాజ్యోతి): జిల్లాలోని మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2020లో మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం కేసులో ఐదుగురికి జీవిత ఖైదు శిక్ష పడిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు. నిందితులు లోకిని రాజేష్, దారంగుల సాయి కుమార్, మొగిలిపాక అనిల్ కుమార్, కుంచెపు శివ,

మిగతా 2లో..

# పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యంగా ప్రోత్సాహం

### గత ప్రభుత్వాల పాలసీలను కొనసాగిస్తున్నాం

### మా ప్రభుత్వానికి పాలసీ పెరాలసిస్ లేదు

### పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు 9 టిఎంసిల నీటికి యత్నం

### దివిటిపల్లిలో అమరరాజా బ్యాటరీ ప్రారంభించిన సిఎం రేవంత్



మహబూబ్‌నగర్,జూలై15(ప్రజాజ్యోతి): తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా గత ప్రభుత్వాల పాలసీలను కొనసాగిస్తున్నామని, అందులో మంచివుంటే మరింత మెరుగ్గా ముందుకు సాగుతున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మా ప్రభుత్వానికి పాలసీపెరాలసిస్ లేదని అన్నారు. గత ప్రభుత్వాల పాలసీలను మరింత మెరుగుపర్చి ముందుకు తీసుకెళ్తున్నాం అని అన్నారు. 1994 నుంచి 2004వరకు చంద్రబాబునాయుడు, 2004 నుంచి 2014వరకు వైస్ రాజశేఖర్ రెడ్డి, 2014 నుంచి 2023డిసెంబర్ వరకుగత ప్రభుత్వాలు తీసుకువచ్చిన

మిగతా 2లో..

## 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం

### ఫ్యూచర్ సిటీలో అమెజాన్‌ది కీలక పాత్ర

### అత్యంత అధునాతనంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం

### అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు సీఎం శంకుస్థాపన

హైదరాబాద్,జులై15(ప్రజాజ్యోతి): రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెట్టుబడులపై ప్రతి నెలా సమీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో

మిగతా 2లో..

## మేడిగడ్డపై కేంద్రం తీరు దారుణం

- ఎన్‌డిఎస్‌ఎ రిపోర్టుపై మండిపాటు
- పోలవరం విషయంలో ఒకలా..ఇక్కడ మరోలా
- రాష్ట్ర ఇంజనీర్ల నివేదికను బహిర్గతం చేయాలి
- ఢిల్లీలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- సిసిఐని తెరిపించాలని కేంద్ర మంత్రికి వినతి



న్యూఢిల్లీ,జూలై15(ప్రజాజ్యోతి): గతంలో పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతింటే.. ఎన్డీఎస్ఏ పట్టించుకోలేదు. మేడిగడ్డ పిల్లర్ కుంగితే మాత్రం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని కేంద్రం తీరుపై కెటిఆర్ మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజీపై నివేదిక ఇచ్చింది ఎన్డీఎస్ఏ కాదు.. ఎన్డీఏ అన్నారు

మిగతా 2లో..

# సంపాదకీయం

## నదుల అనుసంధానమే పరిష్కారం

ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాలు వెనక్కి పోయాయి. ఇప్పట్లో వానలు పడతాయన్న భరోసా లేదు. ఈ క్రమంలో తాగు,సాగునీటి సమస్యలతో పాటు ఆహార పదార్థాల లభ్యతపైనా ఆందోళన కలుగుతోంది. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ చర్యలపై కేంద్రం నిర్ణయాలు తీసుకోవాలి. ఈ నెల 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఈ సమావేశాల్లో ఎల్‌నినో పరిస్థితులు, ప్రత్యామ్నాయాలపై చర్చించాలి. సాగు,తాగునీటికి శాశ్వత ప్రణాళికలపై చర్చించాలి. కేవలం రాజకీయ ఎజెండాలతో ముందుకు సాగకుండా, వాటిని పక్కన పెట్టి ప్రజల కోసం నేతలు ఆలోచన చేయాలి. నదుల అనుసంధానం ఇందులో ప్రధానమైన సమస్య. మనదేశంలో ఎన్నో జీవనదులు ఉన్నాయి. వీటిని సన్మార్గం పట్టిస్తే దేశంలో కరువు కాటకాలకు వీలుండదు. నదులను అనుసంధానించడం, జలరక్షణనను జాతీయ విధానంగా తీసుకోవడం తక్షణావసరంగా గుర్తించాలి. రాష్ట్రాల మధ్య తగవులు తీరాలంటే ఇదే మంచి పద్దతి. నదుల్లో నీరు సముద్రంలోకి వృధాగా పోకుండా మళ్లింపు చర్యలు తీసుకోవాలి. దీనికి నదుల అనుసందానం చేయాలి. అలాగే నీటి సంరక్షణను కేంద్రం ఆధీనంలోకి తీసుకుని ఆయా రాష్ట్రాల అవసరాలను నెరవేర్చగలగాలి. ఇది చాలా ప్రధానమైన సమస్య. ఈ వర్షాకాల సమావేశంలో పార్లమెంట్ దీనిపై ఎన్నిరోజులైనా చర్చించాలి. అలాగే సమగ్ర ప్రణాళికలు సిద్దం చేయాలి. ఎన్నివేల కోట్లు అయినా నిధులు కేటాయించాలి. అప్పుడే దేశం ఎల్‌నినో లాంటి పరిస్థితులు వచ్చినా తట్టుకుంటుంది. ఎల్‌నినో ప్రభావాన్ని మనం ఆపలేం కనుక, దాని వల్ల కలిగే నష్టాన్ని తగ్గించవచ్చు. అందుకు ఇప్పటి నుంచే సరైన ప్రణాళిక, శాస్త్రీయ దృష్టి, సమర్థమైన ప్రభుత్వ విధానాలు, రైతులకు సకాలంలో మద్దతు అత్యవసరం. లేకపోతే వాతావరణ సంక్షోభం కేవలం వ్యవసాయాన్నే కాదు.. దేశ ఆహార భద్రతను, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, కోట్లాది ప్రజల జీవనోపాధిని తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉంది. భారతదేశంలో దాదాపు 60 శాతం వ్యవసాయం ఇప్పటికీ వర్షాలపైనే ఆధారపడి ఉంది. ముఖ్యంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాలు, పత్తి వంటి పంటలు ఎక్కువగా వర్షాధార ప్రాంతాల్లోనే సాగవుతాయి. వర్షాలు తగ్గితే దిగుబడులు పడిపోతాయి. రైతుల ఆదాయం తగ్గుతుంది. అప్పులు పెరుగుతాయి. చివరకు దేశ ఆహార భద్రత కూడా ప్రమాదంలో పడుతుంది. అందుకే వాతావరణ మార్పు అనేది కేవలం ప్రకృతి సమస్య కాదు.. అది ఆర్థిక, సామాజిక, ఆహార భద్రతకు సంబంధించిన పెద్ద సవాల్‌గా గుర్తించాలి. ఇటీవలి సంవత్సరాల్లో భారతదేశం తీవ్ర వాతావరణ వైపరీత్యాలను వరుసగా చూస్తోంది. ఒకవైపు రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, మరోవైపు కొద్ది గంటల్లోనే నెల రోజుల వర్షం కురిసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. జూన్‌లో భారీ వర్షాలు, ఆగస్టు లేదా అక్టోబరులో తీవ్ర పొడి వాతావరణం వంటి అసాధారణ పరిస్థితులు సాధారణమైపోతున్నాయి. పశ్చిమ వాతావరణ కల్లోలాలు, వేడి గాలులు, ఆకస్మిక తుఫాన్లు సంప్రదాయ వాతావరణ చక్రాన్ని పూర్తిగా మార్చేశాయి. ఈ పరిస్థితుల్లో రైతులు గత అనుభవాల ఆధారంగా పంటలు వేయడం ప్రమాదకరంగా మారుతోంది. ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గితే దాని ప్రభావం కేవలం రైతులకే పరిమితం కాదు. మార్కెట్లో ధరలు పెరుగుతాయి. పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతుంది. గోధుమలు, బియ్యం, పప్పులు, వంటనూనెల ధరలు పెరిగితే ద్రవ్యోల్బణం కూడా అధికమవుతుంది. గతంలో గోధుమలు, కొన్ని రకాల బియ్యం, చక్కెర ఎగుమతులపై ఆంక్షలు విధించాల్సి వచ్చిన సందర్భాలు ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం దేశీయ అవసరాలను ముందుగా తీర్చాల్సిన పరిస్థితి ఏర్పడటమే. వాతావరణ మార్పులు ఇప్పుడు భవిష్యత్ ప్రమాదం కాదు.. వర్తమాన వాస్తవం. ఒకప్పుడు ఋతువులు సమయానికి వచ్చేవి. వర్షాలు ఒక క్రమంలో కురిసేవి. రైతులు వాటిని ఆధారంగా చేసుకుని సాగు ప్రణాళికలు రూపొందించేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రపంచ పరిస్థితులు కూడా భారత్‌కు కొత్త సవాళ్లు విసురు తున్నాయి. అంతర్జాతీయ ఉద్రిక్తతలు, యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు కారణంగా ఇంధనాలు, ఎరువులు, ఖనిజాల ధరలు పెరుగుతున్నాయి. ఇవి వ్యవసాయ వ్యయాన్ని మరింత పెంచుతున్నాయి. ఖరీఫ్ సీజన్‌కు ఎరువుల నిల్వలు ఉన్నప్పటికీ, రబీ సీజన్‌కు సరిపోతాయా అనే సందేహాలు ఉన్నాయి. వాతావరణ మార్పుల కారణంగా పంటలపై తెగుళ్లు పెరిగితే పురుగుమందుల అవసరం కూడా అధికమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో సంప్రదాయ వ్యవసాయ పద్ధతులు మాత్రమే సరిపోవు. రైతులు వాతావరణానికి అనుగుణంగా పంటల ఎంపిక, సాగు పద్ధతులు మార్చుకోవాలి. మట్టిలో సేంద్రియ పదార్థాన్ని పెంచడం కూడా అత్యంత అవసరం. ఆవుపేడ, కంపోస్ట్, పెరటి ఎరువులు, జీవబొగ్గు వంటి సహజ వనరులను వినియోగించడం ద్వారా నేల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుంది. దీంతో వర్షాలు ఆలస్యమైనా పంటలకు రక్షణ లభిస్తుంది. రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గిస్తూ సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో పంటల బీమా వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలి. ముఖ్యంగా వర్షాధార ప్రాంతాల్లోని రైతులంద రికీ బీమా రక్షణ కల్పించాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు త్వరితగతిన పరిహారం అందేలా వ్యవస్థను బలోపేతం చేయాలి. అలాగే బహుళ పంటల సాగును ప్రోత్సహించడం ద్వారా ఒకే పంటపై ఆధారపడే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. దేశ ఆహార భద్రతను కాపాడాలంటే ఉత్పత్తి పెరగడం మాత్రమే కాదు.. నిల్వ సామర్థ్యం కూడా పెరగాలి. ప్రస్తుతం పంట కోత తర్వాత సరైన గిడ్డంగులు లేక లక్షల టన్నుల ధాన్యం వృథా అవుతోంది. ప్రతి గ్రామం లేదా మండల స్థాయిలో ఆధునిక గిడ్డంగులు నిర్మించి, రైతుల భాగస్వామ్యంతో నిర్వహించే విధానాన్ని అమలు చేయాలి. యువ పారిశ్రామికవేత్తలను ఈ రంగంలో ప్రోత్సహిస్తే గ్రామీణ ఉపాధి పెరగడంతో పాటు ఆహార నిల్వ వ్యవస్థ కూడా బలపడుతుంది. వాతావరణ మార్పులు ఇక తాత్కాలిక సమస్య కాదు. రాబోయే దశాబ్దాల్లో ఇవే వ్యవసాయ విధానాలను నిర్ణయించే ప్రధాన అంశంగా మారనున్నాయి. అందువల్ల ప్రభుత్వాలు, శాస్త్రవేత్తలు, రైతులు, సమాజం కలిసి ముందస్తు ప్రణాళికతో పనిచేయాలి.

# పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యంగా ప్రోత్సాహం

మొదటిపేజీ తరువాయి..

పాలసీలను మా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందన్నారు. గతప్రభుత్వాలపాలసీల్లో ఉన్న మంచి మేం కూడా ప్రోత్సహిస్తున్నాం.. మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో అమర రాజా గిగా కారిడార్‌లో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ తయారీ యూనిట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మంత్రులు శ్రీధర్ బాబు,జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి,అమర రాజా గ్రూప్ చైర్మన్ గల్లా జయదేవ్,ప్రభుత్వ విప్ యన్నం శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ లు డీకే అరుణ,మల్లు రవి, ఉమ్మడి జిల్లా ఎంఎల్ఏ లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హాజరయ్యారు. అమర రాజా గిగా కారిడార్‌లో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ తయారీ యూనిట్ ను



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ప్లాంట్ ఆవరణలో ముఖ్యమంత్రి మొక్క నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరరాజా అద్భుతమైన పరిశ్రమను ఇక్కడ ఏర్పాటు చేసిందని, 1983 లో అమరరాజా చిత్తూరు జిల్లాలో మొదటిసంస్థను ఏర్పాటు చేసిందన్నారు. అమర రాజా సంస్థ ఏర్పాటు చేసి 40 యేళ్లు అవుతోందన్నారు. అమర రాజా గ్లోబల్ సంస్థ.. అంటూ అమర రాజా కు దేశంలో పోటీ లేదన్నారు. చైనా, జపాన్, జర్మని, కొరియా లాంటి దేశాలనుఆదర్శంగా తీసుకుని అమర రాజా సంస్థ పనిచేస్తోందన్నారు. ప్రపంచంలో చైనా ఈవీవెహికిల్స్ కు లీడర్ గా ఉంది.. ఈవీ లో చైనాతో అమర రాజా సంస్థ పోటీ పడిపనిచేస్తోంది.. కాలుష్యం వేగంగా విస్తరిస్తోంది.. వాతావరణంలో మార్పులు వేగంగా వస్తున్నాయి.. ఎలినినో ప్రభావం కారణంగా వర్షాలు పడటం లేదు.. రైతులు ఇబ్బంది పడుతున్నారు.. కోవిడ్ తర్వాత వాతావరణంలోచాలా మార్పులు వచ్చాయని సిఎం అన్నారు. కాలుష్యం తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది.. కాలుష్య నియంత్రలోఈవీవెహికిల్స్అవసరం ఉంది.. దివిటిపల్లి అమర రాజా యూనిట్ లో 700 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు..ఇందులో 400 మంది మహిళా ఉద్యోగులు ఉండటంమహిళా సాధికారిత కు నిదర్శనం.. తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా పాలసీలుతీసుకువస్తున్నాం.. ప్రస్తుతం దేశ జీడీపీలో5 శాతం తెలంగాణ వాటా గా ఉంది.. కాని నేను దీనిపైన సంతోషంగా లేను.. దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచడమే మా లక్ష్యం.. 2034 నాటికి తెలంగాణను వన్ట్రిలియన్డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్నదే మా ధ్యేయం అన్నారు. అమర రాజా లాంటి సంస్థలు తెలంగాణ రైజింగ్ కు మద్దతుగా ఉంటున్నాయి.. తెలంగాణనుక్యూర్, ప్యూర్, రేర్ గా విభజించిపాలసీలు రూపొందించి ముందుకు వెళ్తున్నాం.. తెలంగాణ పరిశ్రమలు పెట్టాలంటే మౌలిక సదుపాయాలు ముఖ్యం.. పారదర్శకంగా విధానాలు రూపొందించుకుని ప్రభుత్వం ముందుకు వెళ్తోంది.. ఢిల్లీకి రాజు అయినా తల్లికి బిడ్డ అన్నట్లు గా నేను పాలమూరుబిడ్డను. ఆదర్శవంతంగా జిల్లా గా మహబూబ్నగర్ ను తీర్చిదిద్దుతున్నాం.. ఒకప్పుడుకరువు జిల్లాగా ఉండే మహబూబ్నగర్ ఇప్పుడు ఇతరజిల్లాలనుదత్తత తీసుకునే స్థాయికి ఎదిగాం.. విద్య లో భాగంగా ట్రిబుల్ ఐటీ, ఇంజనీరింగ్ కాలేజీలు,ఏటీసీసెంటర్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ జిల్లాలో ఏర్పాటు చేశాం.. బ్లూ కాలర్ జాబ్ ల కోసం ఏటీసీలు, పాలిటెక్నిక్ లు ఏర్పాటు చేస్తున్నాం.. ఉమ్మడి జిల్లాలోని కల్వకుర్తి, బీమా, ఆర్డీఎస్, నెట్టంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం.. త్వరలోనే మహబూబ్‌గర్ జిల్లా ప్రజలకుశుభవార్త వినిపిస్తున్నాం. పక్క రాష్ట్రంతో సంప్రదింపులుజరుగుతున్నాయి.. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు 90 టీఎంసీ లు సాధించే దిశగాచర్చలుజరుగుతున్నాయి.. డిండి ప్రాజెక్టుకు 30 టీఎంసీ కేటాయింపుల పై చర్చలుజరుపుతున్నాం.. పరిశ్రమలకు అనుకూల వాతావరణంసృష్టించి జిల్లా లో ఉపాధి అవకాశాలుకల్పిస్తాం.. పాలమూరు జిల్లాలో చాలా మంది రైతులు అమర రాజా కు భూములు ఇచ్చారు.. అత్యధిక ఉద్యోగాలు వాళ్లకుఇవ్వాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ఆర్ అండ్ బీ మినిస్టర్ గా గల్లాజయ్ దేవ్ తల్లి గల్లా అరుణ కొడంగల్ లో చాలా రోడ్లు మంజూరు చేశారు.. నేను రెండో సారి గెలవడానికి నాకు అవి ఉపయోగపడ్డాయని రేవంత్ అన్నారు.

## 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ఆయన మాట్లాడారు. అమెజాన్ డేటా సెంటర్ ఫ్యూచర్ సిటీలో కీలక పాత్ర పోషించనుందని అన్నారు. అత్యంత అధునాతన నగరంగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ఇక్కడ మరిన్ని పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతం ఉండాలనేది మా లక్ష్యం. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యాన్ని చేరుకుంటాం. ఐఎస్‌బీ, నల్సార్ సహా అనేక సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం. పారిశ్రామికవేత్తలకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. తెలంగాణ అభివృద్ధిలో ఓఆర్ఆర్, విమానాశ్రయం, ఫార్మా కంపెనీలు అనేక సేవలు అందిస్తున్నాయి. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మారబోతున్నాం. పరిశ్రమలు, టూరిజం, క్రీడా నైపుణ్యం, వైద్య రంగాల్లో పాలసీలు తెచ్చాం. హైదరాబాద్‌లోని 3వేల ఆర్టీసీ బస్సులు, 2లక్షల ఆటోలను ఈవీలుగా మార్చేందుకు కృషి చేస్తున్నాం. ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నాం. గొప్ప నగరంగా మారాలనే మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టాం. ఫార్మా పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తీసుకెళ్తున్నాం. హైదరాబాద్‌లో కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాం' అని రేవంత్‌రెడ్డి అన్నారు. పన్నెండేళ్ల వ్యవధిలో అమెజాన్ విస్తరణకు రూ.60వేల కోట్ల పెట్టుబడులు పెట్టేలా ఆ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పరస్పర అంగీకారం కుదుర్చుకుంది. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్ విస్తరణ కోసం 202 ఎకరాలు, చందన్‌వెల్లిలో 98 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. రూ.125 కోట్ల విలువ చేసే ప్రోత్సాహకాలు, రాయితీలు అమెజాన్‌కు అందించింది. తొలి విడతలో భాగంగా.. 24 నెలల్లో నిర్మాణ సంబంధిత పనులు పూర్తవుతాయి. అనంతరం రాబోయే 10 ఏళ్లలో మిగతా పనులు పూర్తి చేస్తారు. హైదరాబాద్‌లో క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధ, డిజిటల్ బ్యాంకింగ్, ఈ-కామర్స్, ఆరోగ్య సేవలు, ప్రభుత్వ డిజిటల్ సేవలు, స్టార్టప్‌లు, పరిశ్రమలకు అవసరమైన డిజిటల్ మౌలిక వసతులు మరింత బలోపేతం కావడంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. 2047 కల్లా 3 ట్రిలియన్ ఎకానమీకి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. భారత



జీడీపీకి 10శాతం అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. నగరంలో ఉన్న పరిశ్రమలను బయటకు తరలిస్తామన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టామని, డీజిల్ నుంచి ఈవీలుగా బస్సులను మారుస్తామని వెల్లడించారు. ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నామని అన్నారు. ఫార్చ్యూన్ కంపెనీలకు హబ్‌గా హైదరాబాద్ మారనుందని, ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన నగరాన్ని నిర్మిస్తున్నామని వెల్లడించారు. పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇస్తున్నామని, పారిశ్రామికవేత్తలకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నామని సీఎం చెప్పుకొచ్చారు. ప్రతి రంగానికి ప్రత్యేక పాలసీలు రూపొందించామని తెలిపారు. పాలసీలపై ఎప్పటికప్పుడు రివ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీకి అమెజాన్ డేటా సెంటర్ స్టెప్పింగ్ స్టోన్‌గా ఉంటుందన్నారు. ఫ్యూచర్ సిటీకి రాబోయే రోజుల్లో మరిన్ని పెట్టుబడులు రానున్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాగా, ఫ్యూచర్ సిటీలో 202 ఎకరాల్లో అమెజాన్ డేటా సెంటర్ నిర్మాణం జరగనుంది. 12 ఏళ్లలో రూ.60వేల కోట్లను అమెజాన్ వెచ్చించనుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు రామకృష్ణా రావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అమృత్ భారత్ కింద రైల్వే స్టేషన్ల ఆధునీకరణ

మొదటిపేజీ తరువాయి..

చేయబడినాయి. వీటిలో, బేగంపేట్ , వరంగల్ మరియు కరీంనగర్ అనే మూడు స్టేషన్లను ఇప్పటికే పునరాభివృద్ధి చేయడం ప్రారంభించారు. ఇదే ఉత్సాహంతో, హైదరాబాద్‌లోని హై-టెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో రూ.26 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి పనులు పూర్తయ్యాయి. ఈ స్టేషన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలై 17న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించి,'అమృత్ భారత్ స్టేషన్ పథకం' కింద హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో జరిగిన రూపాంతరాన్ని ప్రదర్శించడానికి మరియు పునరాభివృద్ధి ప్రాజెక్ట్ ముఖ్యవిశిష్టతలు మీడియా ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇన్‌ఫ్రా) కె. ముత్యాల నాయుడు, దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె. శివ హర్ష,సికింద్రాబాద్ డివిజన్ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (గతి శక్తి) శ్రీ ఆర్. మల్లికార్జున, సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (కో-ఆర్డినేషన్) శ్రీ ఎస్.వరుణ్ బాబు మరియు ఇతర ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు. సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి శ్రీధర్ మీడియా ప్రతినిధులకు ముఖ్యమైన వివరాలు తెలియజేశారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద భారతదేశవ్యాప్తంగా 1300కు పైగా రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీనిలో భాగంగా, తెలంగాణ రాష్ట్రంలో రూ. 2000 కోట్లకు పైగా వ్యయంతో 40 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ నగర పశ్చిమ కారిడార్‌లో ఉన్న హై-టెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను రూ.26 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి చేసినట్లు సీపీఆర్ఓ తెలియజేశారు. ఈ స్టేషన్‌లో ప్రస్తుతం 12 మీటర్ల వెడల్పు గల పాదచారుల వంతెన, అదనపు లిఫ్టులు, ఎస్కలేటర్లు, ప్రయాణీకులకు అనుకూలమైన సూచికలు, మెరుగైన స్టేషన్ ముఖభాగం, కొత్త పోర్టికో వంటి ఆధునిక సౌకర్యాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రయాణీకులకు గానీ, రైలు సేవలకు గానీ ఎలాంటి పెద్ద అసౌకర్యం కలగకుండా ఉండేందుకు పునరాభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి భారతీయ రైల్వేల దూరదృష్టికి ప్రతీకగా నిలుస్తూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశ ఆర్థిక కేంద్రాలకు ప్రపంచ స్థాయి పట్టణ రవాణా మౌలిక సదుపాయాలను అందించాలనే సంకల్పానికి మరో మైలురాయిగా నిలిచింది. విశాలమైన ప్రయాణికుల ప్రాంగణాలు, విమానాశ్రయ స్థాయిలో ఆధునిక సౌకర్యాలు, సమకాలీన శిల్పకళా వైభవం, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన స్మార్ట్ ప్రణాళికతో ఈ స్టేషన్ సరికొత్త రూపును సంతరించుకుని, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన హైదరాబాద్ ఐటీ కారిడార్ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రయాణికులకు అత్యున్నత ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసు

మొదటిపేజీ తరువాయి..

కుంచెపు వెంకటేష్ ఈ ఐదుగురు కలిసి గ్యాంగ్ రేప్ చేసిన ఘటనలో నిందితులపై ఐపీసీ చట్టం కింద మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యిందని వివరించారు. డీఎస్పీలు గౌస్ బాబా, రవీంధ్ర రెడ్డి కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి, నిందితుల పై పటిష్టమైన ఆధారాలతో ఛార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేశారని తెలిపారు. విచారణ సందర్భంగా ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణారావు సమర్థవంతంగా వాదనలు వినిపించగా, కోర్టు డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టారని తెలిపారు. కేసులోని ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి రత్న పద్మావతి నిందితులను దోషులుగా తేల్చి జీవిత ఖైదు తో పాటు , ఒక్కొక్కరికి రూ 20వేల జరిమానా విధించారని పేర్కొన్నారు. మైనర్ బాలికకు రూ. 12 లక్షలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారని వెల్లడించారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మహిళలు , విద్యార్థినులు తమపై జరిగే వేధింపులు, అన్యాయాల గురించి నిర్భయంగా ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీ

నిర్ణయం తీసుకోలేదన్నారు. మండల కమిటీలో డీసీసీల రిపోర్ట్గ ÷నైల్ అని స్పష్టం చేశారు. ఎంపీ రేణుకా చౌదరితో మాట్లాడానని మహేశ్ తెలిపారు. 'తాను మాట్లాడిన ఉద్దేశం వేరని నాతో అన్నారు. ఖమ్మంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నాయని అన్నట్లు రేణుక నాతో చెప్పారు.. కానీ ఆ వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేశారు' అని తెలిపారు. కూనంనేని మిత్రపక్షం అయినప్పటికీ అక్కడ కాంగ్రెస్ క్యాడర్ కూడా ఉందన్నారు. దానిని కాపాడుకునే ప్రయత్నంలో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడి ఉంటారని చెప్పుకొచ్చారు. కూనంనేనితో తమకెలాంటి విభేదాలూ లేవన్నారు. స్థానిక గా ఉన్న సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకోవాలని చెప్పారు. ప్రతి చిన్న విషయానికి గాంధీభవన్‌కు రావటం మానుకోవాలని క్యాడర్‌కు సూచించారు. నలుగురు ఐదుగురు మినహా అందరు డీసీసీ అధ్యక్షుల పని తీరు బాగుందని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.



## అమెరికాలో టైమ్ సవరణ విధానానికి చెక్

మొదటిపేజీ తరువాయి..

ప్రొటెక్షన్ యాక్ట్' బిల్లుకు అక్కడి ప్రతినిధుల సభ ఆమోదం తెలిపింది. ప్రతినిధుల సభలో మంగళవారం జరిగిన ఓటింగ్‌లో 308-117 ఓట్ల భారీ మెజారిటీతో ఈ బిల్లు ఆమోదం పొందింది. ప్రతినిధుల సభలో ఆమోదం పొందిన ఈ బిల్లు అధ్యక్షుడు సంతకం చేస్తే అధికారిక చట్టంగా మారుతుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ బిల్లుకు పూర్తి మద్దతు ప్రకటించారు. తాను అధికారంలోకి వస్తే ఈ గడియారాలు మార్చే విధానాన్ని ముగిస్తానని గతంలోనే ఆయన హామీ ఇచ్చారు. ఈ చట్టం వల్ల ప్రజలకు సాయంత్రం పూట ఎక్కువ సమయం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ట్రంప్ ఈ బిల్లుపై అతి త్వరలో సంతకం చేయనున్నారు. సూర్యుడు త్వరగా ఉదయించే వేసవి నెలల్లో.. ఉదయం 4 నుంచి 5 గంటలకే ఎండ




వచ్చేస్తుంది. ఆ సమయంలో చాలామంది నిద్రపోతుంటారు. చాలా వరకు సమయం నిద్రలోనే వృథా అవుతుంది. గడియారాన్ని ఒక గంట ముందుకు జరపడం వల్ల.. సాయంత్రం పూట సహజమైన సూర్యకాంతిని ఎక్కువ సమయం ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంటుంది. అమెరికా, కెనడా, బ్రిటన్, ఐరోపా దేశాలతో పాటు దాదాపు 70కి పైగా దేశాలు ఈ విధానాన్ని పాటిస్తున్నాయి. అమెరికన్లు వేసవి కాలంలో గడియారాలను ఒక గంట ముందుకు జరుపుతారు. దీన్నే 'స్ప్రింగ్ ఫార్వర్డ్' అంటారు. శీతాకాలంలో మళ్లీ ఒక గంట వెనక్కి జరుపుతారు. దీన్నే 'ఫాల్ బ్యాక్' అంటారు. ఇలా సమయాన్ని మార్చే విధానాన్ని పూర్తిగా ఆపేసి.. ఏడాది పొడవునా ఒకే టైమ్ ఉంచాలనే ఉద్దేశంతోనే అమెరికా ప్రభుత్వం కొత్త బిల్లును తీసుకువచ్చింది.

## తెలంగాణలో సర్ నమోదు పక్రియ

సర్‌పై అవగాహన లేక మందకోడిగా కొనసాగుతుండగా గడువు సమీపిస్తుండడంతో అనేక రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణను పొడిగించాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి వినతి పత్రాలు అందించాయి దీంతో స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం ఈ గడువు పొడిగింపును ప్రకటించింది. అర్హత తేదీగా అక్టోబర్ 1వ తేదీ నాటికి ఓటర్ల వివరాల సవరణను పరిగణనలోకి తీసుకుంటూ నూతన షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నూతన షెడ్యూల్ ప్రకారం బూత్ స్థాయి అధికారులు ఇప్పటికే జూన్ 25 నుంచి ప్రారంభించిన ఇంటింటి సర్వే పక్రియ ఆగస్టు 3 వరకు కొనసాగుతుంది. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ పనులను సైతం అధికారులు ఆగస్టు 3 నాటికి పూర్తి చేస్తారు. ఆ తర్వాత ఆగస్టు 10న రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ముసాయిదా జాబితా అధికారికంగా విడుదల కానుంది. ముసాయిదా జాబితా విడుదలైన అనంతరం, కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేందుకు , తప్పుల మార్పులు-చేర్పులకు సంబంధించిన అభ్యంతరాల స్వీకరణకు ఎన్నికల సంఘం నెల రోజుల పాటు గడువునిచ్చింది. ప్రజలు ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 9 వరకు తమ దరఖాస్తులను సమర్పించే అవకాశం కల్పించారు. ప్రజల నుంచి వచ్చే ఈ అభ్యంతరాలు, క్లెయిమ్‌లకు సంబంధించిన నోటీసుల జారీ, వాటి పూర్తి స్థాయి పరిష్కార పక్రియను అధికారులు ఆగస్టు 10 నుంచి అక్టోబర్ 8 వరకు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆ పక్రియ అంతా ముగిసిన తర్వాత అన్ని సవరణలతో కూడిన తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 12న అధికారికంగా ప్రకటించనున్నారు.

## డీలిమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు: సుప్రియ

దీనిపై జరుగుతున్న ప్రచారం 'టీకప్పులో తుపాను' లాంటిదేనని పేర్కొన్నారు. ఎన్డీయే కూటమికి తాము మద్దతు ఇవ్వనున్నట్లు వస్తున్న వార్తలను కొట్టిపారేశారు. ఓ జర్నలిస్టు స్నేహితుడితో తన వాట్సప్‌లో జరిగిన వ్యక్తిగత సంభాషణను పార్టీ అధికారిక అభిప్రాయంగా ప్రచారం చేయడం సరికాదని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని.. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకూడదని పార్టీ భావిస్తోందని ఆమె తెలిపారు. అన్ని రాష్ట్రాల్లో లోక్‌సభ సీట్లను 50 శాతం పెంచి, దానిని ఎలా అమలు చేస్తారో అధికారికంగా వెల్లడిస్తే, నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు మద్దతు ఇచ్చే విషయాన్ని తమ పార్టీ పరిశీలిస్తుందని చెప్పారు. బిల్లును చూడకుండానే స్పందించడం సరికాదని అన్నారు.



## పారదర్శకంగా మెడికల్ బోర్డు నిర్వహించాలి

- కార్మికుల హక్కులపై రాజీ లేదు
- రాజకీయ యాత్రలతో కార్మికులను మోసం చేయొద్దు
- సింగరేణి భవిష్యత్తు కోసం కొత్త బొగ్గు గనులు కేటాయించాలి
- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్



**మంచిర్యాల, 15, జూలై (ప్రజాజ్యోతి) :** సింగరేణిలో ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న మెడికల్ బోర్డును పూర్తిగా పారదర్శకంగా, గతంలో అమలైన నిబంధనల ప్రకారమే నిర్వహించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పీ-3 గని వద్ద బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. గతంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మెడికల్ బోర్డులో జరిగిన అవకతవకలపై విజిలెన్స్ విచారణ చేపడతామని ప్రకటించడం కార్మికుల్లో తీవ్ర గందరగోళానికి దారితీసిందన్నారు. మెడికల్ బోర్డును నిలిపివేయడాన్ని వ్యతిరేకిస్తూ ఏఐటీయూసీ చేపట్టిన ఉద్యమాలు, సమ్మె నోటీసు కారణంగానే ప్రభుత్వం, యాజమాన్యం బోర్డు నిర్వహణకు ముందుకు వచ్చాయని తెలిపారు. గతంలో అమలైన విధానాలనే సంబంధిత వ్యాధులను పరిగణనలోకి తీసుకుని అర్హులైన కార్మికులకు ఇన్వాలిడేషన్ నిబంధనలు యథాతథంగా అమలు చేయాలని కోరారు. ఎలాంటి వివక్ష, అన్యాయం జరిగినా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వం, యాజమాన్యాన్ని హెచ్చరించారు. గత నెల రోజులుగా కొన్ని రాజకీయ పార్టీలు "సింగరేణి భరోసా యాత్రలు", "బాయి బాటలు" పేర్లతో కార్మికులను మరోసారి మోసం చేసి ఎన్నికల ప్రయోజనాలు పొందేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. నిజంగా కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే రాజకీయ యాత్రలు కాకుండా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. శ్రావణపల్లి, ఇల్లందు, బెల్లంపల్లి ప్రాంతాల్లో ఇప్పటికే పరిశీలన పూర్తయిన కొత్త బొగ్గు గనులను ఎలాంటి జాప్యం లేకుండా సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ బలోపేతానికి కొత్త గనుల కేటాయింపు అత్యవసరమని, ప్రైవేటీకరణకు తావులేకుండా ప్రభుత్వ రంగ సంస్థను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. తాడిచర్ల--2 గనికి అనుమతి రావడం స్వాగతించదగిన పరిణామమేనని, అయితే 2013లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి సహా అనేక ఉద్యమాలు నిర్వహించిన తర్వాతే ఈ నిర్ణయం వచ్చిందన్నారు. ఇదే విధంగా మిగిలిన ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులకు కూడా వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరారు. టీఆర్ఎస్ నాయకురాలు కవిత సింగరేణి ప్రాంతాల్లో పర్యటిస్తూ ఏఐటీయూసీపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి, సింగరేణి యూనియన్ గౌరవాధ్యక్షురాలిగా కొనసాగిన సమయంలో కార్మికులకు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా గత ప్రభుత్వాల మాదిరిగానే రాజకీయ జోక్యాన్ని పెంచుతోందని విమర్శించారు. కోల్ ఇండియా తరహాలో పెర్క్స్‌పై ఆదాయపు పన్ను భారాన్ని యాజమాన్యమే భరించేలా చర్యలు తీసుకోవాలని, సింగరేణికి బకాయి ఉన్న రూ.54 వేల కోట్లను విడుదల చేయాలని, సొంతింటి పథకాన్ని అమలు చేయాలని, సింగరేణి వ్యవహారాల్లో రాజకీయ జోక్యాన్ని పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 31 ప్రధాన డిమాండ్లపై ఇప్పటికే ప్రాంతీయ కార్మిక కమిషనర్ (ఆర్ఎల్‌సీ) సమక్షంలో, అలాగే యాజమాన్యంతో ఒక దఫా చర్చలు జరిగాయని, త్వరలో గుర్తింపు సంఘం, యాజమాన్యంతో మరో దఫా చర్చలు జరగనున్నాయని తెలిపారు. ఆ చర్చల్లో కార్మికుల డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోకపోతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని మెరుపు సమ్మెకు దిగడం ఖాయమని హెచ్చరించారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సింగరేణి పర్యటన సందర్భంగా 12వ వేజ్ బోర్డు (జేబీసీసీఐ--12) కమిటీని వెంటనే ఏర్పాటు చేసి, వేతన ఒప్పందాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. కార్మికుల ఐక్యతే సింగరేణి పరిరక్షణకు నిజమైన బలమని పేర్కొన్న కొరిమి రాజ్‌కుమార్, రాజకీయాలకు అతీతంగా ప్రతి కార్మికుడు సంఘటితంగా పోరాడితేనే హక్కులు సాధించగలమన్నారు. కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా ఏఐటీయూసీ ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ గేట్ మీటింగ్‌లో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్.కె. బాజీ సైదా, బెల్లంపల్లి రీజియన్ మైనింగ్ స్టాఫ్ నాయకుడు వంగరి రాజేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, జీఎం చర్చల ప్రతినిధులు ఐర్ల బుచ్చయ్య, నాగభూషణం, ఫిట్ కార్యదర్శులు మోతె లచ్చన్న, నర్సింగరావు, మీడియా ప్రతినిధి రాజేందర్, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి నల్లు సత్తయ్య, నాయకులు బలవేణి శ్రీనివాస్, కొత్తపల్లి శ్రీకాంత్, నర్సింగం, రాజమౌళి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి టీజీబీజీకేఎస్ వినతి

బొగ్గు బ్లాకుల కేటాయింపు నుంచి వేతన ఒప్పందం వరకు తొమ్మిది ప్రధాన డిమాండ్లు



**మంచిర్యాల, 15, జూలై (ప్రజా జ్యోతి) :** సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల ప్రయోజనాల పరిరక్షణ, సంస్థాగత బలోపేతం కోసం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీజీబీజీకేఎస్) నాయకులు వినతిపత్రం అందజేశారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పీ-3&3ఏ గనిని కేంద్ర మంత్రి సందర్శించిన సందర్భంగా సంఘం నాయకులు పలు కీలక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రంలో సింగరేణి సంస్థ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మొత్తం తొమ్మిది ప్రధాన డిమాండ్లను ప్రస్తావించారు. శ్రావణపల్లి, 3&6 డిప్యూ గని, మనుగూరు ఓపెన్‌కాస్ట్‌తో పాటు వేలానికి సిద్ధంగా ఉన్న అన్ని బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించాలని కోరారు. గతంలో ప్రైవేట్ సంస్థలకు కేటాయించిన కోయగూడెం-3, సత్తుపల్లి-3 బొగ్గు బ్లాకుల కేటాయింపును రద్దు చేసి తిరిగి సింగరేణికి అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చే ప్రాధాన్యతతో పర్యావరణ, అటవీ అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. తెలంగాణ విద్యుత్ సంస్థలు సింగరేణికి చెల్లించాల్సిన సుమారు రూ.57 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. చెకుముకపల్లి పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న ఇసుక మైనింగ్‌ను రద్దు చేసి ప్రభుత్వ భూములను పరిరక్షించాలన్నారు. బొగ్గు మంత్రిత్వ శాఖ కమిటీ నిర్వహించిన సైట్ విజిట్, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల వినియోగంపై జరిగిన విచారణ నివేదికను బహిర్గతం చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ బొగ్గు వేతన ఒప్పందం (ఎన్‌సీడబ్ల్యూఏ) కోసం వేతన కమిటీని తక్షణమే ఏర్పాటు చేసి, కొత్త వేతన ఒప్పందాన్ని త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఇతర రాష్ట్రాల్లోని బొగ్గు గనులను వేలం ప్రక్రియ లేకుండానే సింగరేణికి కేటాయించేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో బొగ్గు ఉత్పత్తి, నిల్వల గణాంకాల్లో చోటుచేసుకున్నట్లు పేర్కొంటున్న అక్రమాలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటీ)తో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలను కేంద్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో తక్షణమే నిర్వహించాలని వినతిపత్రంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్, మాజీ ఉపాధ్యక్షులు పెట్టం లక్ష్మణ్, కేంద్ర కార్యదర్శి పానుగంటి సత్తయ్య, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పొగాకు రమేష్, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అన్వేష్ రెడ్డి, గడ్డం రమణారెడ్డి, ఏరియా కార్యదర్శి సాదుల భాస్కర్, ఉత్తేజ రెడ్డి, ఫిట్ కార్యదర్శులు తీగల వెంకటరెడ్డి, తౌటి నరేష్, కురుమ వికాస్, దుర్గం రవి, డివిజన్ నాయకులు తిరుపతిరావు, తిరుపతి రెడ్డి, వినయ్, గోవిందుల రమేష్, సముద్రాల అన్వేష్, రాజేంద్రప్రసాద్, సాల్మన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జ్ఞాన సరస్వతి నూతన ఆలయ పునర్నిర్మాణ పనులకు శాస్త్రోక్తంగా భూమి పూజ





- వేదమంత్రాల సాక్షిగా భూపూజ

**బాసర, జూలై 15 (ప్రజా జ్యోతి) :** భారతదేశంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన ప్రముఖ విద్యా స్వరూపిణి, జ్ఞాన ప్రదాయిని అయిన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయ పునర్నిర్మాణ పర్వంలో మరో మహత్తర ఘట్టం ఆవిష్కృతమైంది. భక్తుల మనోభీష్టాన్ని నెరవేరుస్తూ, అమ్మవారి నూతన ఆలయ నిర్మాణ పునాది పనులకు బుధవారం ఉదయం 11:00 గంటలకు శాస్త్రోక్తంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీకారం చుట్టారు. ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) అంజనాదేవి పర్యవేక్షణలో, ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాఠక్, ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి ఆధ్వర్యంలో ఈ పవిత్ర భూమిపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ వేద పండితులు, అర్చక స్వాములు మంగళకరమైన వేదమంత్రాలు, ఉపనిషత్ పఠనాల నడుమ విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, భూమాత పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం నూతన శంకుస్థాపన పనులను మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా ప్రారంభించారు. అమ్మవారి నూతన మంగళ ప్రాకారాలు, దివ్యమైన కట్టడాలతో ఈ క్షేత్రం రాబోయే రోజుల్లో మరింత శోభాయమానంగా తీర్చిదిద్దబడుతుందని ఈ సందర్భంగా అర్చక బృందం ఆశీర్వచనాలు పలికారు.

**పాల్గొన్న ప్రముఖులు :** ఈ పరమ పవిత్రమైన కార్యక్రమంలో సైట్ ఇంజనీర్లు రామకృష్ణ, నాగరాజు, మురళీకృష్ణలతో పాటు ఆలయ అర్చకులు, వేద పండితులు, దేవస్థాన ఉన్నతాధికారులు, సిబ్బంది మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు. అమ్మవారి నూతన దివ్యాలయ రూపుదిద్దుకోనుండటంతో బాసర క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత వెల్లివిరిసింది.

## వర్షాల కోసం రైతుల ప్రత్యేక పూజలు..









**బాసర జూలై 15(ప్రజా జ్యోతి) :** బాసర మండల కేంద్రంలో గత ఇరవై రోజులుగా వర్షాలు కురవకపోవడంతో రైతులు సాగు చేసిన సోయాబీన్ పంటలు, పచ్చ నారుమడులు ఎండిపోతున్నాయి. దీంతో బుధవారం గ్రామ రైతులు, గ్రామస్తులు కలిసి గ్రామదేవతలు, మహా పోచమ్మ అమ్మవారికి గోదావరి జలాలతో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి వరుణదేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిపించాలని ప్రార్థించారు. గోదావరి నది వరకు భజన బృందాలు, బాజాభజంత్రీలతో సంప్రదాయబద్ధంగా ఊరేగింపుగా వెళ్లిన రైతులు, గ్రామ పెద్దలు నదిలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం గోదావరి జలాలను తీసుకువచ్చి సరస్వతి అమ్మవారి ఆలయంతో పాటు గ్రామదేవతలు, పోచమ్మ ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించి, పంటలు కాపాడేలా వర్షాలు కురవాలని భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు.

## విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి శ్రద్ధగా చదువుకోవాలి - జిల్లా కలెక్టర్ రాజర్షిషా







**సోనాల, జూలై 15 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులు సోషల్ మీడియా, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి శ్రద్ధగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు. బుధవారం సోనాల మండల కేంద్రంలోని పిఎంశ్రీ జడ్పీ సెకండరీ పాఠశాలలో నిర్వహించిన ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం పూట రాగి జావ వంటి పౌష్టికాహారాన్ని అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థినుల్లో రక్తహీనత నివారణకు రాగి జావ ఎంతో దోహదపడుతుందని, జంక్ ఫుడ్, చిప్స్ వంటి వాటికి దూరంగా ఉండి విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీ ఆధ్వర్యంలో ఒక ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.. దీని ద్వారా వచ్చే ఫిర్యాదులను హెచ్ఎంతో కలిసి కమిటీ స్వయంగా పరిశీలించి పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. అలాగే, విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు ఏపీజే అబ్దుల్ కలాం, డా. బి.ఆర్. అంబేద్కర్, ఎస్.ఆర్. శంకరన్ వంటి మహనీయుల జీవిత విశేషాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చినట్లు తెలిపారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లను కేవలం చదువు కోసమే ఉపయోగించాలని, రీల్స్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ క్రీడల్లోనూ రాణించాలని హితవు పలికారు. పాఠశాల అభివృద్ధికి డీఆర్డీఓ సహకారంతో న్యూట్రీ గార్డెన్స్, కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్, టాయిలెట్ల నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా మండలంలో కొత్త ఎంఆర్ఓ ఆఫీస్ భవన నిర్మాణాన్ని సైతం త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాలలో గ్రంథాలయం, న్యూట్రి గార్డెన్‌ను ప్రారంభించి మొక్కను నాటి నీరు పోశారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి అధికారులకు తగు చర్యల నిమిత్తం ఆదేశాలకు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఈఓ మాధవి, డిఆర్డీఓ రవీందర్ రాథోడ్, ఎంఆర్ఓ మల్లేష్, ఎంపీడీఓ రత్నాకర్ రావు, ఎంఈఓ ఉస్మాన్, సర్పంచ్ బిందుజ, ప్రధానోపాధ్యాయులు సచిన్, విద్యాశాఖ సిబ్బంది అజయ్, విడిసి సభ్యులు తుల శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఐఐఐటిలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి









రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశం

**బాసర జూలై 15 (ప్రజాజ్యోతి) :** బాసర రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఐఐఐటి) విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యాభ్యాసం చేసేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. బుధవారం ఆయన వర్సిటీని సందర్శించి, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్యాంపస్‌లో విద్యార్థులకు నిరంతర విద్యుత్, సురక్షిత త్రాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన భోజన సదుపాయాలు కల్పించడంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందుతున్న వసతులపై ఆరా తీశారు. ఏ విద్యార్థీ చదువు మధ్యలో ఆపేయకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని, చదువు పూర్తయిన వెంటనే ఉపాధి అవకాశాలు లభించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. వర్సిటీలో అడ్మిషన్ల ప్రక్రియ, విద్యాబోధన తీరుపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, విద్యా ప్రమాణాలను పెంచేందుకు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వర్సిటీ అభివృద్ధి, వసతుల గురించి చైర్మన్‌కు వివరించారు. అనంతరం చైర్మన్ ను, కమిషన్ సభ్యులను అధికారులు సన్మానించారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కుస్రం నీలాదేవి, వైస్ చాన్సలర్ గోవర్ధన్, భైంసా ఏఎస్పీ సాయికిరణ్, డీఎస్సీ వెంకట రామయ్య, ఎస్సీ, ఎస్టీ సెల్ కన్వీనర్ అజయ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోనాల వైన్స్‌లో చోరీ



**సోనాల, జూలై 15 (ప్రజాజ్యోతి) :** సోనాల మండల కేంద్రంలో అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. స్థానిక సిరి వైన్ షాప్‌ను టార్గెట్ చేసిన గుర్తుతెలియని దుండగులు భారీ చోరీకి పాల్పడ్డారు. అర్ధరాత్రి సమయంలో వైన్ షాప్ వద్దకు చేరుకున్న దుండగులు, షాప్ యొక్క షట్టర్‌ను బద్దలు కొట్టి లోపలికి ప్రవేశించారు. దుకాణంలో ఉన్న సుమారు 65 వేల విలువైన ఖరీదైన మద్యం బాటిళ్లతో పాటు, కౌంటర్‌లో ఉంచిన 35 వేల నగదును దొంగిలించి అక్కడి నుండి పరారయ్యారు. మొత్తం కలిపి దాదాపు లక్ష రూపాయల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. ఈ దొంగతనం అంతా వైన్ షాప్‌లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యింది. దుండగులు షట్టర్ పగలగొట్టడం, మద్యం, నగదుతో ఉడాయించిన దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలో స్పష్టంగా కనిపించాయి. ఉదయాన్నే దుకాణం తెరిచేందుకు వచ్చిన నిర్వాహకులు షట్టర్ పగిలి ఉండటం చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజీని స్వాధీనం చేసుకున్నారు. వైన్ షాప్ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ విజువల్స్ ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## వాంకిడిలో 108 అంబులెన్స్ తనిఖీ

- అత్యవసర సేవల్లో అప్రమత్తంగా ఉండాలని ఆదేశం




**ఆసిఫాబాద్ జూలై 15 :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యక్రమ అధికారి సామ్రాట్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బాధ్యతల అధికారి ఇ.ఎం.ఇ కొండలరావు బుధవారం తనిఖీ చేశారు. అంబులెన్స్‌లో ఉన్న వైద్య పరికరాలు, మందుల నిల్వ, పనితీరును పరిశీలించారు. నిర్వహణకు సంబంధించిన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. వర్షాకాలంలో అత్యవసర కేసులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున, అంబులెన్స్‌ను ఎప్పుడూ సిద్ధంగా ఉంచి, ఎవరైనా ఫోన్ చేసిన వెంటనే వెళ్లాలని సిబ్బందికి సూచించారు. కొత్త సాంకేతికతను ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ మండల ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలు అందించాలని తెలిపారు. 108 సేవలను అందరూ వంద శాతం వినియోగించుకోవాలని అని అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 108 వైద్య సాంకేతిక నిపుణుడు ప్రవీణ్, డ్రైవర్ సాయి తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రిక్స్ ట్రేడ్ యూనియన్ ఫోరం-2026 సదస్సు

- కార్మికుల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధిపై మంత్రి డా.జి.వివేక్ వెంకటస్వామి పిలుపు



**మంచిర్యాల, 15, జూలై (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్‌లోని మ్యారియట్ హోటల్‌లో జరుగుతున్న బ్రిక్స్ ట్రేడ్ యూనియన్ ఫోరం-2026 సదస్సు రెండో రోజు సమావేశాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామితో పాటు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. బ్రిక్స్ దేశాలకు చెందిన కార్మిక సంఘాల ప్రతినిధులు, విధాన నిర్ణేతలు, నిపుణులు సదస్సుకు హాజరయ్యారు. మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, హైదరాబాద్ వైవిధ్యం, ఆవిష్కరణలకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. స్నేహం, సహకారం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో బ్రిక్స్ దేశాలు కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి దేశ అభివృద్ధికి కార్మికుల కృషే మూలాధారమని, కార్మికులే దేశ ప్రగతికి నిజమైన శిల్పులని అన్నారు. కార్మికులకు గౌరవం, మెరుగైన వేతనాలు, సురక్షితమైన పని వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), స్వయంచాలక సాంకేతిక వ్యవస్థలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో కార్మికులకు నైపుణ్యాభివృద్ధి అత్యంత అవసరమని పేర్కొన్నారు. గిగ్ కార్మికుల రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని అమలు చేసి, సామాజిక భద్రత కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేసిందని వివరించారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) ద్వారా 16 దేశాల్లో సుమారు 14 వేల మందికి విదేశీ ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ, సంరక్షణ సేవల రంగాల్లో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. బ్రిక్స్ దేశాల మధ్య కార్మికుల పరస్పర రాకపోకలు పెరగాలని, నైపుణ్యాలకు పరస్పర గుర్తింపు కల్పించే దిశగా సభ్య దేశాలు కలిసి పనిచేయాలని సూచించారు. అలాగే పారిశ్రామిక సాంకేతికత, కృత్రిమ మేధస్సు వంటి భవిష్యత్ రంగాలకు కార్మికులను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కార్మికుల పాత్ర మరింత కీలకంగా మారుతోందన్నారు. బ్రిక్స్ దేశాల మధ్య అనుభవాలు, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాల మార్పిడి ద్వారా యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కార్మిక సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, గిగ్ కార్మికుల రక్షణ కోసం చేపడుతున్న చర్యలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. పారిశ్రామిక అభివృద్ధితో పాటు కార్మికుల హక్కులు, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇచ్చినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బ్రిక్స్ వేదిక ద్వారా ప్రపంచ దేశాల మధ్య సహకారం మరింత బలోపేతమై, కార్మికులకు గౌరవప్రదమైన జీవనం, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఈ సదస్సు కీలక మైలురాయిగా నిలుస్తుందని ఎంపీ గడ్డం వంశీకృష్ణ అభిప్రాయపడ్డారు.





## సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన డి సీ సీ ప్రెసిడెంట్ సంజీవ్ ముదిరాజ్

మహబూబ్‌నగర్, జూలై 15 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లి సమీపంలో ఓ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్



తదితరులు ముఖ్యమంత్రిని ఆత్మీయంగా ఆహ్వానించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పాలమూరు నడిబొడ్డున ఏర్పాటు కానున్న సెల్‌ఫోన్ తయారీ పరిశ్రమ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు. ఈ పరిశ్రమ ద్వారా స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు జిల్లాలో పెట్టుబడులు పెరిగి ఆర్థికాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశ్రమల స్థాపనతో పాలమూరు జిల్లా పారిశ్రామిక రంగంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతోందని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహకారం అవసరమని నాయకులు పేర్కొన్నారు.

## నిర్బంధాలతో అణచివేయలేరు శ్రీశైలం 98 జీవో నిర్వాసితుల

•నిర్వాసితుల గొంతు నొక్కే ప్రయత్నం: జీవో 98 బాధితుల ఆవేదన

చిన్నంబావి జులై 15 (ప్రజా జ్యోతి) ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా తమ సమస్యలను నేరుగా సీఎం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించిన 98 జీవో శ్రీశైలం నిర్వాసితుల 'ఛలో కొత్తకోట' కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేశారు. బుధవారం తెల్లవారు జామునే పలువురు నిర్వాసితుల ఇళ్లకు చేరుకున్న పోలీసులు వారిని ముందస్తుగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు.బెక్కెం గ్రామానికి చెందిన వి. కాంతయ్య, చెల్లపాడు గ్రామానికి చెందిన కె. నరసింహ, పెద్దమారూర్‌కు చెందిన ఎస్. శ్రీనివాసులు, కొప్పునూరు గ్రామానికి చెందిన కాశిన్న డాగోజీరావుతో పాటు పలువురు నిర్వాసితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా నిర్వాసితుల కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. తెల్లవారుజామునే ఇళ్ల వద్దకు వచ్చి అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని



మండిపడ్డారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను అణచివేయాలని చూడటం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ముఖ్యమంత్రికి తమ గోడును వినిపించే అవకాశాన్ని కూడా ప్రభుత్వం లేకుండా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంతో సారవంతమైన భూములు కోల్పోయిన కుటుంబాలు 40 ఏళ్లుగా అమలుకు నోచుకోని జీవో–98 ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు ఇప్పటికీ న్యాయం జరగలేదని పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూనే పలువురు నిర్వాసితులు మృతిచెందారని, మిగిలిన కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్నాయని తెలిపారు.జటప్రోల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాల భూమి పూజకు చేసిన అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి, మంత్రి జూపల్లి కృష్ణారావు నిర్వాసితులకు ఉద్యోగాల కల్పనపై ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాడుతున్న నిర్వాసితులను ముందస్తు అరెస్టులతో అడ్డుకోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించి శ్రీశైలం నిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించి న్యాయం చేయాలని కోరారు.

## ట్రాన్స్ ఫార్మర్ నుంచి కాపర్ వైర్ చోరీ

చిన్నంబావి, జూలై 15 (ప్రజా జ్యోతి) చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్దమారూర్ గ్రామ సమీపంలో చిన్నమారు లిఫ్ట్ ఇరిగేషన్ కి సంబంధించిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నుంచి గుర్తుతెలియని దుండగులు కాపర్ వైరను చోరీ చేశారు. ట్రాన్స్‌ఫార్మర్‌లో ఉన్న సుమారు వెయ్యి లీటర్ల ఆయిల్‌ను బయటకు వదిలేయడంతో కాపర్ వైరు మరియు మెటీరియల్ దాదాపు రూ.13 లక్షల మేర నష్టం సంభవించింది. ఈ ఘటనతో పెద్దమారూర్, చిన్నమారూర్, వెల్లటూర్, కొప్పునూరు గ్రామాలకు చెందిన సుమారు 6 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సరఫరాపై తీవ్ర ప్రభావం పడే పరిస్థితి ఏర్పడింది. లస్కర్లు ఉన్నత అధికారులకు సమాచారం అందించిన వెంటనే వర్క్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్ రెడ్డి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జాషువా, ఇరిగేషన్ శాఖ అధికారి డి ఈ కవిత సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి కాపర్ వైర్లను చోరీ చేసినట్లు అధికారులు నిర్ధారించారు.ఘటన స్థలంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో నిందితులను గుర్తించడం కష్టతరంగా మారిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై స్థానిక చిన్నంబావి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాది చేసి.ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తున్నట్లు వెల్లడించారు.వర్షాకాలంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అత్యవసరంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను మరమ్మతు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు పత్రికా ప్రకటనలో తెలిపారు. ఇదే ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైర్ల చోరీ జరగడం ఇది మూడోసారి కావడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.వరుస చోరీల నేపథ్యంలో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు



తీసుకోవాలని, ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ పెరిగిన కంపతారా చెట్లను తొలగించి పటిష్టమైన రక్షణ కంచె ఏర్పాటు చేయాలని రైతులు అధికారులను కోరారు. అలాగే రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చోరీలకు పాల్పడుతున్న దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘటన స్థల పరిశీలనలో ఇరిగేషన్ శాఖ అధికారి డి ఈ కవిత,వర్క్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్ రెడ్డి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జాషువా, లైన్‌మెన్ ఈశ్వరయ్య, నరేష్, లిఫ్ట్ సిబ్బంది సాయి, రాము, తిరుపతి, లష్కర్లు వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్ రెడ్డి, బాలయ్య, ఆంజనేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను కించపరిస్తే సహించేది లేదు

-మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 15 (ప్రజా జ్యోతి): రాష్ట్రంలో సరైన వర్షాలు లేక రైతులు వేసిన పంటలు నష్టపోయి, ఉన్న పంటలకు ఎరువులు లేక ఇబ్బంది పడుతున్న సమస్యలను పరిష్కరించండి ప్రశ్నించినందుకు వారి రక్తం చెల్లితే పంటలు పండుతాయని రైతులను కించపరిచే మాట్లాడడం కాంగ్రెస్ నాయకులకే చెందుతుందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం నారాయణ పేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఎన్నికల హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. యూరియా రైతులకు అందుబాటులో లేకపోవడంతో పాటు యూరియా యాప్ కూడా సరిగా పనిచేయడం లేదన్నారు. సాగునీటి కోసం రైతులు ఎదురుచూస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని,రెండు రాష్ట్రాల్లో ఒకే పార్టీ ప్రభుత్వం ఉన్నప్పటికీ సమన్వయం లేకపోవడం వల్ల నీటి విడుదల జరగడం లేదని విమర్శించారు. ఇప్పటికే సరైన వర్షాలు లేక రైతులు చిన్నపాటి వర్షాలకు సాగు చేసుకుని భూమిలో వెతుకున్న విత్తనాలు భూమిలోకి కాగా వేసిన పంటలు నష్టపోయి ఏమి చేయని పరిస్థితిలో రైతులు ఆకాశం వైపు చూస్తూ వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. ఇక ఇక్కడ వర్షాలు కురవకపోయినా ఎగువ ప్రాంతమైన కర్ణాటక మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు కృష్ణా నదిలోనైనా నీరు వస్తుందేమో అని వరి సాగు కోసం నారుమడ్లు సాగు చేసుకుని నార్లు పోసుకొని భూమిని సాగు చేసుకుందామన్న రైతులకు కృష్ణా నదిలో నీరు రాకపోవడంతో నిరాశనే మిగిలిందన్నారు. మక్తల్–కొడంగల్–నారాయణపేట ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోయిన రైతులకు సరైన పరిహారం చెల్లించడం లేదని ఆరోపించారు.

పైపులైన్ పనులు నాణ్యత లేకుండా జరుగుతున్నాయని, దీంతో పైపులు పగిలి రైతులకు మరింత నష్టం జరుగుతోందన్నారు.

ఇసుక, మొరం, మట్టి అక్రమ రవాణాతో భారీ టిప్పర్లు రహదారులను ధ్వంసం చేస్తున్నాయని, అభివృద్ధికి తమ మద్దతు ఉన్నప్పటికీ ప్రకృతికి నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులపై ముందుగానే రైతులకు



వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించి ఉంటే పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉండేదని అన్నారు. సగం సీజన్ పూర్తయిన తర్వాత వరి సాగు చేయొద్దని చెప్పడం రైతులకు ఉపయోగం కాదని పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకులు రౌడీయిజం,గుండాయిజానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, రైతులను కించపరిచే విధంగా వ్యవహరించడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు చిన్న హనుమంతు, గుర్లపల్లి గ్రామ సర్పంచ్ గాల్ రెడ్డి, బిఆర్ఎస్ యువ నాయకుల శివారెడ్డి, రవి,మామిళ్ల అంబ్రేష్, రఘు, అభిరామ్,ఈశ్వర్ యాదవ్, అశోక్ తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యారంగంలో తెలంగాణను నంబర్-1గా నిలబెడతాం..

- 'విద్యే తెలంగాణ భవిష్యత్తు'.. అందుకే విద్యాశాఖ నా వద్దే!
- "తరగతి గదుల్లోనే తెలంగాణ భవిష్యత్తు.. విద్యే నా తొలి ప్రాధాన్యం"
- ప్రభుత్వ పాఠశాలలే ప్రతిభకు పునాది..
- కొత్తకోట బాలికల జడ్పీహెచ్ఎస్ నూతన భవనం ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, జూలై 15 (ప్రజాజ్యోతి): "రాష్ట్ర భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉంది.. అందుకే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజే విద్యాశాఖను నా వద్దే ఉంచుకున్నా" అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యంత అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యారంగాన్ని సమూలంగా మార్చి తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టడం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. వనపర్తి జిల్లా కొత్తకోటలో సీఎస్ఆర్ నిధులతో రూ.1.77 కోట్ల వ్యయంతో నిర్మించిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నూతన భవనాన్ని బుధవారం ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి విద్య, ఉపాధి, క్రీడలు, సాంకేతిక నైపుణ్యాలపై దిశానిర్దేశం చేశారు. అదే వేదికపై సాగునీరు, విద్య, మౌలిక వసతులకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలు దెబ్బతిన్నాయని, అదే కారణంగా లక్షలాది మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లాల్సి వచ్చిందని సీఎం విమర్శించారు. విద్యా సంస్కరణలు, ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలతో ప్రభుత్వ విద్యకు మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తున్నామని తెలిపారు. దేశంలో 35వ స్థానంలో ఉన్న తెలంగాణ విద్యారంగం ప్రస్తుతం 18వ స్థానానికి చేరిందని, త్వరలోనే నంబర్–1 స్థానానికి తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి "తెలంగాణ కిట్" పేరుతో తొమ్మిది వస్తువులు అందజేస్తామని, ఇందుకోసం రూ.1,000 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపై ఏటా రూ.1.08 లక్షలు వెచ్చిస్తోందని, విద్యార్థులు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో ప్రపంచ అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే జర్మన్, జపనీస్, కొరియన్ వంటి విదేశీ భాషలు నేర్చుకోవాలని సూచించారు. చదువులో వెనుకబడిన వారు క్రీడల్లో రాణించి దేశానికి పేరు తీసుకురావాలని, మహ్మద్ సిరాజ్, నిఖత్ జరీన్ వంటి క్రీడాకారుల విజయాలను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల హామీ మేరకు కొత్తకోట బాలికల పాఠశాలకు నూతన భవనం నిర్మించామని తెలిపారు. దేవరకద్రకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, బ్రహ్మోస్ క్షిపణి తయారీ కేంద్రం మంజూరు చేసినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతూ, కొత్తకోటకు డిగ్రీ కళాశాల, 50 పడకల ఆసుపత్రి, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు, అగ్నిమాపక కేంద్రాలు, హాస్టళ్లు, మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.20 కోట్లు, ఇతర అభివృద్ధి పనులకు రూ.100 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి, ఎమ్మెల్యేలు తూడి మేఘారెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## "వార్తలు రాసే చేతులకు సంకెళ్లు ఎందుకు.?..

- జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం చూపుతున్న వివక్షపై ప్రెస్ క్లబ్ ఆగ్రహం"

మహబూబ్‌నగర్, జూలై 15 ( ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనల సందర్భంగా వార్తలను కవర్ చేయాల్సిన జర్నలిస్టులను పోలీస్ స్టేషన్లకు పిలిపించడం, కార్యక్రమాలకు హాజరుకాకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని జిల్లా ప్రెస్ క్లబ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఒకప్పుడు జర్నలిస్టులు లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించడం ఊహించలేని పరిస్థితి ఉండేదని, కానీ ప్రస్తుతం జర్నలిస్టుల అవసరమే లేదన్నట్లుగా వ్యవహరించడం బాధాకరమని ప్రెస్ క్లబ్ పేర్కొంది. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాల సమాచారాన్ని చేరవేసే బాధ్యత జర్నలిస్టులదేనని, అలాంటి వారిపైనే ఆంక్షలు విధించడం భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యగా అభిప్రాయపడింది. ఇటీవల మిడ్జిల్‌లో జరిగిన ముఖ్యమంత్రి పర్యటన సమయంలోనూ, నేడు మహబూబ్‌నగర్‌లో జరిగిన పర్యటన సందర్భంగా కూడా సీనియర్ జర్నలిస్ట్ లు బండి విజయకుమార్, మంగళగిరి యాదగిరిలను పోలీస్ స్టేషన్లకు పిలిపించడం, వార్తా కవరేజీకి ఆటంకాలు కల్పించడం పట్ల ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండించింది. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా జిల్లా జర్నలిస్టులంతా ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని ప్రెస్ క్లబ్ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో గురు వారం జిల్లా ఎస్పీ దరావత్ జానకి ని కలిసి వినతిపత్రం సమర్పించి, భవిష్యత్తులో జర్నలిస్టుల విధులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపింది. అయినప్పటికీ ఇలాంటి ఘటనలు మరోసారి చోటుచేసుకుంటే, తదుపరి కార్యాచరణపై జర్నలిస్టు సంఘాలు సమిష్టిగా నిర్ణయం తీసుకుంటాయని ప్రెస్ క్లబ్ హెచ్చరించింది. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా స్వేచ్ఛను పరిరక్షించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని, జర్నలిస్టుల పట్ల వివక్షాత్మక వైఖరి తగదని ప్రెస్ క్లబ్ స్పష్టం చేసింది.




## తొడలో నొప్పి, వాపును నిర్లక్ష్యం చేయొద్దు.. అరుదైన రక్తనాళాల వ్యాధికి యశోదాలో విజయవంతమైన శస్త్రచికిత్స

- మహబూబ్‌నగర్‌కు చెందిన 20 ఏళ్ల యువతికి పూర్తిస్థాయి ఉపశమనం

మహబూబ్‌నగర్, జూలై 15 (ప్రజా జ్యోతి బ్యూరో): కాళ్లలో లేదా తొడలో నిరంతర నొప్పి, వాపు కనిపిస్తే దానిని కేవలం కండరాల సమస్యగా భావించి నిర్లక్ష్యం చేయవద్దని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఇవి ఆర్టీరియోవీనస్ మాల్ఫార్మేషన్ అనే అరుదైన రక్తనాళాల వ్యాధికి సంకేతాలు కావచ్చని తెలిపారు. సకాలంలో గుర్తించి అత్యాధునిక వైద్యం అందిస్తే పూర్తిస్థాయిలో నయం చేయవచ్చని వైద్యులు పేర్కొన్నారు. మహబూబ్‌నగర్‌కు చెందిన 20 ఏళ్ల శ్రీలత ఎడమ తొడలో తీవ్రమైన నొప్పి, వాపుతో మలక్‌పేట్‌లోని యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఆశ్రయించారు. వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో ఆమెకు ఎడమ తొడలో ఆర్టీరియోవీనస్ మాల్ఫార్మేషన్ ఉన్నట్లు నిర్ధారించారు. పరిస్థితి క్లిష్టంగా ఉండటంతో వాస్క్యులర్, ప్లాస్టిక్ సర్జరీ నిపుణులు




సంయుక్తంగా అత్యాధునిక శస్త్రచికిత్స నిర్వహించి వ్యాధిగ్రస్త రక్తనాళాల గుంపును విజయవంతంగా తొలగించారు. కన్సల్టెంట్ వాస్క్యులర్ అండ్ ఎండోవాస్క్యులర్ సర్జన్ డా. రంజిత్ కుమార్ ఆనందసు, కన్సల్టెంట్ ప్లాస్టిక్ సర్జన్ డా. ఎం.వి. చంద్రమౌళి ఆధ్వర్యంలో జరిగిన ఈ శస్త్రచికిత్స అనంతరం రోగి పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

వైద్యుల వివరాల ప్రకారం శస్త్రచికిత్స అనంతరం రోగికి నొప్పి గణనీయంగా తగ్గడంతో పాటు వాపు పూర్తిగా తగ్గిపోయింది. అసాధారణ రక్తనాళాల సమస్య పూర్తిగా తొలగిపోగా, కాలి పనితీరు సురక్షితంగా నిలిచింది. ఎలాంటి ప్రధాన శస్త్రచికిత్స అనంతర సమస్యలు తలెత్తలేదని, ప్రస్తుతం రోగి ఫాలోఅప్‌లో ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డా. రంజిత్ కుమార్ ఆనందసు మాట్లాడుతూ, "ఆర్టీరియోవీనస్ మాల్ఫార్మేషన్ అరుదైన రక్తనాళాల వ్యాధి. చాలామంది దీన్ని సాధారణ కండరాల నొప్పి లేదా వాపుగా భావిస్తారు. కానీ సకాలంలో గుర్తిస్తే అత్యాధునిక వాస్క్యులర్ శస్త్రచికిత్సతో పూర్తిగా నయం చేయవచ్చు. బహుళ విభాగాల వైద్యుల సమన్వయం ఇలాంటి కేసుల్లో కీలకం" అని తెలిపారు. డా. ఎం.వి. చంద్రమౌళి మాట్లాడుతూ, "వ్యాధిగ్రస్త రక్తనాళాలను తొలగించిన తర్వాత ఆరోగ్యకరమైన కణజాలాన్ని సంరక్షించడం ద్వారా అవయవాల పనితీరు, రూపాన్ని కాపాడవచ్చు" అని వివరించారు. యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్ యాజమాన్యం స్పందిస్తూ, కాళ్లలో నిరంతర నొప్పి, వాపు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదించాలని సూచించింది. అత్యాధునిక వాస్క్యులర్ ఇమేజింగ్, ఆధునిక శస్త్రచికిత్స సదుపాయాలు, అనుభవజ్ఞులైన వాస్క్యులర్ మరియు ప్లాస్టిక్ సర్జన్ల సమన్వయంతో అరుదైన రక్తనాళాల వ్యాధులకు కూడా విజయవంతంగా చికిత్స అందిస్తున్నామని పేర్కొంది. ఈ కేసు ద్వారా సాధారణ కండరాల సమస్యలా కనిపించే లక్షణాల వెనుక కూడా తీవ్రమైన రక్తనాళాల వ్యాధులు దాగి ఉండే అవకాశం ఉందని, సకాలంలో నిర్ధారణ, సరైన చికిత్సతో శాశ్వత అవయవ నష్టం, వైకల్యాన్ని నివారించవచ్చని వైద్య నిపుణులు స్పష్టం చేశారు.

## జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు, రోగులకు ఉచిత మధ్యాహ్న భోజనం

- ఎం. కిట్టు మిత్రబృందం సేవా కార్యక్రమానికి ప్రశంసలు

జడ్చర్ల, జూలై 15 (ప్రజా జ్యోతి): జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణీలు, రోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి బుధవారం నిర్వహిస్తున్న ఉచిత మధ్యాహ్న భోజన పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం సేవాభావంతో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సామాజిక సేవా దృక్పథంతో ఎం. కిట్టు మరియు ఆయన మిత్రబృందం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, మాజీ కౌన్సిలర్ రాణిచందర్ సతీష్, కేఎఫ్ఎస్ తెలంగాణ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎం.డి. తాజుద్దీన్, కేఎఫ్ఎస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. ఖాజా మైనుద్దీన్ (మోయిన్) తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, నిరుపేద గర్భిణీలు, రోగులకు పోషకాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రతి బుధవారం ఉచిత మధ్యాహ్న భోజనాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి మిత్రుల సహకారం ఎంతో ప్రోత్సాహాన్నిస్తోందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించి సమాజానికి తమ వంతు సేవ అందిస్తామని పేర్కొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ, అవసరమైన వారికి



అండగా నిలుస్తూ చేపడుతున్న ఈ సేవా కార్యక్రమం అభినందనీయమని కొనియాడారు. సమాజంలో మానవతా విలువలను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణీలు, రోగులకు ఈ ఉచిత భోజన పంపిణీ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. కృష్ణయ్య, కే. సత్యనారాయణ, బి. వెంకటేష్, టి. రవికుమార్, దిలీప్ కుమార్, డి. శంకర్, ఎస్. రాములు, నరసింహ, కే. అనిల్ కుమార్, ఆంజనేయులు, సంజీవ్ జీ, రాఘవేంద్ర, అబ్దుల్లా, కె. రాజు, అనిల్ కుమార్, బి. శేఖర్, సాయికుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సీనియర్ న్యాయవాది అల్తాఫ్ హుస్సేన్ మృతికి కల్వకుర్తి కోర్టు న్యాయవాదులు సంతాపం

కల్వకుర్తి జులై 15 (ప్రజా జ్యోతి ): సీనియర్ క్రిమినల్ న్యాయవాది అల్తాఫ్ హుస్సేన్ మృతికి సంతాప సూచికంగా కల్వకుర్తి కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాదులు బుధవారం కోర్ట్ ఆవరణలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కోర్టుకు అందించిన సేవలను న్యాయవాదులు కొనియాడారు. వృత్తి ధర్మాన్ని అంకితభావంతో నిర్వర్తించి, ఎంతోమంది నిరుపేదల మన్నలను పొందారని న్యాయవాదులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి జమీల్ అహ్మద్, సీనియర్ న్యాయవాదులు వెంకట్ రెడ్డి వెంకట్ గౌడ్ , అమరేందర్, సి .కృష్ణయ్య, వెంకటరమణ, నాగరాజు, జంగయ్య, జయంతి కుమార్, ప్రశాంత్, మల్లేష్ యాదవ్, శ్రీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఎల్‌నినో ముప్పు .. ప్రత్యామ్నాయ పంటలే మేలు : ఏవో పద్మ



**భీమదేవరపల్లి జూలై 15 ప్రజా జ్యోతి :** ఎల్‌నినో ప్రభావంతో ఈ ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళికను మార్చుకోవాలని మండల వ్యవసాయ అధికారి పద్మ సూచించారు. ముల్కనూర్ గ్రామపంచాయతీలో రైతులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు.వర్షాలు ఆలస్యమైనా, తక్కువగా నమోదైనా అధిక నీటి అవసరమున్న పంటల సాగు ప్రమాదకరమని తెలిపారు. వాటికి బదులుగా పెసర, మినుము, కంది వంటి పప్పుధాన్యాలు, కొర్రలు, సామలు వంటి చిరుధాన్యాలను ప్రత్యామ్నాయ పంటలుగా సాగు చేయాలని రైతులకు సూచించారు.రైతులు పంటలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సలహాల మేరకు యాజమాన్య పద్ధతులు పాటించాలని కోరారు. ప్రభుత్వం సబ్సిడీపై కంది విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన రైతులు వాటిని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముల్కనూర్ గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్‌రెడ్డి, ఏఈఓ కమలహాసన్, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతికి కృతజ్ఞతలు తెలిపిన డిసిసి ఉపాధ్యక్షులు

– వేముల సాంబయ్య గౌడ్



**నర్సంపేట జూలై 15 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట నాపై నమ్మకంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించేందుకు సిఫారసు చేసి నాకు అవకాశం కల్పించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కి కృతజ్ఞతాభివందనం తెలియజేస్తూ నన్ను వరంగల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ ఖాన్‌కి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నాతోపాటు నిజాయితీతో,నిబద్ధతతో, అంకితభావంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ముందుకు సాగుతూ నా నియామకానికి కృషిచేసి నాకు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సోదరులకు అనుబంధ సంఘాల నాయకులకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## బండి సంజయ్ ఆశీస్సులతో మరింత బాధ్యతగా పనిచేస్తా

–మాచర్ల కుమారస్వామి



**భీమదేవరపల్లి జులై 15 ప్రజా జ్యోతి :** బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమారస్వామి బుధవారం కరీంనగర్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం పొందారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకం అనంతరం ఆయన బండి సంజయ్‌ను తొలిసారిగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తూ, సిద్ధిపేట జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేయాలని బండి సంజయ్ కుమారస్వామికి సూచించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే నాయకులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం కుమారస్వామికి స్వీట్లు తినిపించి, శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వెంకటేశం, శ్రీరామోజు శ్రీనివాస్, జాలిగం రమేష్, బీజేపీ నాయకులు మహేష్, ఐలయ్య, భద్రయ్య, శ్యామ్, సదానందం, సతీష్, జ్ఞానేశ్వర్, అర్జున్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పాకాల తూము గేట్లు ఎత్తకపోతే రైతులతో కలిసి మేమే ఎత్తుతాం

అధికార యంత్రాంగానికి బిఆర్ఎస్ మండల పార్టీ అల్టిమేటం



**ఖానాపురం/జులై 15 (ప్రజా జ్యోతి) :** ఖరీఫ్ సీజన్ లో నారుమడి దశ అయిపోతునన్పటికి పాకాల సరస్సు నీటిని విడుదల చేయకుండా స్థానిక ఎమ్మెల్యే, అధికార పార్టీ నాయకులు, అధికారుల అసమర్థతతోనే నీటి విడుదల ఆలస్యం అవుతుందని ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య అన్నారు. ఈ మేరకు బుధవారం ఖానాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పాకాల సరస్సు కింద 30 వేల ఎకరాల పొలాలు సస్యశ్యామలంగా ఉండాలని ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కృషితో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గొప్ప సంకల్పంతో పాకాల చెరువుకు గోదావరి జలాల ప్రాజెక్టు తీసుకవచ్చారని పేర్కొన్నారు. కనీసం దీనిని అమలు చేయలేని చేతగానితనంలో ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే ఉండడం ఈ ప్రాంతానికి సిగ్గుచేటన్నారు. గురువారం ఉదయం 10 గంటల లోపు ప్రభుత్వం, అధికారులు తూము గేట్లు ఎత్తి నీరు విడుదల చేయకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తామే పాకాల తూము గేట్లను ఎత్తుతాం అని హెచ్చరించారు. పాకాల ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదల చేయడంలో అధికార పార్టీ యంత్రాగం పూర్తిగా విఫలమైందని వారు ఎద్దేవా చేశారు. స్థానిక ఎమ్మెల్యేకు ఈ ప్రాజెక్టుపై అవగాహన లేకుంటే మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సలహా తీసుకోనైనా నీటి విడుదలకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్ రెడ్డి, ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్, బంధారపు శ్రీనివాస్, తేజావత్ బాలునాయక్, ఉపసర్పంచ్ ఉప్పురాజు, పార్టీ నాయకులు వల్లెపు శ్రీనివాస్, వేజెల్ల కిషన్ రావు, ఆబోతు అశోక్, అజహర్, బోడ పూలు నాయక్, మర్రి రామస్వామి, నామాల రవి, బోడ దేవా, కొలిశెట్టి పూర్ణచందర్రావు, గుండ్లపల్లి విజయ్, బూస అశోక్, ఓర్సు రవి తదితరులున్నారు.

# తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయం

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్**



**రాయపర్తి జూలై 15 ప్రజాజ్యోతి :** భారతీయ జనతాపార్టీ (బీజేపి) రాయపర్తి మండల కార్యవర్గ సమావేశం బుధవారం మండల కేంద్రములోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయడంజరిగింది. ఈ సమావేశానికి బీజేపీ రాయపర్తి మండల అధ్యక్షుడు నూనె అనిల్ సభాధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ హాజరై కార్యకర్తలకు మార్గదర్శనంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి బీజేపీ జాతీయ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని,దీనిలో భాగంగానే బీజేపీ జాతీయ అధ్యక్షులు నితీన్ నభీన్ తెలంగాణ లో మూడు రోజులు విస్తృతంగా పర్యటించి క్షేత్ర స్థాయిలో బీజేపీ కార్యకర్తలకు, నాయకులకు సమన్వయం చేసి రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయం కోసం మార్గ నిర్దేశం చేసి వెళ్ళారని తెలిపారు.బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసి ప్రజలతో మమేకమై నరేంద్ర మోడీ పన్నెండు ఏళ్ల సుపరిపాలన,పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ లో బీజేపీ శ్రేణులు చురుగ్గా పాల్గొని ప్రజలకు ఎన్యుమరేషన్ ఫారమ్స్ పూర్తి చేయడంలో సహకరించి ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు పొందే విధంగా బీఎల్వో లతో సమన్వయం చేస్తూ పూర్తి స్థాయిలో పనిచేయాలని సూచించారు.ఈసమావేశంలో బీజేపీ జిల్లా నాయకులు గడ్డం నరేందర్ మండల ప్రధాన కార్యదర్శులు మందపురి రాజు నిమ్మల అనిల్ మండల ఉపాధ్యక్షులు ఘటికల్లు ఉపసర్పంచ్ చిరు నాగరాజు యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ మండల కార్యదర్శి మందపురి రాజశేఖర్ మండల నాయకులు మెరుగు శీను సోడియ సురేష్ నాయక్ యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ యువమోర్చా నాయకులు జక్కుల సందీప్ యాదవ్ సిద్దు రాకేష్ శివ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ ఐ పౌండేషన్ సహకారంతో జనతా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం





**జనతా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి**

**నర్సంపేట జులై 15 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట జనతా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో,శంకర్ ఐ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది.ఈ శిబిరంలో మొత్తం 1,270 మంది కంటి పరీక్షలు చేయించుకోగా,అవసరమైన 356 మందికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. అలాగే తీవ్రమైన కంటి సమస్యలు,శుక్లాలు (క్యాటరాక్ట్) వంటి వ్యాధులతో బాధపడుతున్న 107 మందిని ఉచిత కంటి ఆపరేషన్ల కోసం ఎంపిక చేసి,జనతా ట్రస్ట్ శంకర్ ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో జనతా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన శంకర్ ఐ ఫౌండేషన్ వైద్య బృందానికి,సేవా కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లకు,దాతలకు పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలకు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నానో ఎరువులతో దిగుబడులు

– ఖర్చు తక్కువ.. లాభం ఎక్కువ – అవగాహన కల్పిస్తేనే రైతుకు మేలు




**భీమదేవరపల్లి జులై 15 ప్రజా జ్యోతి :** వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత వేగంగా విస్తరిస్తోంది. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే దిశగా ప్రపంచ వ్యవసాయం కొత్త పుంతలు తొక్కుతున్న వేళ, రైతులకు నానో ఎరువులు వరంగా మారుతున్నాయి. సంప్రదాయ ఎరువులతో పోలిస్తే తక్కువ ధర, ఎక్కువ ప్రయోజనాలు కలిగిన నానో యూరియా, నానో డీఏపీ వినియోగంతో సాగు ఖర్చులు తగ్గడంతో పాటు దిగుబడులు పెరిగే అవకాశం ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

**సాగు ఖర్చులకు చెక్..:** ప్రస్తుతం రైతులు వినియోగిస్తున్న సాధారణ యూరియా, డీఏపీ ఎరువుల్లో మొక్కలు కేవలం 30 శాతం మాత్రమే పోషకాలను గ్రహిస్తుండగా, మిగిలిన ఎరువు నేలలో కలిసిపోవడం లేదా వృథా అవుతోంది. దీనివల్ల రైతులకు అదనపు ఖర్చు భారం పడుతోంది. అయితే నానో యూరియా, నానో డీఏపీని ఆకులపై పిచికారీ చేయడం ద్వారా దాదాపు 80 శాతం వరకు పోషకాలు మొక్కలకు అందుతాయని అధికారులు పేర్కొంటున్నారు. దీంతో ఎరువుల వినియోగ సామర్థ్యం పెరిగి, పంట ఎదుగుదల మెరుగుపడుతుంది.

**ధరలోనూ భారీ ఆదా :** ఆధా లీటర్ నానో యూరియా సీసా ఒక 45 కిలోల యూరియా బస్తాకు సమానంగా పనిచేస్తుంది. సాధారణ యూరియా బస్తా ధర రూ.277 ఉండగా, నానో యూరియా కేవలం రూ.220కే అందుబాటులో ఉంది. అలాగే 500 మిల్లీలీటర్ల నానో డీఏపీ సీసా ఒక డీఏపీ బస్తాకు సమానం. సాధారణ డీఏపీ బస్తా ధర రూ.1,700 ఉండగా, నానో డీఏపీ రూ.550కే లభిస్తోంది. దీంతో ఎరువుల ఖర్చులో రైతులకు గణనీయమైన ఆదా కలుగుతోంది.

**దిగుబడులు పెరిగే అవకాశం :** నానో ఎరువుల వినియోగంతో మొక్కలకు అవసరమైన పోషకాలు సమర్థవంతంగా అందడంతో పంట పెరుగుదల మెరుగుపడటంతో పాటు అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉందని వ్యవసాయ నిపుణులు పేర్కొంటున్నారు. రవాణా, నిల్వ, వినియోగంలో సౌలభ్యం కూడా నానో ఎరువుల ప్రత్యేకతగా నిలుస్తోంది.

**అవగాహన కల్పిస్తేనే ఫలితం :** మండల వ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో సుమారు 19 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతున్నాయి. ఈ పంటలకు సుమారు 4 వేల టన్నుల ఎరువులు అవసరమవు తున్నాయి. ఎరువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో నానో యూరియా, నానో డీఏపీ రైతులకు తక్కువ ఖర్చుతో కూడిన సమర్థవంతమైన ప్రత్యామ్నాయంగా మారే అవకాశముంది. అయితే ఇప్పటికీ చాలా మంది రైతులకు నానో ఎరువుల వినియోగ విధానం, మోతాదు, ప్రయోజనాలపై పూర్తి అవగాహన లేదు. గ్రామస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు, క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించి రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తే నానో ఎరువుల వినియోగం పెరిగి, సాగు ఖర్చులు తగ్గడంతో పాటు దిగుబడులు మెరుగుపడి రైతుల ఆదాయం పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

# పంకెన అల్లుల వాగులో అక్రమ ఇసుక దందా!

– ఒక్క రోజే సుమారు 30 ట్రిప్పుల ఇసుక మాయం – పచ్చని అడవిలో పగటి పూటే ఇసుక మాఫియా!

– కానరాని అటవీశాఖ అధికారులు... అంతా మామూలే నా...!



**పలిమెల జూలై 15 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా అటవీ మండలమైన పలిమెల మండలంలోని పంకెనలో అక్రమ ఇసుక దందా యదేచ్చగా సాగుతోంది. మండల పరిధిలోని పంకెన గ్రామం నుండి మోదెడుకు వెళ్లే దారిలో ఉన్న అల్లుల వాగులో అక్రమ ఇసుక దందా యదేచ్ఛగా సాగుతుందనదానికి మంగళవారం ఒక్క రోజు నిదర్శనంగా నిలుస్తోంది. ఒక్క రోజు పట్ట పగలే సుమారు 30 ట్రిప్పులకు పై గా అక్రమ ఇసుక రవాణా జరగడం తో ప్రజలు నివ్వెర పోతున్నారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, అటవీ పర్యావరణ సమతుల్యతను కాపాడాల్సిన అటవీశాఖ అధికారులు అక్రమ ఇసుక రవాణా కు తెరలేపారని సమాచారం. అక్రమంగా ఇసుక తవ్వకాలు సాగుతోందని సంబంధిత అటవీశాఖ అధికారికి చెరవానిలో సమాచారం అందించిన సదరు రిపోర్టర్ తో అసంతృప్తిగా సమాధానం ఇవ్వడం లో ఆంతర్యం ఏమిటో వారికే తెలియాల్సి ఉండగా. అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాల్సిన అటవీ అధికారులు సదరు రిపోర్టర్ ఈ సంఘటన పై అటవీ శాఖ అధికారిని అడుగగా నేను ఈ రోజు పంకెన విధుల్లో లేను అని సమాధానం చెప్పడం తో సదరు రిపోర్టర్ ఆశ్చర్యానికి గురికాక తప్పలేదు. అసలు ఫారెస్ట్ అధికారులు విధులు ఎక్కడ నిర్వహిస్తున్నారు, ఎక్కడున్నారు అన్నదే ప్రశ్నగా మారడం తో స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. అక్రమ ఇసుక రవాణా దారులతో అటవీశాఖ అధికారులు కుమ్మకై ఇసుక దందాకు తెరలేపారని, అధికారులు అందుబాటులో లేని సమయం వారికి ఎలా తెలుస్తుందని, ముప్పై ట్రిప్పులకు పై గా ఇసుక రవాణా జరుతుంటే ఏ ఒక్క అధికారి కూడా అటువైపు ఎందుకు తొంగి చూడలేదని ప్రజలు వాపోతుండడం విడ్డూరంగా ఉంది. అక్రమ ఇసుక రవాణా దెబ్బకు వాగు లోని నీటి నిల్వలు అడుగంటిపోవడమే కాకుండా, భూగర్భ జలాలు దారుణంగా పడిపోయే ప్రమాదం పొంచి ఉందని తెలుస్తుంది. అధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో, ఇసుక దందా దారులు కనీసం భయం లేకుండా పగటి పూటే కార్మికులను పెట్టి ట్రాక్టర్లలో ఇసుక నింపుకుంటూ దర్జాగా సాగిపోతున్నారని తెలుస్తుంది. మండలం లో ఇదేమి కొత్త కాదని గతం లో కూడా ఇలాంటి సంఘటనలు చాలనే జరిగాయని తెలుపడం కొసమెరుపు. ఏది ఏమైనా సంబంధిత అధికారులు ఈ సంఘటపై స్పందించి అక్రమ ఇసుక దందా కు తెర లేపిన వారిపైన మరియు వారికి సహకరించిన అధికారులకు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రాయపర్తి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా కందికట్ల యాకయ్య



**రాయపర్తి జులై 15 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా కందికట్ల యాకయ్య ను నియమించినట్లు వరంగల్ జిల్లా ఎస్సీ డిపార్ట్ మెంట్ అధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కందికట్ల యాకయ్య మాట్లాడుతూ పార్టీలో నా సేవలను గుర్తించి నా మీద నమ్మకంతో నన్ను ఎస్సీసెల్ మండల అధ్యక్షులుగా నియమించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డికి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి కి నన్ను ఎస్సీ కమిషన్ అధ్యక్షులుగా నియమించదానికి కృషి చేసిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞత అభివందనాలు. నేను నా పదవికి పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందిస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఎస్సీ కమ్యూనిటీకి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని తెలిపారు.

## పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ చేపట్టాలి

జిల్లా కలెక్టర్ డా.సత్యశారద



**వరంగల్, జూలై 15(ప్రజాజ్యోతి) :** ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం అమలు తీరుపై జిల్లా కలెక్టర్ డా.సత్యశారద బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ప్రత్యేక సమగ్ర ఓటరు సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేశారని చెప్పారు. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదు అయ్యేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి.గణేష్, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి, వరంగల్, నర్సంపేట ఆర్డీఓలు సుమ, ఉమారాణి, ఎన్నికల విభాగం అధికారి సంధ్యారాణి తదితర జిల్లా అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య బలోపేతమే లక్ష్యం

ఏటూరునాగారంలో వేగవంతంగా సార్ ఎన్యుమరేషన్ ఫారాల భర్తీ



**ఏటూరునాగారం, జూలై 15 ప్రజా జ్యోతి :** ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఏటూరు నాగారంలోని ఓడవాడ 45వ బూత్ పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సార్ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల భర్తీ కార్యక్రమం వేగవంతంగా కొనసాగుతోంది. బూత్ లెవెల్ అధికారి అంగన్‌వాడీ టీచర్ లలిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవెల్ ఏజెంట్లులు చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 100 శాతం ఖచ్చితమైన, పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించేందుకు ప్రతి అర్హ ఓటరు సహకరించాలని కోరారు. ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, ప్రతి ఒక్కరూ సార్ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన సార్ ఎన్యుమరేషన్ ఫారాలను నింపించి సంబంధిత అధికారులకు అందజేశారు. దీంతో బూత్ పరిధిలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్‌పర్సన్ కర్ల అరుణ, ఏటూరునాగారం కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు బిఎల్ఏ.కే. రంజిత్, బిఎల్ ఎ.సూపర్‌వైజర్ గంపల శివకుమార్, బిఎల్ఎలు. దుర్గం దుర్గారావు, కంకనల రమేష్ పాల్గొన్నారు.

## ములుగు ఎస్పీని కలిసిన రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్

మిల్లర్ల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని వినతి



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామ్ నాథ్‌ను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో బుధవారం మిల్లర్లు కలిశారు. అదేవిధంగా రైస్ మిల్లర్లు జిల్లా ఎస్పీకి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం తోపాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ... 2025 – 2026 రబీ సీజన్లో ములుగు జిల్లాలోని మిల్లుల కెపాసిటీకి మించి ధాన్యాన్ని ఓపెన్ స్టోరేజీ చేయడం జరిగిందని అన్నారు.ఈ క్రమంలో పోలీస్ ఉన్నతాధికారులు సైతం పర్యవేక్షణ చేస్తూ బలవంతంగా ధాన్యాన్ని దిగుమతి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం బియ్యం తీసుకోకపోవ డంతో ఎఫ్‌సిఐలో గోదాములు లేకపోవడం మూలంగా తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమయం గడుస్తున్న కొద్దీ ధాన్యంలో నాణ్యత లోపించి డిష్ కలర్ డామేజ్ అధికమైపోతూ ధాన్యంలో వెయిట్ లాస్ ఏర్పడుతుందని, దీంతో తాము నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల భవిష్యత్తులో మిల్లర్లు నష్ట పోయి ప్రభుత్వానికి బాకీ పడితే అలాంటిసమయంలో తమపై ఎటువంటి క్రిమినల్ చర్యలు తీసుకోవద్దని ఆయన కోరారు.ఎస్పీ సైతం సానుకూలంగా స్పందించి మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎలగందుల మోహన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ముబీనా బేగం మృతికి సంతాపం

- అంత్యక్రియల కోసం రూ.6 వేల ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ సునీతా మహిపాల్

అందోల్, (ప్రజాజ్యోతి): కన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన బంటు షర్ఫొద్దిన్ కుటుంబం ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌లో నివాసం ఉంటోంది. షర్ఫొద్దిన్ భార్య ముబీనా బేగం అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. ముబీనా బేగం మృతితో కన్సాన్‌పల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా బుదవారం గ్రామ సర్పంచ్ సునీతా మహిపాల్ ముబీనా బేగం పార్థివ దేహానికి నివాళు లర్పించి, షర్ఫొద్దిన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ నష్టాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ అల్లా ప్రసాదించాలని కోరుతూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ముబీనా బేగం అంత్యక్రియల నిర్వహణ కోసం తన వ్యక్తిగతంగా రూ.6,000 ఆర్థిక సహాయాన్ని



కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రామానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కూడా ముబీనా బేగం మృతికి సంతాపం ప్రకటిస్తూ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతంపై

# రాజకీయ పార్టీలతో ఆర్డీఓ సమీక్ష

- అందోలు-జోగిపేట ఆర్డీఓ కార్యాలయంలో అన్ని పార్టీల సమావేశం

అందోలు (ప్రజాజ్యోతి): ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయడంపై అందోలు--జోగిపేట రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) రమేష్ బాబు రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జరిగిన ఈ సమావేశంలో ప్రస్తుతం ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి, దరఖాస్తుల స్వీకరణ, ఓటరు జాబితా సవరణ పనులు, బూత్ స్థాయిలో చేపడుతున్న చర్యలపై సమీక్షించారు. ప్రక్రియను మరింత వేగవంతం చేయాల్సిన అవసరాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా, మార్పులు--చేర్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను



గడువులోగా సమర్పించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీల ప్రతినిధులను ఆర్డీఓ కోరారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొని ఎస్ఐఆర్ ప్రక్రియపై తమ అభిప్రాయాలు, సూచనలను వెల్లడించారు.

# సంగారెడ్డి జిల్లా కంది గ్రామంలో ఘర్షణ

- కారుతో ఢీకొట్టడంతో వ్యక్తి మృతి

సంగారెడ్డి (ప్రజా జ్యోతి): కంది గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో జరిగిన ఘర్షణ విషాదాంతమైంది. చిన్నపాటి వాగ్వాదం చివరకు ఒకరి మృతికి దారితీసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం, జూలై 14, 2026 అర్ధరాత్రి సుమారు 11:30 గంటల సమయంలో, కంది గ్రామానికి చెందిన కాశీపురం ఆంజనేయులు తన టూ07బీ8776 ఎర్టిగా కారులో వెళ్తుండగా, రోడ్డుపై నిలబడి ఉన్న బూడిద చక్రితో “రోడ్డుపై ఇలా ఉంటే కారు ఎలా వెళ్తుంది” అనే విషయంపై వాగ్వాదం జరిగింది. ఈ సమయంలో అక్కడికి వచ్చిన చక్రి తండ్రి బూడిద రమేష్ “నా కొడుకుతో ఎందుకు గొడవ పడుతున్నావు” అని ప్రశ్నించడంతో వివాదం మరింత తీవ్రమైంది. ఆరోపణల ప్రకారం, కాశీపురం ఆంజనేయులు కారును ముందుకు తీసుకెళ్లి, కొద్దిసేపటి తర్వాత తిరిగి వచ్చి బూడిద రమేష్‌ను కారుతో ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన రమేష్‌ను స్థానికులు వెంటనే బాలాజీ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించగా, ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తున్న సమయంలో మార్గమధ్యలో రమేష్ మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి, రాత్రి సుమారు



1:30 గంటలకు నిందితుడు కాశీపురం ఆంజనేయులును అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

**నిందితుడి వివరాలు:**
పేరు: కాశీపురం ఆంజనేయులు
తండ్రి పేరు: మలకయ్య
వయస్సు: 43 సంవత్సరాలు
కులం: ఎస్సీ (మాదిగ)
వృత్తి: స్వయం ఉపాధి
నివాసం: కంది గ్రామం

ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి, పూర్తి వివరాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు

### డాకూర్ సబ్‌స్టేషన్‌లో భద్రతా

# ఏర్పాట్లపై ఏఈ శ్రీనివాస్ క్షేత్రస్థాయి తనిఖీ

- నిర్వహణ, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలపై సమగ్ర పరిశీలన
- ఆపరేటర్ల సేవలను అభినందించిన ఏఈ

అందోల్ (ప్రజాజ్యోతి): విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలవుతున్నాయా, నిర్వహణ సక్రమంగా జరుగుతోందా అనే అంశాలపై అందోల్--జోగిపేట విద్యుత్ డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) శ్రీనివాస్ డాకూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా యార్డ్ పరిశుభ్రత, కలుపు మొక్కల తొలగింపు, యార్డ్‌లో రాత్రి వేళల్లో లైటింగ్ సక్రమంగా పనిచేస్తుందా, ఆపరేషన్‌కు సంబంధించిన రెడ్ అలారాలు సరిగా అందుతున్నాయా, సబ్‌స్టేషన్‌లోని కంట్రోల్ రూం పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్ ఆపరేటర్ మాణిక్యంతో మాట్లాడి రోజువారీ నిర్వహణ, పరికరాల పనితీరు, ఎదురయ్యే సమస్యలు, తీసుకుంటున్న జాగ్రత్తల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా పరికరాల నిర్వహణపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఏఈ శ్రీనివాస్ సూచించారు. చిన్నచిన్న లోపాలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సబ్‌స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుతూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్న డాకూర్ సబ్‌స్టేషన్ ఆపరేటర్ల బృందాన్ని ఏఈ శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేలా కృషి చేయాలని సూచించారు.





# చెర్లగోపులారంలో రూ.8 లక్షల సీసీరోడ్డు, సీసీ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి ప్రజాజ్యోతి: కొండాపూర్ మండలం చెర్లగోపులారం గ్రామంలో రూ.8 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ గ్రామాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి



పెద్దపీట వేసి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించామని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజలు ప్రస్తుత పరిస్థితులను గమనిస్తున్నారని, మళ్లీ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడి, పార్టీ అధ్యక్షులు మ్యాకం విఠల్, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మల్ల గౌడ్, శ్రీధర్ రెడ్డి, రామచంద్రయ్య, ప్రేమ నందం, ప్రకాష్, అమరేందర్ రెడ్డి, కృష్ణ మూర్తి, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో ఉండాలి

- నియోజకవర్గాల వారీగా హెల్ప్‌డెస్క్‌ల వివరాలు విడుదల చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి ప్రజా జ్యోతి జులై 15:-ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా అర్హులైన ప్రతి ఓటరు పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను ఆలస్యం చేయకుండా సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ బిఎల్ఓ), బీఎల్‌వో సూపర్‌వైజర్ లేదా సమీప హెల్ప్‌డెస్క్‌లో అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. భారత ఎన్నికల సంఘం, తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటర్లకు మరింత సౌలభ్యం కల్పించేందుకు జిల్లాలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బి ఎల్ ఓ లు, బి ఎల్ వో సూపర్వైజర్లు, హెల్ప్ డెస్క్ లో నియమించబడిన సిబ్బంది పేర్లు, హోదాలు, మొబైల్ నంబర్లను ప్రజల వినియోగార్థం విడుదల చేసినట్లు తెలిపారు. ఓటర్లందరూ తమకు అందించిన ఎన్యూమరేషన్ ఫారాలను పూరించి, సంబంధిత అధికారులకు అందజేసి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

**హెల్ప్ డెస్క్‌ల వివరాలు, సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ వివరాలు:**

జిల్లా స్థాయి హెల్ప్‌డెస్క్
జిల్లా ఎన్నికల అధికారి ఢ కలెక్టర్ కార్యాలయం, సంగారెడ్డి
జి. ప్రశాంత్ (ఆపరేటర్), డీఆర్డీఓ కార్యాలయం
సెల్: 8106046979
35-నారాయణఖేడ్ నియోజకవర్గం
సబ్ కలెక్టర్ కార్యాలయం, నారాయణఖేడ్ వి. ప్రవీణ్, సి ఓ - 9494168579
తహసీల్దార్ కార్యాలయం, నారాయణఖేడ్ - ఎం. శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ - 9381588201
ఎం. సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ - 9177324845
మున్సిపల్ కమిషనర్ కార్యాలయం, నారాయణఖేడ్ - కృష్ణ, వార్డు ఆఫీసర్ - 9652132943
తహసీల్దార్ కార్యాలయం, కంగ్టి - కె .సంజీవ్, సి ఓ- 9959990003
కల్హేర్ - తహసీల్దార్ కార్యాలయం, లక్ష్మణ్, జి.పి.ఓ,- 9581082080
మనూర్ తహసిల్దార్ కార్యాలయం -- జి. విఠల్ రెడ్డి, సి ఓ --9398484128
తహసీల్దార్ కార్యాలయం, నాగల్‌గిద్ద-- ఈ. సునీత, రెవెన్యూ అసిస్టెంట్ - 7671832733
తహసీల్దార్ కార్యాలయం, నిజాంపేట్ - మనోహర్, గిర్దావర్ - 8096661403
తహసీల్దార్ కార్యాలయం, సిర్గాపూర్ - రామకృష్ణ, ఎఫ్ టిఎస్ 50 - 7660918609
తహసీల్దార్ కార్యాలయం, శంకరంపేట్ (ఏ) - వీరమణి, జూనియర్ అసిస్టెంట్ - 9553332868
36--అందోల్ (ఎస్సీ) నియోజకవర్గం ఆర్డీఓ కార్యాలయం, అందోల్-జోగిపేట్ - ఎం. మహిపాల్, జూనియర్ అసిస్టెంట్ - 9177363464
తహసీల్దార్ కార్యాలయం, అల్లాదుర్గం - పి. సాయిలు, జూనియర్ అసిస్టెంట్ - 8121238427
తహసీల్దార్ కార్యాలయం, అందోల్ - వినయ్, ఆపరేటర్ - 6300335220
తహసీల్దార్ కార్యాలయం, చౌట్కూర్ - సత్యనారాయణ, టూరా - 9912367393
తహసీల్దార్ కార్యాలయం, మునిపల్లి - చందు, ఆపరేటర్ - 9948434188
తహసీల్దార్ కార్యాలయం, పుల్కల్ - జి. వంశీకృష్ణ, రికార్డు అసిస్టెంట్ - 9550365624
తహసీల్దార్ కార్యాలయం, రాయికోడ్ - సుధాకర్, ఆపరేటర్ - 9441851322
తహసీల్దార్ కార్యాలయం, రేగోడ్ - రాములు, జిపిఓ- 9676184247
తహసీల్దార్ కార్యాలయం, టేక్మాల్ - ఉదయ్ తేజ, జూనియర్ అసిస్టెంట్ - 9492093208
తహసీల్దార్ కార్యాలయం, వట్‌పల్లి -- ఆనంద్, ఆపరేటర్ - 9014930161
ఎంపీడీఓ కార్యాలయం, అందోల్ - రవిశంకర్, ఆపరేటర్ - 9493978145
మున్సిపల్ కార్యాలయం, అందోల్-జోగిపేట్ - లక్ష్మీనారాయణ, ఆపరేటర్ - 9492651600
38-జహీరాబాద్ (ఎస్సీ) నియోజకవర్గం ఆర్డీఓ కార్యాలయం, జహీరాబాద్ - అనిత, జూనియర్ అసిస్టెంట్ -- 7995034779
తహసీల్దార్ కార్యాలయం, జహీరాబాద్ - విజయమ్మ, జూనియర్ అసిస్టెంట్ - 9959229159
మున్సిపల్ కార్యాలయం, జహీరాబాద్ - మైతాబ్, జూనియర్ అసిస్టెంట్ - 9010209162
తహసీల్దార్ కార్యాలయం, న్యాల్‌కల్ - రాజేందర్, రికార్డు అసిస్టెంట్ - 6303529975
తహసీల్దార్ కార్యాలయం, కోహీర్ - మాన్ సింగ్, జూనియర్ అసిస్టెంట్ - 8074834183
తహసీల్దార్ కార్యాలయం, ఝరాసంగం - ఐజాజ్, జూనియర్ అసిస్టెంట్ - 9959898706
తహసీల్దార్ కార్యాలయం, మొగుడంపల్లి - విజయలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ - 9848169844
39-సంగారెడ్డి నియోజకవర్గం ఆర్డీఓ కార్యాలయం, సంగారెడ్డి - మల్లేశం ( ఈపిఐసి) - 9908193082
తహసీల్దార్ కార్యాలయం, సంగారెడ్డి - జె. జ్యోతి - 9908083032
తహసీల్దార్ కార్యాలయం, కంది - రామాదేవి, సీనియర్ అసిస్టెంట్ - 9000516253
తహసీల్దార్ కార్యాలయం, కొండాపూర్ - సి. రమేష్ - 9985442495
తహసీల్దార్ కార్యాలయం, సదాశివపేట - అనంతయ్య, సీనియర్ అసిస్టెంట్ ( ఈపిఐసి) - 9666685757
మున్సిపల్ కార్యాలయం, సదాశివపేట - సరిత జూనియర్ అసిస్టెంట్ - 7396744800
మున్సిపల్ కార్యాలయం, సంగారెడ్డి - భవాని - 8790783438
శివానంద స్వామి 9491228388



మున్సిపల్ ఆఫీస్, సంగారెడ్డి - స్వాతి సీనియర్ అసిస్టెంట్ 7702797454
ఎంపీడీఓ కార్యాలయం, సంగారెడ్డి - జగన్ - 9110588069
40-పటాన్‌చెరు నియోజకవర్గం తహసీల్దార్ కార్యాలయం, పటాన్‌చెరు - టి. శ్రీనివాస్ 9010849975
తహసీల్దార్ కార్యాలయం, అమీన్‌పూర్ - అమరేందర్ రెడ్డి - 08455-295005
తహసీల్దార్ కార్యాలయం, రామచంద్రాపురం - దశరథ్, జూనియర్ అసిస్టెంట్ - 9949644171
తహసీల్దార్ కార్యాలయం, గుమ్మడిదల - శివశంకర్, జూనియర్ అసిస్టెంట్ - 9052299687
తహసీల్దార్ కార్యాలయం, జిన్నారం -- మహ్మద్ మౌలాలి - 9000213155
డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, సర్కిల్-47, అమీన్‌పూర్ ( సిఎంసి) - గోపాల్ - 9440954722
డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, సర్కిల్-46, పటాన్‌చెరు (సిఎంసి) - నవోద్ రెడ్డి - 9948727432
మున్సిపాలిటీ, ఇస్నాపూర్ - డి. శ్రీనివాస్ 9866485654
మున్సిపాలిటీ, ఇంద్రేశం - కవిత - 9000934461
మున్సిపాలిటీ, జిన్నారం - ఎం. రత్నమణి మున్సిపాలిటీ, గడ్డపోతారం - నవీన్ - 9642687472
మున్సిపాలిటీ, గుమ్మడిదల - సాయి - 8143656334
ఎంపీడీఓ కార్యాలయం, పటాన్‌చెరు - వెంకటేశం - 9908299986

హెల్ప్ డెస్క్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.
జిల్లాలోని ఓటర్లందరూ తమకు అందిన ఎన్యూమరేషన్ ఫారాలను అన్ని వివరాలతో పూరించి, సంబంధిత బీఎల్‌వో, బీఎల్‌వో సూపర్‌వైజర్ లేదా సమీప హెల్ప్‌డెస్క్‌లో నిర్ణీత గడువులోగా అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

### ఎస్ఐఆర్ విజయవంతానికి

# రాజకీయ పార్టీలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి ప్రజాజ్యోతి జూలై 15: జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం(ఎస్ఐఆర్)ను విజయవంతంగా నిర్వహించి, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించేందుకు గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండుతో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని వివరించి, రాజకీయ పార్టీల ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన ఏర్పడిందని, అధికారులు నిబద్ధతతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ వంద శాతం పూర్తయ్యిందన్నారు. ఇప్పటివరకు సగటున 55 శాతం



ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తైందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా నారాయణఖేడ్‌లో 73 శాతం, ఆందోల్‌లో 65 శాతం, జహీరాబాద్‌లో 61 శాతం, సంగారెడ్డిలో 54 శాతం, పటాన్‌చెరులో 35 శాతం డిజిటైజేషన్ పూర్తయిందన్నారు. నిర్ణీత సమయంలో గా జిల్లాలో డిజిటైజేషన్ ప్రక్రియను పూర్తిచేసే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టడంతో పాటు నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా



జిల్లాలో హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లను చైతన్యపరిచి బి ఎల్ వో లకు సహకరించేలా చూడాలని కోరారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, ఆర్డీఓ రాజేందర్, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఉన్ని సహకార సంఘం ఎన్నికల్లో

# డైరెక్టర్ బరిలో బీర్ల శివశంకర్

- జోగిపేటలో నామినేషన్ దాఖలు..
- సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ



అందోల్, (ప్రజాజ్యోతి): జోగిపేట ఉన్ని సహకార సంఘం ఎన్నికల సందర్భంగా నామినేషన్ ల పర్వం కొనసాగుతోంది. ఈనెల 21న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో డైరెక్టర్ పదవికి జోగిపేట పట్టణానికి చెందిన బీర్ల శివశంకర్ బుధవారం తన నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక ఉన్ని సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో ఎన్నికల అధికారి నిర్మల రాజకుమారికి ఆయన నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన బీర్ల శివశంకర్, సంఘ సభ్యుల ఆశీస్సులతో పోటీలో నిలిచానని తెలిపారు. ఎన్నికల్లో సభ్యులందరూ తనకు మద్దతు ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. డైరెక్టర్‌గా ఎన్నికైతే ఉన్ని సహకార సంఘం అభివృద్ధితో పాటు సంఘ సభ్యుల సంక్షేమం, కులస్తుల ఆర్థిక, సామాజిక బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సభ్యుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. నామినేషన్ దాఖలు సందర్భంగా కుల పెద్దలు రేవెల్లి చెన్నయ్య, కడాల లక్ష్మీనారాయణ, రేవల్లి శివరాజ్‌తో పాటు పలువురు సంఘ సభ్యులు, మద్దతుదారులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

● అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి
● మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్








**దుబ్బాక ప్రతినిధి, జులై 15( ప్రజా జ్యోతి)** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం (సర్) ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను 100 శాతం పూర్తయ్యే విధంగా బిఎల్ఓలు కృషి చేయాలని దుబ్బాక మున్సిపల్ కమిషనర్ ఎ.మహేష్ కుమార్ అన్నారు. బుధవారం లోని దుంపలపల్లి 4, 5 వార్డులు, చెల్లాపూర్ లోని 2, 3 వార్డులు, మల్లయ్య పల్లెలోని ఒకటో వార్డులో కొనసాగుతున్న సర్ నిర్వహణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓటర్లు ఎన్యునరేషన్ ఫారాలను నింపి, వారి దగ్గరే పెట్టుకోకుండా, తప్పనిసరిగా వాటిని బిఎల్ఓలకు అందించాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాలను పూరించడంలో ఓటర్లకు అధికారులు, మెప్మా సిబ్బంది పూర్తిగా సహకరిస్తున్నారని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా, ఎలాంటి తప్పులు లేకుండా సర్ ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సర్ ప్రక్రియ ప్రధాన ఉద్దేశం ఓటరు జాబితా ప్రక్షాళన చేయడమే తప్ప మరియు ఓటర్లను తొలగించడం కాదని స్పష్టం చేశారు. సర్ ప్రక్రియలో అర్హులైన ఏ ఒక్కరూ కూడా వారి ఓటు హక్కు నష్టపోరన్నారు. ఆయన వెంట వార్డు ఆఫీసర్లు, బిఎల్ఓలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వర్షాభావ పరిస్థితుల్లో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

● వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున





**తొగుట, జులై 15 (ప్రజాజ్యోతి):** ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల దృష్టిలో ఉంచుకొని రైతులు తమ పంటలపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున సూచించారు. తొగుట మండలం బండారుపల్లి గ్రామంలో పత్తి, మొక్కజొన్న పంటలను బుధవారం ఏఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా పత్తి, మొక్కజొన్న పంటలను సాగు చేస్తున్న రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మొక్కజొన్న పంట ప్రస్తుతం మొలక దశలో ఉందని, రాబోయే రెండు వారాల్లో తక్కువ వర్షపాతం సూచన ఉన్నందున నేల తేమను సంరక్షించడానికి కలుపు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పొడి వాతావరణ పరిస్థితులు కత్తెర పురుగు ఉధృతికి అనుకూలంగా ఉంటాయని, కావునా పంటను నిరంతరం పరిశీలించాలన్నారు. ఉధృతి మధ్యస్థంగా ఉంటే లీటరు నీటికి అయిదు మిల్లీ లీటర్ల వేపనూనె పిచికారీ చేయాలని, ఉధృతి తీవ్రంగా ఉంటే లీటరు నీటికి 0.3 గ్రాముల ఎమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.4 మిల్లీ లీటర్ల క్లోరాంట్రానిలిప్రోల్ పిచికారీ చేయాలన్నారు. పత్తి పంట ప్రస్తుతం మొలక దశలో ఉందని, పొడి పరిస్థితుల్లో తెల్లదోమ, జాసిడ్, తామరపురుగు వంటి రసం పీల్చే పురుగులను నిరంతరం గమనించి, ఆర్థిక నష్ట స్థాయికి చేరుకున్నప్పుడు మాత్రమే నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. నేలలో తగిన తేమ ఏర్పడే వరకు ఎరువుల వినియోగాన్ని వాయిదా వేయాలన్నారు. కలుపు నియంత్రణ, నేల తేమ సంరక్షణ కోసం తరచూ అంతర దుక్కులు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటస్వామి, రైతులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును పరిరక్షించుకోవడం పౌరుల బాధ్యత

● తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి
● సర్ కార్యక్రమంలో ఓట్లు కోల్పోకుండా చూడాలని సూచన



**తొగుట, జులై 15 (ప్రజాజ్యోతి):** ఓటు హక్కును పరిరక్షించుకోవడం పౌరుల యొక్క బాధ్యత గా తీసుకోవాలని తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి సూచించారు. తొగుట మండలంలోని ఎల్లారెడ్డిపేట, కాన్గల్ లో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు పంది రాజు తో కలిసి బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులు సర్ లో పాల్గొని ప్రతి అర్హుడైన ఓటరు తమ ఓటును కాపాడుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తన ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కాన్గల్ సర్పంచ్ పిట్ల సత్తయ్య, ఎల్లారెడ్డి పేట సర్పంచ్ రాంపురం రమేష్, ఉప సర్పంచ్ గౌస్ పాషా, గ్రామ పార్టీ అధ్యక్షులు కనికి స్వామి, భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బేజ్జనమైన రాములు, బైతి స్వామి, పిట్ల భిక్షపతి, నాయకులు పాత్కుల వెంకటేశం, శ్రీను, చంద్రం, ఎండి ఫరీద్ సుమంత్, భాను, యాదయ్య, కనకయ్య, భూపాల్ రెడ్డి, వడ్డే నర్సింలు, షఫీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా సమాజం బాధ్యత తీసుకోవాలి

● ఈగల్ ఫోర్స్ డీఎస్పీ పుష్పం కుమార్







**ములుగు, జూలై 15 (ప్రజాజ్యోతి)** యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజం మొత్తం మీద ఉందని,ముఖ్యంగా తల్లిదండ్రులు మాదకద్రవ్యాల భారీ నుండి తమ పిల్లల్ని కాపాడుకోవడంలో పూర్తి బాధ్యత వహించాలని ఈగల్ ఫోర్స్ డిఎస్పి పుష్పన్ కుమార్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని క్షీరసాగర్ గ్రామంలో గల హంస హోమియోపతి మెడికల్ కళాశాల,హాస్పిటల్ మరియు రిసర్చ్ సెంటర్లో కళాశాల డైరెక్టర్ డా,ఉమేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం పుష్పన్ కుమార్ మాట్లాడుతూ మారకద్రవ్యాల వల్ల వ్యక్తి,వారి కుటుంబం, సమాజం తీవ్రంగా నష్టపోతాయని,యువత చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని సూచించారు. ములుగు ఎస్సై రఘుపతి,కళాశాల డైరెక్టర్ డా,ఉమేష్ లు విద్యార్థులకు మారకద్రవ్యాల వల్ల దుష్పరిణామాలు చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ బాబు కాటి మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలు,ఆరోగ్యకరమైన జీవనశైలి,సామాజిక బాధ్యత పెంపొందించే విధంగా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఈగల్ ఫోర్స్ విభాగం ఐపీఎస్ అధికారి సందీప్ శాండిల్య ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో కళాశాల చెందిన 12 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచిన ఫైనల్ ఇయర్ విద్యార్థులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు బంగారు,రజిత,కాస్య పథకాలు ప్రదానం చేసి విజయం సాధించిన విద్యార్థులను ముఖ్య అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,వైద్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో అగ్రస్థానంలో దుబ్బాక నియోజవర్గం

● మున్సిపాలిటీలో టాప్ దుబ్బాక
● సర్ దుబ్బాక నియోజకవర్గం సమన్వయకర్త పల్లె వంశీకృష్ణ గౌడ్



**దుబ్బాక ప్రతినిధి, జులై 15( ప్రజా జ్యోతి)** సమగ్ర ఓటర్ జాబితా సవరణకు సంబంధించి సిద్దిపేట జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో దుబ్బాక నియోజకవర్గం అగ్రస్థానంలో హర్షించదగ్గ విషయం అని బిజెపి దుబ్బాక నియోజకవర్గం సర్ సమన్వయకర్త పల్లె వంశీకృష్ణ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి వరకు దుబ్బాక నియోజకవర్గం 82.67% తో ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తయిందన్నారు. అంతేకాకుండా సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా చూసుకుంటే దుబ్బాక నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండడం జరిగిందన్నారు. అంతేకాకుండా మున్సిపల్ విభాగంలో కూడా దుబ్బాక మున్సిపల్ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. సర్ ప్రక్రియ విజయవంతం చేస్తున్న బి ఎల్ ఓ, బి ఎల్ ఓ 02 లకు మరియు అధికారులకు ప్రజాప్రతినిధులకు అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమిష్టి కృషి వల్లనే ఈ ఫలితం రావడం జరిగిందన్నారు. సర్ ప్రక్రియ భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మరింత గడువు పెంచడం జరిగిందన్నారు. దుబ్బాక నియోజకవర్గంను 100% పూర్తిచేయాలని వారన్నారు.

# దంతాల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

● వెంకట్రావుపేట గ్రామ సర్పంచ్ కవిత స్వామి గౌడ్



**తొగుట, జులై 15 (ప్రజాజ్యోతి):** దంతాల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని వెంకట్రావుపేట గ్రామ సర్పంచ్ కవిత స్వామి గౌడ్ తెలిపారు. వెంకట్రావుపేట ప్రభుత్వ పాఠశాలలో సిద్దిపేటలోని నీలకంఠ దంత వైద్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఉచిత దంత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కవిత స్వామి గౌడ్ మాట్లాడుతూ నోటి పరిశుభ్రత, దంతాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, అంతేకాకుండా ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమన్నారు. ఉచిత దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో దంత సంరక్షణపై అవగాహన పెంపొందించడం అవసరమని, నోటి పరిశుభ్రతను అలవాటుగా చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా దంత వైద్య నిపుణులు డాక్టర్ కడవేర్గు శ్రీకాంత్ విద్యార్థులకు దంతాల సంరక్షణ, నోటి పరిశుభ్రత, దంత వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. దంత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తిస్తే వాటిని సులభంగా నివారించవచ్చని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులందరికీ దంత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాయిమా కౌసర్ మాట్లాడుతూ, సామాజిక బాధ్యతతో గా తీసుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు పరీక్షలు చేసి మందులు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుతారి రవీందర్, నీలకంఠ దంత వైద్యశాల సిబ్బంది ధనంజయ్, అరవింద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 80 తులాల బంగారం దోచిన దొంగ అరెస్ట్

● దుబ్బాక భారీ చోరీ కేసు ఛేదించిన పోలీసులు



**సిద్ధిపేట,జులై 15 ,(ప్రజాజ్యోతి):** దుబ్బాకలో సంచలనం రేపిన భారీ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. తీర్థయాత్రకు వెళ్లిన కుటుంబం ఇంటిని లక్ష్యంగా చేసుకుని చోరీకి పాల్పడిన నిందితుడు చిక్కుడు కృష్ణ అలియాస్ వెంగాలి బిక్షపతిని పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 80 తులాల బంగారు ఆభరణాలు, 5.5 కిలోల వెండి, 1,300 రూపాయల నగదు, రోల్డ్ గోల్డ్ ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ కమిషనర్ ఎస్. రష్మి పెరుమాళ్ ఆదేశాలతో ఆరు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి సుమారు 500 సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించాయి. ముస్తాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, సికింద్రాబాద్, తిరుపతి, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో నిందితుడి కదలికలను గుర్తించి చివరకు దుబ్బాక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, బాధితుడు చింత రాజ్‌కుమార్ కుటుంబంతో కలిసి జూన్ 20న తీర్థయాత్రకు వెళ్లగా, జూన్ 28 అర్ధరాత్రి నిందితుడు ఇంటి కిటికీ ఊచలు వంచి లోపలికి ప్రవేశించాడు. ఇంట్లో ఉన్న తాళాలతో బెడ్‌రూమ్, లాకర్ తెరిచి బంగారం, వెండి, నగదును అపహరించాడు. ఫిర్యాదు మేరకు జూన్ 29న కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో నిందితుడు తొగుట మండలం లింగంపేట గ్రామము, ప్రస్తుతం దుబ్బాక మండలం ధర్మాజీపేట గ్రామానికి చెందిన చిక్కుడు కృష్ణ అలియాస్ వెంగాలి బిక్షపతి అని తేలింది. అతనిపై సిద్ధిపేట, మెదక్, మేడ్చల్, సంగారెడ్డి, కామారెడ్డి, సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల్లో కలిపి 63 చోరీ కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. గతంలో బాన్సువాడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన చోరీ కేసులో అరెస్టై నిజామాబాద్ జైలులో ఉన్న సమయంలో జైలు వార్డర్ గోపాల్‌తో పరిచయం ఏర్పడిందని, అతని పాత్రపై కూడా దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించిన ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, సీసీఎస్, క్రైమ్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇళ్లకు, కాలనీలకు, వ్యాపార సంస్థలకు తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్-100, సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# గొర్రెలు, మేకలకు పీపీఆర్ టీకాలు వేయించాలి

● వెంకట్రావుపేట గ్రామ సర్పంచ్ కవిత స్వామి గౌడ్



**తొగుట, జులై 15 (ప్రజాజ్యోతి):** గొర్రెలు, మేకలకు పీపీఆర్ టీకాలు వేయించాలని వెంకట్రావుపేట గ్రామ సర్పంచ్ కవిత స్వామి గౌడ్ సూచించారు. తొగుట పశు వైద్యశాల ఆధ్వర్యంలో బుధవారం వెంకట్రావుపేట గ్రామంలో నిర్వహించిన పీపీఆర్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గొర్రెలు, మేకలను ప్రాణాంతక అంటువ్యాధుల నుంచి రక్షించేందుకు పీపీఆర్ టీకాలు తప్పనిసరిగా వేయించాలని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గొర్రెలు, మేకల పెంపకం గ్రామీణ కుటుంబాలకు ముఖ్యమైన జీవనాధారమని, వాటి ఆరోగ్య పరిరక్షణలో పెంపకందారులు నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో టీకాలు వేయించుకోవాలని సూచించారు. పీపీఆర్ వ్యాధి వ్యాప్తిని అరికట్టడంలో టీకాలు అత్యంత ప్రభావవంతమైనవని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని 778 గొర్రెలు, మేకలకు పీపీఆర్ టీకాలు వేసినట్లు పశు వైద్యాధికారి డాక్టర్ ఎల్. వెన్నెల తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పాత్కుల ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి సుతారి రవీందర్, నాయకులు డబ్బికారి పెంటోజీ, పిట్ల వెంకటయ్య, పాత్కుల బాలేష్, పశువైద్య సిబ్బంది వీఏ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ పురుషోత్తం, ఎఫ్ఏ కల్లెపు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

● మైనంపల్లి కబడ్దార్
● సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిన నీకు గజ్వేల్ తో ఏం సంబంధం
● కుటుంబంగా సాగుతున్న గజ్వేల్ శ్రేణుల్లో నిప్పులు పోయాకు
● నర్సారెడ్డి అండతో ఎదిగిన మహిపాల్ రెడ్డి ఈరోజు ఆయనపైనే విమర్శలు చేయడం ఏంటి..
● తప్పుడు వ్యాఖ్యలు చేస్తే తగిన మూల్యం తప్పదు...
● పంచాయితీరాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షుడు కడపల్ల నరసింహా రెడ్డి
● కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి

**ములుగు జూలై 15 (ప్రజాజ్యోతి)** ములుగు. ఆస్తులను పణంగా పెట్టీ పార్టీ శ్రేణులకు కష్ట కాలంలో అండగా నిలుస్తున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిపై కొద్దిమంది నేతలు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి,జిల్లా పంచాయతీ రాజ్ సంఘటన్ అధ్యక్షుడు కడపల్ల నరసింహా రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి,ఆత్మ కమిటీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ గుప్త పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ములుగులో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో నేతలు మాట్లాడుతూ మైనం పల్లి నీకు గజ్వేల్ తో ఏం సంబంధం, కుటుంబంగా ఉన్న గజ్వేల్లో నిప్పులు పోయవద్దన్నారు. ఏళ్లుగా నియోజకవర్గ శ్రేణులతో ఆరోగ్యం బాగాలేకున్న,ఆస్తులు అమ్ముకుని, కేసీఆర్ పై పోటీకి సైతం వెనుకడుగు వేయని నేతపై డబ్బుల ఆరోపణలు సరికాదన్నారు. అదేవిధంగా మైనంపల్లి నీ మల్కాజ్ గిరి సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిన నువ్వు ఇక్కడ ఏం వెలుగబెడుతవంటూ ఎద్దేవా చేశారు. ఇక నర్సన్న అండతో ఎదిగిన మనోహర బాద్ మహిపాల్ రెడ్డి నరసన్నపై విమర్శలు చేస్తున్నవు బిడ్డ జాగ్రత్త అంటూ ఘాటుగానే వ్యాఖ్యానించారు. నాటికి నేటికి మా నేత నర్సన్ననేనన్నారు. ఈ విషయంలో అధిష్టానం పని చేసే నాయకుడిని గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సర్దార్ ఖాన్, డైరెక్టర్ కుతాడి శ్రీనివాస్, శశికాంత్ రెడ్డి, సర్పంచ్ లు ముత్యం రెడ్డి,ఎడ్ల పోచయ్య,విజేత వాసు, సురేందర్, బుర్కల మమత కనకయ్య, కవిత నర్సింలు, యాదగిరి, నాగిరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్రవీరేష్, నాయకులు మల్లేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, మల్లేష్, ప్రభాకర్ రెడ్డి, సంజీవ్, ప్రదీప్ రెడ్డి, మణిపవన్ రెడ్డి, మంద వెంకట్, సత్తి రెడ్డి, ఆంజనేయులు, జహంగీర్, శేఖర్ గౌడ్ తో పాటు పలువురు శ్రేణులు ఉన్నారు.



# నర్సారెడ్డి పై అబాండాలు వేస్తే ఖబర్దార్

● పంచాయత్ రాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి, జిల్లా యువత అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి.

**ములుగు,జూలై 15 (ప్రజాజ్యోతి)** కష్టకాలంలో కార్యకర్తలకు అండగా ఉంటూ,పార్టీని కాపాడిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తోముకుంట నర్సారెడ్డి పై కొందరు నేతలు అభాండాలు వేస్తూ పబ్బం కడుపుకుంటున్నారని,జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి,జిల్లా పంచాయతీరాజ్ సంఘటన అధ్యక్షుడు నరసింహారెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి,ఆత్మ కమిటీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్,వంటిమామిడి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ గుప్తా లు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మైనంపల్లి హనుమంతరావుకు గజ్వేల్ నియోజకవర్గంతో ఏమి పని అని,నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు ఒకే తాటిపై నడుస్తున్న క్రమంలో లేనిపోని అభండాలు వేస్తూ పార్టీని విచ్ఛిన్నం చేస్తున్నారని,ఇది రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు గమనించాలని,10 సంవత్సరాలు అధికారంలో లేకున్నా పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన నరసారెడ్డి పై ఆరోపణలు చేయడం సమంజసం కాదు అన్నారు. నర్సారెడ్డి అండతో ఎదిగిన మనోహరాబాద్ మైపాల్ రెడ్డి నర్సారెడ్డి పైనే విమర్శలు చేయడం ఆకాశంపై ఉమ్మి వేయడమేనని తెలిపారు. కష్టపడే వారికే అధిష్టానం గుర్తింపునిస్తుందని, పనిచేసే వారిపై నిందలు వేయడం మాని పార్టీ అభివృద్ధికి పాటుపడితే బాగుంటుందని ఇది మైపాల్ రెడ్డి గ్రహించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

- ముఖ్య అతిథులుగా రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశ్య పద్మ హాజరు
- నూతన కమిటీకి అభినందనలు తెలిపిన జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్



**కొడంగల్ జులై 15 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, కమిటీ ఎన్నికకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశ్య పద్మ హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సమావేశం జిల్లా కేంద్రంలో నిర్వహించారు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులుగా జి.హనుమంతు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా లోకేష్ రాథోడ్, కె.అంజిలయ్య, విమలమ్మ, హుస్సేనప్ప, నర్సింలు, బోయిని రాజు, ఆంజనేయులు, మంగమ్మ, అంజిలప్ప, నరసింహులు, నందన్, అనంతయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, మాపై నమ్మకం ఉంచి నూతన జిల్లా కమిటీలోకి తీసుకున్న జిల్లా, రాష్ట్ర నాయకులకు నూతన కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన జిల్లా రైతు సంఘం కమిటీకి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ అభినందనలు తెలిపారు. రైతు సమస్యలపై నిరంతరం నూతన కమిటీ అధ్యయనం చేసి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని రాష్ట్ర కార్యదర్శి పాశ్య పద్మ తెలిపారు.

## పల్లవి మోడల్ స్కూల్‌లో "అరైవ్ ఆ లైవ్" ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

- పిల్లలకు ఆదర్శంగా నిలవాలంటే తల్లిదండ్రులు ముందుగా ట్రాఫిక్ నియమాలు పాటించాలి: ఏసీపీ జి. శంకర్ రాజు





**బోయిన్‌పల్లి, జూలై 15.(ప్రజా జ్యోతి) :** మల్కాజిగిరి కమిషనరేట్ పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్-1)కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా బుధవారం బోయిన్‌పల్లిలోని పల్లవి మోడల్ స్కూల్లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పాఠశాలలో జరిగిన ఇన్వెస్టిచర్ సెరిమనీకి ముఖ్య అతిథిగా హాజరైన ట్రాఫిక్ తిరుమలగిరి డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) జి. శంకర్ రాజు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల యాజమాన్యాన్ని ఉద్దేశించి రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపు, బాధ్యతాయుతమైన రహదారి వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ జి. శంకర్ రాజు మాట్లాడుతూ, పిల్లల్లో ట్రాఫిక్ క్రమశిక్షణను పెంపొందించడంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పిల్లలు తమ తల్లిదండ్రుల ప్రవర్తనను అనుసరిస్తారని, అందువల్ల ప్రతి తల్లిదండ్రి తప్పనిసరిగా హెల్మెట్, సీటుబెల్ట్ ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్లను పాటించడం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగించకపోవడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకపోవడం వంటి నియమాలను కచ్చితంగా పాటిస్తూ పిల్లలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. విద్యార్థులు కూడా తమ కుటుంబ సభ్యులను ట్రాఫిక్ నియమాలు పాటించేలా ప్రోత్సహిస్తూ "ట్రాఫిక్ సేఫ్టీ అంబాసిడర్లుగా" వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. రహదారి దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్‌ను వినియోగించడం, పాదచారుల భద్రతను కాపాడడం, చిన్న వయస్సు నుంచే బాధ్యతాయుతమైన రహదారి అలవాట్లను అలవరుచుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు.

అలాగే, నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులు పాఠశాలలోనే కాకుండా సమాజంలో కూడా రహదారి భద్రతపై అవగాహన కల్పించడంలో ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పల్లవి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. రాజేష్ గండ్రాల్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని అభినందించారు.

## ప్రేమ్ నగర్ బి బ్లాక్ కాలనీ డ్రైనేజ్ సమస్యపై పర్యటన



**శేరిలింగంపల్లి, జూలై 15 (ప్రజాజ్యోతి) :** డ్రైనేజ్,నాలా సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కార దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్. బుధవారం కొండాపూర్ డివిజన్, ప్రేమ్ నగర్ బి బ్లాక్ కాలనీ లో నాలా మళ్ళించడం వలన డ్రైనేజ్ నీళ్ళు రోజు వాడుకునే బోర్ వాటర్ లో కలిసి కలుషితమై చిన్న పిల్లలకు.పెద్దలకు జ్వరాలు,చర్మ వ్యాధులు వస్తున్నాయని అలాగే ప్రేమ్ నగర్ ఏ బ్లాక్ వద్ద నుండి వచ్చే నాలా కూడా చిన్నదిగా ఉండటం, పూడికతీతలు తీయకపోవడం వలన ఎక్కువ డ్రైనేజ్ లేదా ఎక్కువ నీరు వచ్చిన మరియు చిన్న వర్షానికి కూడా నాలా పొంగి కాలనీలోని రోడ్ల పైకి వచ్చి ఇళ్లలోకి డ్రైనేజ్ వాటర్ చేరుతూ ప్రజలు సరిగా తిరిగే పరిస్థితి లేదని స్థానిక ప్రజలు తెలియజేయగా వెళ్లి పరిశీలించిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హఫీజ్పేట్ రైల్వే స్టేషన్ వద్ద కూకట్ పల్లి వైపుగా వెళ్ళే నాలా ను ప్రేమ్ నగర్ వైపుగా మళ్ళించడం వలన ఈ నాలా మార్గంలో డ్రైనేజ్ పోవడానికి సరైన మార్గం లేకపోవడంతో డ్రైనేజ్ నీళ్ళు నిలబడిపోయి రోజు వాడుకునే బోర్వెల్ లో కలుషితమై అందరూ జ్వరాలు,చర్మ వ్యాధుల బారిన పడుతున్నారని,అలాగే ప్రేమ్ నగర్ ఏ బ్లాక్ వద్ద నుండి వచ్చే నాలా కూడా చిన్నదిగా ఉండటం,పూడికతీతలు తీయకపోవడం వలన ఎక్కువ డ్రైనేజ్ లేదా ఎక్కువ నీరు వచ్చిన మరియు చిన్న వర్షానికి కూడా నాలా పొంగి కాలనీలోని రోడ్ల పైకి వచ్చి ఇళ్లలోకి డ్రైనేజ్ వాటర్ చేరుతూ ప్రజలు సరిగా తిరిగే పరిస్థితి లేదని ఈ సమస్యలను ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి,అలాగే సంబంధిత అధికారులతో దృష్టికి తీసుకెళ్లి వారితో మాట్లాడి ఈ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపించే దిశగా కృషి చేద్దామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో రాజు, రామిరెడ్డి, శంకర్, శ్రీకాంత్, కుమార్, రహమతుల్లా, బాలాజీ, విజయ్, పరమేశ్వర్, నాగమ్మ, పార్వతి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ పార్టీలతో ఈఆర్ఓ సమీక్ష సమావేశం

- ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ, డిజిటలైజేషన్, ఏఎస్‌డీడీ ఓటర్ల గుర్తింపు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై చర్చ





**పరిగి, జూలై 15 (ప్రజాజ్యోతి) :** పరిగి అసెంబ్లీ నియోజకవర్గ ఈఆర్ఓ వాసు చంద్ర ఆధ్వర్యంలో బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరిగి తహసీల్దార్, ఏఈఆర్ఓ, మున్సిపల్ కమిషనర్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిపై చర్చించారు. ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ, ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ, ఏఎస్‌డీడీ (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్, డుప్లికేట్) ఓటర్ల గుర్తింపు, పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ తదితర అంశాలపై అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరాలు తెలియజేశారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని ఈఆర్ఓ వాసు చంద్ర సూచించారు. సమావేశంలో ప్రతినిధులు పలు సూచనలు, అభిప్రాయాలను వెల్లడించగా అధికారులు వాటిపై స్పందించారు. 54-పరిగి ఏసీలో ఈఎఫ్ డిజిటైజేషన్ 61.82 శాతం పూర్తి 170,782 ఈఎఫ్‌లు డిజిటైజ్ - అన్ని మండలాల్లో 100 శాతం పంపిణీ పూర్తి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా 54-పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈఎఫ్ (ఎన్యుమరేషన్ ఫారాల) డిజిటైజేషన్ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. బుధవారం సాయంత్రం 4 గంటల నాటికి మొత్తం 2,76,260 మంది ఓటర్లకు సంబంధించిన ఈఎఫ్‌లలో 1,70,782 ఫారాలు డిజిటైజ్ చేయబడగా, ఇది 61.82 శాతంగా నమోదైంది. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఈఎఫ్‌ల పంపిణీ 100 శాతం పూర్తయింది. డిజిటైజేషన్‌లో పరిగి రూరల్ మండలం 72.13 శాతంతో అగ్రస్థానంలో నిలవగా, మహమ్మదాబాద్ మండలం 54.11 శాతంతో చివరి స్థానంలో ఉంది. మండలాల వారీగా డిజిటైజేషన్ శాతం ఇలా ఉంది: దోమ 63.78%, గండీడ్ 59.57%, మహమ్మదాబాద్ 54.11%, కుల్కచెర్ల 60.85%, చౌడాపూర్ 63.23%, పరిగి మున్సిపాలిటీ 54.56%, పరిగి రూరల్ 72.13%, పుదూర్ 64.33%. ఈ కార్యక్రమం కోసం మొత్తం 305 మంది బీఎల్‌ఓలకు శిక్షణ అందించగా, వారందరూ క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు 1,70,317 ఈఎఫ్‌లు బీఎల్‌ఓల ద్వారా ధృవీకరించబడగా, 96,626 ఫారాలు సక్రమంగా మ్యాపింగ్ చేయబడ్డాయి. అలాగే 69,054 ఫారాలు స్వయంగా మ్యాప్ చేయబడినట్లు నివేదికలో పేర్కొన్నారు. అధికారులు మిగిలిన ఈఎఫ్‌ల డిజిటైజేషన్‌ను త్వరితగతిన పూర్తి చేసి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులో ముగించాలని లక్ష్యంగా పనిచేస్తున్నారు.

# ప్రతి ఒక్కరు ఎస్ఐఆర్‌లో ఓటు నమోదు చేసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**కొడంగల్ జులై 15 ప్రజా జ్యోతి :** బుధవారం కొడంగల్ మున్సిపల్ లోని బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24వ తేదీ లోపు ప్రతి ఒక్కరు ఎస్ఐఆర్‌ఓ నమోదు చేసుకోవాలని లేనియెడల ఓటు హక్కును కోల్పోతారని అన్నారు. ప్రతి మండలములో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. బిఎల్ఏలు ఓటర్లకు అందుబాటులో ఉంటూ పత్రాలో ఓటరు వివరాలు పొందుపరిచి ఓటు నమోదు చేసుకునే విధంగా చూడాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఏప్రిల్, మే నెల నుండి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తా ఉన్నాం ఎల్ ని నో ప్రభావం ఉన్నది కరువు వస్తా ఉంది అని చెప్తున్నా పాలమూరు రంగారెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టులను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగిందని రిజర్వాయర్లను మోటర్లు ఆన్ చేసి నింపాలని అనేకమార్లు చెప్పిన ప్రభుత్వం వినలేదన్నారు. ఎల్ నినో ప్రభావంతో కరువు వచ్చిందని తాగడానికి నీళ్లు దొరకని పరిస్థితి వచ్చింది అన్నారు. జూరాలలో నీరు లేని పరిస్థితి ఉందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో మోటర్లు ఆన్ చేస్తే ఐదు రిజర్వాయర్లు నిండేవని చెప్పిన వినకుండా రెండు రోజుల క్రితం ఒక మోటర్ ఆన్ చేశారన్నారు. రైతులు, ప్రజల నుండి తిరుగుబాటు వస్తుందనే ఉద్దేశంతోనే ఒక్క మోటార్ ఆన్ చేశారన్నారు. గతం నుండి బీఆర్ఎస్ పార్టీ మోటర్లు ఆన్ చేయండి అని పోరాటం చేస్తున్న 9 మోటర్లు సిద్ధంగా ఉన్నాయని ఐదు రిజర్వాయర్లు పూర్తి అయ్యాయని వాటన్నింటినీ నింపుకుంటే కరువు రాకుండా శశ్యశ్యామలంగా ఉండేదన్నారు. కెసిఆర్ కు పేరు వస్తుందని ఉద్దేశంతోనే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పక్కకు పెట్టాలని ఒకటే ఉద్దేశంతో పెట్టడంతో కరువు రావడంతో పాలమూరు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా మోటార్లన్నీ ఆన్ చేసి రిజర్వాయర్లు నింపడంతో భూగర్భ జలాలు పెరగడంతో తాగడానికి అయినా ఇబ్బంది లేకుండా నీళ్ళు ఉండేదన్నారు. తీవ్రమైన కరువు వచ్చే ప్రమాదం ఉంది కావున రాష్ట్ర ప్రభుత్వం మోటర్లు ఆన్ చేయాలన్నారు. ముఖ్యమంత్రికి కొడంగల్, నాగర్ కర్నూల్‌లో రెండు ఓట్లు ఉంటే ఎన్నికల కమిషన్ సామాన్యులపై ఎటువంటి చర్యలు తీసుకుంటుందో రాష్ట్ర ముఖ్యమంత్రిపై చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, సీనియర్ నాయకులు, న్యాయవాది మధుసూదన్ రెడ్డి, ఎరన్ పల్లి శ్రీనివాస్, మల్లేష్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటానికి మరో అడుగు





**కొత్తూర్ జులై 15 (ప్రజా జ్యోతి) :** సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ కొనసాగుతున్న ఉద్యమానికి మరో బలమైన ఊతం లభించింది. వైఎం తండాలో లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులను ప్రకటించారు. సలహాదారులుగా ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్, మేకగూడ సర్పంచ్ రామావత్ రాజు నాయక్‌ను నియమించారు. కమిటీ అధ్యక్షుడిగా మీట్యు నాయక్, ఉపాధ్యక్షులుగా రాంచందర్ నాయక్, రుప్ల నాయక్, ప్రధాన కార్యదర్శిగా బిచ్య నాయక్, కార్యదర్శులుగా ఎల్. గోపాల్ నాయక్, సిద్ధాపూర్ సర్పంచ్ బసు నాయక్, రెడ్యా నాయక్, బాబురాజ్ నాయక్, వైఎం తండా సర్పంచ్ గోవింద్ నాయక్, పి. రమేష్ నాయక్, ఉపసర్పంచ్ వి. రాందాస్ నాయక్,లక్ష్మణ్ నాయక్‌లను నియమించారు.ఈ సందర్భంగా రాంబాల్ నాయక్ మాట్లాడుతూ, సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భవిష్యత్ తరాల జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం సమంజసం కాదని అన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటును పూర్తిగా రద్దు చేయడమే తమ లక్ష్యమని, అందుకోసం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రజల మనోభావాలను గౌరవించి ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ రద్దయ్యే వరకు ఉద్యమం ఆగదని, అవసరమైతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని కమిటీ నాయకులు స్పష్టం చేశారు.

# పల్లెలను పట్టణాలకు దీటుగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ లక్ష్యం

- మోత్కులగూడలో రూ.1.71 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**నందిగామ, జూలై 15(ప్రజాజ్యోతి) :** గ్రామీణ ప్రాంతాలను పట్టణాలకు ఏమాత్రం తీసిపోని విధంగా అన్ని మౌలిక వసతులతో అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. బుధవారం నందిగామ మండలం మోత్కులగూడ గ్రామంలో డీఎంఎఫ్‌టీ నిధులతో రూ.5.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులు, రూ.5.50 లక్షల అండర్ డ్రైనేజ్ నిర్మాణం, అలాగే మోత్కులగూడ--కేసారం గ్రామాల మధ్య రూ.1.60 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఫరూక్‌నగర్ నుంచి ఈదులపల్లి వరకు ఎంఎంఆర్ గ్రాంట్స్ కింద రూ.5.60 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. గత పదేళ్లలో గ్రామాల అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించిన ఎమ్మెల్యే శంకర్, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల రూపురేఖలు మారేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. పారదర్శక పాలనతో ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధికే ఖర్చు చేస్తున్నామని, గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ చక్రధర్ గౌడ్, మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మోత్కులగూడ సర్పంచ్ జట్ట లావణ్య రమేష్, పలువురు సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత నోటి సంరక్షణను నిర్లక్ష్యం చేయొద్దు



నోటి సంరక్షణ నిపుణురాలు డాక్టర్ సోనియా దత్తా

**హైదరాబాద్, జూలై 15 (ప్రజా జ్యోతి) :** 20 ఏళ్ల వయసులో యువత నోటి సంరక్షణలో చేసే చిన్న పొరపాట్లు భవిష్యత్తులో తీవ్రమైన దంత సమస్యలకు దారితీయవచ్చని నోటి సంరక్షణ నిపుణురాలు డాక్టర్ సోనియా దత్తా బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. రోజుకు రెండుసార్లు బ్రష్ చేయడం, ఫ్లాసింగ్, చిగుళ్ల సంరక్షణ, క్రమం తప్పని దంత పరీక్షలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మంచి నోటి ఆరోగ్యం నిలకడైన అలవాట్లతోనే సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్(ఐడిఎ) ఆమోద ముద్రను పొందిన ఆయుర్వేద డాబర్ రెడ్ టూత్‌పేస్ట్ వంటి వాటితో నోటి ఆరోగ్యం మెరుగు పడుతుందని పేర్కొన్నారు.

## 10, 16వ వార్డుల్లో సైడ్ డ్రెయిన్ పనులు ప్రారంభం

- ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సహకారంతో పరిగి సమగ్ర అభివృద్ధి
- మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్



**పరిగి, జూలై 15 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ పరిధిలోని 10వ, 16వ వార్డుల్లో జరుగుతున్న సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులను పిఏసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి పంతులు, మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పనుల నాణ్యత, పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సహకారంతో పరిగి పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి మరో పేరుగా నిలుస్తోందని, పేదల సంక్షేమం, మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మల్లేష్, లచ్చుసెట్, శ్రీనివాస్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించిన నాయకులు




**తాండూరు జులై 15 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం జినుగూర్తి గ్రామంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు నర్సిములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగా పిలుపుమేరకు ఈ నెల 7 నుండి జూలై 31 వరకు అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగల నిర్వహించాలని పిలుపు మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆవిర్భావ దినోత్సవం నుండి ఎన్నో విజయాలు సాధిస్తూ ఏబిసిడి వర్గీకరణ సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జినుగూర్తి గ్రామ సర్పంచ్ శరణ్, బి.దివాకర్ మాదిగ, దేవదాస్ మాదిగ, బిబాలప్ప మాదిగ, బి.గోవింద్, రాజేష్, రవి, భాస్కర్, మాణిక్యం, మోహన్,మొగులయ్య, ఎల్లప్ప, బాలప్ప, రాము, పిప్రవీణ్,జర్నప్ప,అనంతప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ వ్యవహారం.. హైదరాబాదులో వరంగల్ యువకుడి హత్య!!



**శేరిలింగంపల్లి, జూలై 15 (ప్రజాజ్యోతి) :** ప్రేమ వ్యవహారం నేపథ్యంలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లికి చెందిన భాస్కర్ (32) అనే యువకుడు హైదరాబాద్‌లోని ఒక హాస్టల్‌లో దారుణ హత్యకు గురయ్యాడు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా భాస్కర్‌కు తన స్వగ్రామానికి చెందిన ఒక యువతితో పరిచయం ఏర్పడి,అది ప్రేమగా మారింది. విషయం తెలిసిన యువతి కుటుంబ సభ్యులు ఆమెకు వేరే యువకుడితో వివాహం జరిపించారు. పెళ్లయిన తర్వాత కూడా భాస్కర్‌తో ప్రేమ వ్యవహారం కొనసాగుతోందనే అనుమానంతో యువతి భర్త వేధింపులకు గురిచేసినట్లు, ఈ కుటుంబ విభేదాల నేపథ్యంలోనే హత్య జరిగినట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళ మెదడులో 4.5 సెం.మీ. కణితి తొలగింపు



**హైదరాబాద్, జూలై 15 (ప్రజా జ్యోతి) :** రెండు నెలలుగా తలనొప్పి, అనంతరం మూర్ఛతో బాధపడుతున్న 42 ఏళ్ల హైదరాబాద్ మహిళ మెదడులో 4.5 సెం.మీ. మెనింజియోమా కణితిని కేర్ హాస్పిటల్స్ వైద్యులు విజయవంతంగా తొలగించారని మలక్‌పేట్ కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఎడ్ల బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మెదడులోని కీలక భాగాలు, ప్రధాన రక్తనాళాలకు సమీపంలో ఉన్న కణితికి మలక్‌పేట్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ భవానీ ప్రసాద్ గంజి నేతృత్వంలో రైట్ ఫ్రంటోటెంపోరల్ క్రానియోటమీ నిర్వహించి పూర్తిగా తొలగించినట్లు చెప్పారు. శస్త్రచికిత్స అనంతరం నాలుగో రోజున రోగిని డిశ్చార్జ్ చేయగా ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. తరచూ తీవ్రమయ్యే తలనొప్పి, మూర్ఛ, చూపులో మార్పులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని భవానీ ప్రసాద్ సూచించారు.

## ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలి

కొడిమ్యాల, జూలై 15,(ప్రజాజ్యోతి): తక్కువ వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలు, చిరుధాన్యాలు, కూరగాయల సాగుపై దృష్టి సారించాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డా. ఎ.



విజయ్ భాస్కర్ అన్నారు. బుధవారం మండలంలోని ఆరేపల్లి, గోపాలరావుపేట, నమిలికొండ, పూడూరు తదితర గ్రామాల్లో పత్తి, వరి నర్సరీ, పెసర, మొక్కజొన్న పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. పత్తిలో రసం పీల్చే పురుగుల ఉధృతి కనిపిస్తోందని, నివారణకు ఏసిఫేట్ లేదా క్లోరోపైరిఫాస్ వేపనూనెతో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వరి నాట్లలో కాలిబాటలు ఏర్పాటు చేయడంతో పాటు ముదిరిన నాట్ల పైభాగాన్ని కత్తిరిస్తే మంచి పెరుగుదలతో పాటు చీడపీడల ఉధృతి తగ్గుతుందని తెలిపారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో రాజేష్, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## నీరు లేక ఎండిపోయిన వరద కాలువలు.. సాగునీటి కోసం రైతుల ఎదురుచూపులు


మెట్‌పల్లి, జూలై 15, ప్రజాజ్యోతి: మెట్‌పల్లి పట్టణం పరిసర ప్రాంతాల్లో ఉన్న వరద కాలువలు నీటి



ప్రవాహం లేక పూర్తిగా ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ కాలువల్లో నీరు అందకపోవడంతో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలోని పలు గ్రామాల రైతులు సాగునీటి కోసం వరద కాలువలపైనే ఆధారపడుతుంటారు. అయితే ప్రస్తుతం కాలువల్లో చుక్క నీరు కూడా లేకపోవడంతో వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటలకు నీటి కొరత ఏర్పడి దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే పరిస్థితి నెలకొంది.
ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులతో పెట్టుబడులు పెట్టిన రైతులు పంటలను ఎలా కాపాడుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం, సాగునీటి శాఖ అధికారులు వెంటనే స్పందించి సంబంధిత కాలువలకు నీటి విడుదల చేపట్టాలని రైతులు కోరుతున్నారు. అవసరమైతే ప్రత్యామ్నాయంగా నీటి సరఫరా చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోకపోతే వేల ఎకరాల పంట నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వరద కాలువల్లో నీటి ప్రవాహం పునరుద్ధరించి రైతాంగాన్ని ఆదుకోవాలని స్థానికులు, రైతులు కోరుతున్నారు.

## బీఆర్ఎస్ ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమే: కాంగ్రెస్ నేతలు

మెట్‌పల్లి, జూలై 15, ప్రజా జ్యోతి: మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి



మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని విమర్శించారు.
ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, దీనికి ప్రభుత్వాన్ని బాధ్యులను చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎరువులు, పంట కొనుగోళ్లు, సంక్షేమ పథకాల అమలులో ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీలో నిర్మాణాత్మక సూచనలు చేయకుండా రాజకీయ విమర్శలకు పరిమితమవుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖుతుబుద్దీన్ పాషా, నల్లూరి సాగర్, ఇప్పపల్లి గణేష్, వంగ అశోక్ యాదవ్, మొగిలి రాజేందర్, సమీర్ సర్కార్, అన్వర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సీపీఎం పార్టీ పిలుపు

ముస్తాబాద్, జూలై 15 ( ప్రజా జ్యోతి): సీపీఎం పార్టీ మహాసభల సందర్భంగా ముస్తాబాద్ మండలంలోని గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు కట్కూరి నరేష్ మాట్లాడుతూ ఈ నెల 17, 18, 19 తేదీల్లో కోనరావుపేటలో నిర్వహించనున్న పార్టీ శిక్షణ



తరగతులకు కార్యకర్తలు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సభ్యులతో కలిసి మండల కేంద్రంలోని పలు ప్రజా సమస్యలపై చర్చించారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ శాఖ గౌరవాధ్యక్షులు జక్కనపల్లి యాదగిరి, అధ్యక్షుడు కట్కూరి నరేష్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్, ఉపాధ్యక్షుడు పిట్ల ప్రవీణ్, కోశాధికారి సునుగూరి సత్తయ్య, కార్యవర్గ సభ్యులు చిలుకల రాజేందర్, సుంచు నర్సింలు, ఎడ్ల శ్రీనివాస్, కట్కూరి ఎల్లం, సునుగూరి బాలయ్య, లోకం సత్తయ్యతో పాటు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతాం

### కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో, జూలై 15( ప్రజాజ్యోతి ) రాబోయే మూడు నెలల్లో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) కింద కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.840 కోట్లతో కరీంనగర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఈ నిధులతో మోడల్ రోడ్లు, స్కైవాక్‌లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణంతో పాటు శివారు ప్రాంతాల గల్లీల్లో సీసీ రోడ్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు.
కరీంనగర్ పర్యటనలో భాగంగా మంత్రి బండి సంజయ్ బుధవారం మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్లతో కలిసి 47వ డివిజన్‌లో రూ.50 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రెయిన్ పనులకు, 62వ డివిజన్‌లో రూ.98 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ, పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (యూఐడీఎఫ్) కింద వచ్చిన రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించామని, మరో మూడు నెలల్లో యూసీఎఫ్ కింద రూ.840 కోట్ల పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఎంపికైన 17 ప్రాజెక్టుల్లో కరీంనగర్‌కు చోటు దక్కడం గర్వకారణమన్నారు.స్మార్ట్ సిటీ పథకం కింద రూ.900 కోట్లు, అమృత్-1, అమృత్-2 పథకాల కింద రూ.279 కోట్లు, యూఐడీఎఫ్ కింద రూ.50 కోట్లతో ఇప్పటికే అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.
తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్రం రూ.156 కోట్లు మంజూరు చేసిందని, పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు.యూసీఎఫ్ నిధులతో మోడల్ రోడ్లు, స్కైవాక్‌లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, నాన్-మోటరైజ్డ్ ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యాలు, పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం వంటి పనులు చేపడతామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా కరీంనగర్‌ను తెలంగాణలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటివరకు రూ.22 వేల కోట్ల నిధులు తీసుకొచ్చామని, అందులో రూ.10 వేల కోట్లు రహదారుల నిర్మాణానికే వెచ్చిస్తున్నామని మంత్రి తెలిపారు. దసరా నాటికి కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారి పనులు పూర్తి చేస్తామని, త్వరలో కరీంనగర్-జగిత్యాల హైవే, గన్నేరువరం బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభిస్తామని చెప్పారు.
కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## "వానమ్మా.. కరుణించవా?" - ఆకాశం వైపు అన్నదాత ఆర్తనాదం!

భీమారం, జులై 15 (ప్రజాజ్యోతి): "ఎండలతో ఎండిపోయిన ఈ నేలపై నీ చినుకుల చల్లని ముద్దు ఎప్పుడు పెడతావమ్మా వానమ్మా.." అంటూ అన్నదాత కళ్లు ఆకాశం వైపు ఆశగా చూస్తున్నాయి. ప్రకృతి కరుణించక, సకాలంలో వర్షాలు కురవక వ్యవసాయ ఆధారిత ప్రాంతాలన్నీ నేడు తీవ్ర ఆందోళనలో ఉన్నాయి. ఒకప్పుడు మబ్బుల కొంగులతో సింగారించుకున్న ఆకాశం కురిపించే కుండపోత వానలు రైతుల కళ్లలో వెలుగులు నింపేవి. కానీ, నేడు మేఘాలు కమ్మినా వాన కురవని దుస్థితి నెలకొంది. వరుణుడిని ప్రసన్నం చేసుకునేందుకు కప్పల పెళ్లిళ్లు, యజ్ఞయాగాదులు చేస్తున్నా ఫలితం కనిపించడం లేదు. సరైన సమయంలో వర్షాలు లేకపోవడంతో సాగునీరు అందక పంటలు ఎండిపోయి, అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
ఆర్థిక సంక్షోభంలో రైతన్న:
వర్షాభావ పరిస్థితుల వల్ల రైతు కేవలం పంటను మాత్రమే కోల్పోవడం లేదు.ఆర్థికంగా చితికిపోతున్నాడు. పెట్టుబడులు పెట్టిన రైతులు, దిగుబడి రాక అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం పొంచి ఉంది. దేశానికి వెన్నెముక వంటి అన్నదాత కన్నీరు పెడుతుంటే, అది పరోక్షంగా అన్ని రంగాలపై ప్రభావం చూపుతుంది. రైతు కళ్లలో ఆనందం చూడాలంటే వాన దేవుడు కరుణించాల్సిందే. ప్రభుత్వం మరియు ప్రజలు ఈ క్లిష్ట సమయంలో అన్నదాతకు అండగా నిలవాలని, ప్రకృతి ప్రసాదించే వర్షాల కోసం అందరూ ఎదురుచూస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు డిజిటల్ ప్రొజెక్టర్ విరాళం..

### న్మదినాన్ని సేవా దినంగా మార్చిన యువ దాత

భీమారం జూలై 15 ప్రజాజ్యోతి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్య అందించాలనే ఉద్దేశంతో ఒడ్యాడ్ ప్రభుత్వ పాఠశాలకు యువ దాత సూరు శేఖర్ డిజిటల్ ప్రొజెక్టర్‌ను విరాళంగా అందించారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించగా, గ్రామ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్, మండల విద్యాధికారి (ఎంఈఓ) మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సూరు రమేష్ చేతుల మీదుగా బుధవారం ప్రొజెక్టర్‌ను ప్రారంభించారు.
ఈ సందర్భంగా సూరు శేఖర్ విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పలకలను పంపిణీ చేశారు. సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధన విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంపొందిస్తుందని, పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.ఎంఈఓ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ ప్రొజెక్టర్ ద్వారా దృశ్యరూపంలో బోధన అందించడం వల్ల విద్యార్థులకు పాఠ్యాంశాలపై మెరుగైన అవగాహన ఏర్పడుతుందని తెలిపారు.



జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకుంటూ ప్రభుత్వ పాఠశాలకు విలువైన సహకారం అందించిన సూరు శేఖర్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాకేష్ కుమార్, కంప్లెక్స్ హెచ్ఎం వెంకట రమణ, గ్రామపంచాయతీ కార్యదర్శి రమ్య, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారాక్వాట్ నిషేధం ప్రజల ప్రాణాలను కాపాడే నిర్ణయం

### ప్రభుత్వ విప్ విజయ రమణారావుకు చిలుక సతీష్ అభినందనలు

సుల్తానాబాద్ జులై 15 (ప్రజా జ్యోతి) పారాక్వాట్ గడ్డి మందును కేంద్ర ప్రభుత్వం నిషేధించడం ప్రజల ప్రాణాలను కాపాడే కీలక నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు చిలుక సతీష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పారాక్వాట్ గడ్డి మందు తాగి శని ఆవేశంలో పలువురు అమాయకులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళన కలిగించాయని పేర్కొన్నారు.
ఇలాంటి విషాద ఘటనలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అసెంబ్లీ సమావేశాల్లో పారాక్వాట్ గడ్డి మందు వల్ల జరుగుతున్న ప్రాణనష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, దీనిపై నిషేధం విధించాలని బలంగా కోరడం అభినందనీయమన్నారు. ప్రజల ఆరోగ్యం, ప్రాణాలకు



ముప్పుగా మారిన ఈ గడ్డి మందుపై నిషేధం విధించడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ప్రజల సమస్యలను శాసనసభలో ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వ విప్ విజయ రమణారావు చొరవతో ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుందని చిలుక సతీష్ పేర్కొన్నారు. పారాక్వాట్ నిషేధం వల్ల భవిష్యత్తులో అనేక కుటుంబాలు విషాదాల నుంచి బయటపడే అవకాశం ఉంటుందని, రైతులు కూడా ప్రత్యామ్నాయ కలుపు నివారణ పద్ధతులను అనుసరిస్తూ వ్యవసాయం సాగించాలని సూచించారు. ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించే ఈ నిర్ణయానికి కృషి చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 15వ వార్డులో పర్యటించిన మున్సిపల్.చైర్మన్.కమిషనర్

సుల్తానాబాద్ జూలై 15( ప్రజా జ్యోతి) పట్టణంలోని బస్టాండ్ వెనుక ఉన్న 15వ వార్డులో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలపై మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, కమిషనర్ తిప్పరాజు రమేష్ బుధవారం వార్డులో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.స్థానిక వార్డు కౌన్సిలర్ గాదాసు మంజుల, కౌన్సిలర్ వర ప్రదీప్, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలతో కలిసి డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి పైప్‌లైన్, పారిశుద్ధ్య సమస్యలను పరిశీలించారు. పలుచోట్ల డ్రైనేజీ సక్రమంగా లేకపోవడం, రోడ్లు దెబ్బతినడం, పైప్‌లైన్ సమస్యలపై స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్పందించిన చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. డ్రైనేజీ నిర్మాణం, సీసీ రోడ్ల అభివృద్ధి, తాగునీటి పైప్‌లైన్ మరమ్మతులు, అవసరమైన చోట కొత్త పనులను త్వరలో ప్రారంభించేలా చర్యలు




తీసుకుంటామని తెలిపారు.కమిషనర్ తిప్పరాజు రమేష్ సంబంధిత అధికారులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి మున్సిపాలిటీ కట్టుబడి ఉందని, ప్రజల సహకారంతో సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.

## ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్

వేములవాడ,జులై,15:ప్రజాజ్యోతి. ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి (సీ.ఎం.ఆర్.ఎఫ్ ) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణ పరిధికి చెందిన 37 మంది లబ్ధిదారులకు రూ.13 లక్షల 57 వేల, వేములవాడ అర్బన్ మండల పరిధికి చెందిన 18 మంది లబ్ధిదారులకు రూ.5 లక్షల 66 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.
ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్సలు పొందలేని నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగంగా మారిందన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.
అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వేగంగా ఆర్థిక సహాయం అందించడం వల్ల వారికి ఆర్థిక భారం తగ్గుతోందని పేర్కొన్నారు.



## ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి: తాళ్లపల్లి మనోజ్ గౌడ్

సుల్తానాబాద్ జులై 15 (ప్రజాజ్యోతి): విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, విద్యార్థులపై అమలులోకి తీసుకొచ్చిన GO-9ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపీ ఆర్. కృష్ణయ్య చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మద్దతు తెలిపారు.



హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ దీక్షలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే బకాయిలను చెల్లించి, విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్న GO-9ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధులు, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలినినో ప్రభావం.. వరి సాగు తగ్గించండి

### మండల వ్యవసాయ అధికారి పైడితల్లి

సుల్తానాబాద్, జూలై 15: (ప్రజా జ్యోతి) ప్రస్తుత వానాకాలం-2026 సీజన్‌లో ఎలినినో ప్రభావం కారణంగా ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని, రైతులు వరి సాగుపై పునరాలోచించాలని మండల వ్యవసాయ అధికారి పైడితల్లి సూచించారు. జలాశయాలు, ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండే పరిస్థితి లేకపోవడంతో కాలువలు, చెరువుల ద్వారా సాగునీటి సరఫరా దెబ్బతినే అవకాశం ఉందన్నారు.



బోర్లు, బావుల కింద వరి సాగు చేయకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం నీరు ఉన్నప్పటికీ వర్షాభావం, అధిక ఉష్ణోగ్రతల కారణంగా భూగర్భ జలమట్టాలు క్షీణించి, పంట చివరి దశలో నీరు అందక తీవ్ర నష్టం సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాగే ప్రాజెక్టుల్లో నీటి కొరత వల్ల విద్యుత్ ఉత్పత్తి తగ్గి మోటార్ల నిర్వహణలో అంతరాయాలు ఏర్పడే అవకాశమూ ఉందన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి సాగును సగానికి తగ్గించడం లేదా పూర్తిగా మానేసి, తక్కువ నీటితో పండే పెసర, మినుము, కంది, అలసంద, ఉలవలు, జొన్న, సజ్జతో పాటు వివిధ రకాల కూరగాయల సాగు చేపట్టాలని రైతులకు పైడితల్లి సూచించారు. దీంతో పంట నష్టాలను నివారించి ఆర్థికంగా లాభపడే అవకాశం ఉంటుందని తెలిపారు.

## తిమ్మాపూర్ ప్రభుత్వ దావఖానలో సిబ్బంది నియమించాలి

### సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాతంగి శంకర్

తిమ్మాపూర్, జులై 15 ( ప్రజాజ్యోతి ) :- కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్లో రెగ్యులర్ డాక్టర్లను ఇతర స్టాఫ్ ను తక్షణమే నియమించాలని సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మాతంగి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం సిపిఎం పార్టీ బృందం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని హాస్పిటల్ ను సందర్శించి అక్కడ నెలకోన్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కామ్రేడ్ మాతంగి శంకర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సిజనల్ వ్యాధులు, జ్వరాలు వస్తున్నాయని ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేవని, రెగ్యులర్ డాక్టర్లు లేరని,ఇతర సిబ్బంది లేరని తక్షణమే రెగ్యులర్ డాక్టర్లను,స్టాఫ్ నర్స్ లను, ల్యాబ్ టెక్నీషియన్ నియమించి



మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను కోరారు.ప్రభుత్వం క్రమంగా హాస్పిటల్ లను నిర్వీర్యం చేస్తుందని, రోగులకు కనీసం వాష్ రూమ్ లేవని ఉన్నవాటిని కుడా సరిగా మెయింటెయిన్ చేయడం లేదని అన్నారు.హాస్పిటల్స్ చుట్టూ విపరీతమైన గడ్డి,చేట్లు పెరిగిపోయాయని దీంతో ఈగలు దోమలతో పాటు, పాములు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు కానీ అధికారులు ఆసుపత్రిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు.మండల కేంద్రంలో ఆసుపత్రిలో కనీసం 18 మంది స్టాఫ్ ఉండాల్సి ఉండగా కేవలం 6 గురు మాత్రమే ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు.సరిపడా సిబ్బంది లేకపోవడంతో చిన్నపిల్లల వ్యాక్సిన్, గర్భిణీ స్త్రీలకు వ్యాక్సిన్స్ తప్ప పెద్దగా వైద్యం చేసే పరిస్థితి కుడా లేదని ఆరోపించారు తక్షణమే జిల్లా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి తిమ్మాపూర్ మండల హాస్పిటల్లో రెగ్యులర్ సిబ్బంది నియమించి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కాల్వ సురేష్, మాతంగి మహేష్,గడ్డి అయిలయ్య, మాతంగి రాజయ్య, సంపత్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగులకు ఉచిత నేత్ర వైద్య పరీక్షలు



**సత్తుపల్లి జూలై15(ప్రజా జ్యోతి)** పట్టణ కేంద్రంలో గల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో,బుధవారం ఉచిత నేత్ర పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. శరత్ మాక్స్ విజన్ సంస్థ పలువురికి పరీక్షలు నిర్వహించింది. శస్త్రచికిత్సలు అవసరమైన వారిని ఖమ్మం తీసుకుని వెళతామని శరత్ మాక్స్ విజన్ సిబ్బంది విక్రమ్ సింగ్,అనిల్,కరుణ,లెనిన్ తెలిపారు. ఈ శిబిరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు ఏ.యస్.ప్రకాశరావు, అద్దంకి వెంకటరత్నం, రామిశెట్టి సుబ్బారావు, బూరుగు దాసు,యోగానందం,నర్సయ్య పాల్గొన్నారు.

# కరీముల్లా మృతికి కూసంపూడి నివాళి



**సత్తుపల్లి జూలై15 (ప్రజా జ్యోతి)** పట్టణంలోని హనుమాన్ నగర్ కు చెందిన షేక్ కరీముల్లా టింకరింగ్ మేస్త్రి, అనారోగ్యంతో బుధవారం మృతి చెందినారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్, 14 వ వార్డు కౌన్సిలర్ కూసంపూడి మహేష్ కరీముల్లా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని,కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో,బి.ఆర్.ఎస్ నాయకులు షేక్ చాంద్ పాషా,అద్దంకి అనిల్,గంగ్ర రఘు,గాదె సురేష్, జొన్నలగడ్డ విజయ్, ఆజార్, సత్తార్ తదితరులున్నారు.

# సీఎం సహాయనిధి లబ్ధిదారుల చెక్కులు పంపిణీ

- కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు




**రఘునాథపాలెం ప్రజాజ్యోతి** సీఎం రేవంత్ రెడ్డి సహాయ నిధి నుండి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జోనబోయిన పాపయ్య ఆధ్వర్యంలో చెందిన లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా మండల అధ్యక్షుడు దేవ్ సింగ్ నాయక్,ఆత్మ కమిటీ చైర్మన్ దిరిజాల చిన్న వెంకటేశ్వర్లు, శాసనసభ పరిధి యూత్ అధ్యక్షుడు కోటేష్ నాయక్, మండల నాయకుడు రాము నాయక్ పరుమిశెట్టి పద్మనాభం జోనెపోయిన అచ్చయ్య,ఎస్కే రఫీ,పొన్నం యాదగిరి, ఉల్లే బోయిన, విష్ణుమూర్తి లక్ష్మణరావు, పొద్దుటూరి కోటిరెడ్డి, నాగళ్ళ పుల్లయ్య పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై ఆకస్మిక తనిఖీలు



**రఘునాథపాలెం ప్రజాజ్యోతి** వేపకుంట్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం మధ్యాహ్నం భోజనం అకస్మీతిక తనిఖీ చేసిన జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, రఘునాథపాలెం మండల ప్రత్యేక అధికారి ముజాహిద్ పాఠశాలలో విద్యార్థులతో క్రమశిక్షణ విద్య గురించి తెలుసుకొని ఉపాధ్యాయులని అడిగి తెలుసుకున్నారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. స్టాఫ్ రూములను పరిశీలించి ఉపాధ్యాయులు విద్యార్థుల గురించి తెలుసుకొని విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని అధికారులకు స్పష్టం చేశారు. నాణ్యమైన భోజనం పెడుతున్నారా, నాణ్యతతో వండుతున్నారా వంటి విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు కావాలని, ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గాయత్రి ఉపాధ్యాయులు రమేష్, మల్లికార్జున రావు, సోమల, రమాదేవి, గ్రామ పెద్దలు రాజా పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



**గుండాల జూలై 15 ప్రజాజ్యోతి** ఏజెన్సీ ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాట మాడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని హాస్టల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిపిఎం బృందంతో సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో వైద్యం అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వసతులు సరిగా లేవని డాక్టర్లు సిబ్బంది సరిపడలేరని దీంతో ప్రజలు వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల కేంద్రంగా మార్చాలని, సరిపడా డాక్టర్లను నియమించాలని కోరారు జిల్లా మంత్రులు జోక్యం చేసుకొని గుండాల ఆరోగ్య కేంద్రాన్ని బాగు చేయాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వేపాకుల శ్రీనివాస్, మండల నాయకులు తోలం గోపి, దుగ్గి రామ్మూర్తి, ఊకె. వెంకటేశ్వర్లు, జోగ రాజేష్, వాగబోయిన పోతయ్య, కల్తీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# టేకులపల్లిలో సీహెచ్ఆర్ఎస్ కరపత్రాల విడుదల



**టేకులపల్లి,జూలై15, ప్రజాజ్యోతి:** క్రైస్తవ హక్కుల రక్షణ సమితి (సీహెచ్ఆర్ఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగల్‌తండాలో బుధవారం సేవకుల సమావేశం నిర్వహించారు. జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జన్ను ఇర్మియ ఆధ్వర్యంలో జూలై 24న వరంగల్‌లో జరిగే సీహెచ్ఆర్ఎస్ రెండో వార్షికోత్సవ సభకు సంబంధించిన కరపత్రాలు, వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంస్థ 25 డిమాండ్లపై అవగాహన కల్పించారు. అనంతరం టేకులపల్లి మండల కమిటీని ఎన్నుకుని అధ్యక్షుడిగా పాస్టర్ ఏ. శ్రీనివాస్ పాల్, ప్రధాన కార్యదర్శిగా పాస్టర్ టీ. మోసే సహా ఇతర పదాధికారులను ప్రకటించారు.

### ప్రభుత్వ ఉద్యోగులు ఎస్‌బీఐ

# ఎస్‌జిఎస్‌పి శాలరీ ప్యాకేజ్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- ఎస్‌బీఐ ఎస్‌జిఎస్‌పి శాలరీ ప్యాకేజ్‌తో ప్రభుత్వ ఉద్యోగులకు మరింత ఆర్థిక భద్రత
- ఎస్‌బీఐ స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ శాలరీ ప్యాకేజ్ ప్రయోజనాల కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక భద్రత, మెరుగైన బ్యాంకింగ్ సేవలు, కుటుంబ సభ్యులకు అదనపు ప్రయోజనాలు కల్పించే లక్ష్యంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అందిస్తున్న స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ శాలరీ ప్యాకేజ్ ( ఎస్ జి ఎస్ పి ) ద్వారా లభించే ప్రయోజనాలను ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సూచించారు.బుధవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్‌బీఐ రూపొందించిన ఎస్.జి.ఎస్.పి. శాలరీ ప్యాకేజ్ కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఎస్‌బీఐ అధికారులు ప్యాకేజ్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు అందుబాటులో ఉన్న ప్రత్యేక సౌకర్యాలు, భీమా రక్షణ,కుటుంబ సభ్యులకు లభించే ప్రయోజనాలు, రుణ సదుపాయాలు,డిజిటల్ బ్యాంకింగ్ సేవలు తదితర అంశాలను కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎస్‌బీఐ ప్రత్యేకంగా రూపొందించిన స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ శాలరీ ప్యాకేజ్ ( ఎస్ జి ఎస్ పి ) ద్వారా అనేక విలువైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం సాధారణ శాలరీ ఖాతాలను నిర్వహిస్తున్న ఉద్యోగులు తమ ఖాతాలను స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ శాలరీ ప్యాకేజ్ ఖాతాలుగా మార్చుకోవడం ద్వారా అదనపు ఆర్థిక భద్రతతో పాటు పలు ప్రత్యేక బ్యాంకింగ్ సేవలను పొందే అవకాశం ఉంటుందని అన్నారు. ఉద్యోగులు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా ఎస్బిఐ రిస్తే ద్వారా ప్రత్యేక బ్యాంకింగ్ సేవలను పొందగలరని, అవసరమైన సమయంలో ఆకర్షణీయమైన రుణ సదుపాయాలు, ప్రాధాన్య సేవలు,డిజిటల్ బ్యాంకింగ్ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ ప్యాకేజ్ ద్వారా లభించే ప్రయోజనాలపై అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పూర్తి అవగాహన పెంపొందించుకుని వాటిని వినియోగించుకోవాలని సూచించారు.స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ శాలరీ ప్యాకేజ్ ద్వారా ఒక కోటి రూపాయల వరకు ఉచిత ప్రమాద భీమా రక్షణ ఉంటుందన్నారు.ఎస్బిఐ రిస్తే ద్వారా కుటుంబ సభ్యులకు ప్రత్యేక బ్యాంకింగ్ సౌకర్యాలు, ఆకర్షణీయమైన ప్రయోజనాలు ఉంటాయన్నారు.తక్కువ వడ్డీ రేట్లతో వ్యక్తిగత, గృహ,వాహన తదితర రుణ సౌకర్యాలు పొందవచ్చని తెలిపారు.ఆధునిక డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, యోనో వంటి సౌకర్యాల ద్వారా సులభమైన బ్యాంకింగ్ లావాదేవీలు పొందవచ్చని తెలిపారు.ప్రాధాన్య కస్టమర్ సేవలు,వేగవంతమైన బ్యాంకింగ్ సేవలు,ఇతర ప్రత్యేక విలువ ఆధారిత ప్రయోజనాలు ఉంటాయన్నారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమకు అందుబాటులో ఉన్న ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకుని సాధారణ శాలరీ ఖాతాలను ఎస్ జి ఎస్ పి ఖాతాలుగా మార్చుకోవాలని, ఇందుకు సంబంధించి సమీప ఎస్‌బీఐ శాఖను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకుని అవసరమైన ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ వనపల్లి శ్రీనివాసరావు,చీఫ్ మేనేజర్ రామ్ బరన్, ఎల్డీఎం ఎ.రవిప్రసాద్, కలెక్టరేట్ ట్రెజరీ బ్రాంచ్ మేనేజర్ డి.సునీత,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్‌లోనే ఇసుక బుకింగ్ ప్రక్రియ జరగాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- ప్రభుత్వ అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి
- ఇంజనీరింగ్ శాఖల వారీగా ఇసుక వినియోగంపై సమగ్ర నివేదిక సమర్పించాలి
- ఇసుక సరఫరాపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఇసుక సరఫరా ఆన్లైన్ లోనే బుకింగ్ జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇసుక సరఫరాపై వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇసుక సరఫరా ఆన్లైన్ లో పూర్తి పారదర్శకంగా జరగాలన్నారు.జిల్లాలో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులకు ఇప్పటివరకు ఎంత పరిమాణం ఇసుక, ఎక్కడెక్కడి నుండి పొందింది నివేదిక సమర్పించాలన్నారు. ఇసుకను టీజీఎండీసీ, స్యాండ్ బజార్, స్థానికంగా సమకూర్చుకోవాలని, ఇదీ బుకింగ్ ఆన్లైన్ లోనే చేయాలని అన్నారు.జిల్లాలోని అన్ని స్యాండ్ బజార్ లలో 1000 క్యూబిక్ మీటర్ల మేర ఇసుక అందుబాటులో ఉంచామన్నారు. ఇసుక రీచ్ ల వారీగా వచ్చిన ఆదాయం వివరాలు వెంటనే సమర్పించాలని, ఇట్టి ఆదాయాన్ని నిబంధనల మేరకు ఆయా గ్రామ పంచాయతీ తదితరాలకు పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇంజనీరింగ్ శాఖలు తమ తమ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల విషయమై సమస్యలు ఉంటే వెంటనే నివేదిక అందించాలని, అట్టి సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత శాఖలచే చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఎలాంటి అలసత్వం లేకుండా, నిర్ణీత గడువులోపు అభివృద్ధి పనుల పూర్తికి కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పీవో టిజిఎండిసి జి. శంకర్, మైన్స్ ఏజి ఏ. రమేష్, విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, పీఆర్ ఇఇ లు మహేష్ బాబు,రామకోటి, డిఇ లు,కలెక్టరేట్ సూపరింటెండెంట్ శర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని కాపాడకపోతే కార్మికుల భవిష్యత్తు అంధకారమే

- తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్ కోసం తొలి ఉద్యమం ఎఐటీయూసిదే
- రూ.56 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి: సారయ్య
- అన్ని బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించాలి: ఎండి. నజీర్ అహ్మద్
- 31 డిమాండ్ల పరిష్కారం లేకుంటే ఆగస్టులో సమ్మె తప్పదని హెచ్చరిక




**టేకులపల్లి,జూలై15, ప్రజాజ్యోతి:** రాజకీయ ప్రయోజనాల కోసం యాత్రలు, హామీలు, ప్రకటనలు చేస్తున్న పాలకులు సింగరేణి పరిరక్షణ విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటీయూసి) కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య విమర్శించారు. సింగరేణి సంస్థను బలోపేతం చేయకపోతే వేలాది మంది కార్మికుల కుటుంబాల జీవనోపాధితో పాటు తెలంగాణ ఆర్థిక వ్యవస్థపైనా తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.బుధవారం కెఓసీలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫిట్ సమావేశానికి ఫిట్ కార్యదర్శి మాలోత్ హరిసింగ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి. నజీర్ అహ్మద్ పాల్గొని కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు.వారు మాట్లాడుతూ తాడిచర్ల--2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ 2012లో అన్ని కార్మిక సంఘాలను ఏకం చేసి తొలి ఉద్యమాన్ని ఎఐటీయూసి చేపట్టిందని గుర్తు చేశారు. ఆ పోరాట ఫలితంగానే అప్పటి ప్రభుత్వం ఆ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించింద న్నారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కొత్త బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించకుండా ప్రైవేటు సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ప్రభుత్వ రంగ సంస్థ బలహీనపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి 51 శాతం, కేంద్రానికి 49 శాతం వాటాలు ఉన్న సింగరేణిని నిర్వీర్యం చేసే విధానాలు అమలు చేయడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన రూ.56 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. నిధుల కొరత కారణంగా అవసరమైన పనిముట్లు కూడా కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందని, ఇది సంస్థ అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా మారిందని అన్నారు.కార్మికుల న్యాయమైన హక్కుల కోసం ఇప్పటికే 31 డిమాండ్లతో సమ్మె నోటీసు ఇచ్చామని, రెండు దఫాల చర్చలు జరిగినప్పటికీ ప్రభుత్వం, యాజమాన్యం నుంచి స్పష్టమైన హామీ రాలేదని తెలిపారు. కొత్త బొగ్గు బ్లాకుల ఏర్పాటు, 12వ వేతన కమిటీ ఏర్పాటు, నాలుగు లేబర్ కోడ్ల రద్దు, పేరెక్స్‌పై ఆదాయపన్ను భారాన్ని సింగరేణి భరించడం, కార్మికుల నుంచి వసూలు చేసిన మొత్తాన్ని రీయింబర్స్ చేయడం, మారు పేర్ల సమస్య పరిష్కారం, మెడికల్ బోర్డు కొనసాగింపు, సొంతింటి పథకం అమలు తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే ఆగస్టు నెలలో ఇతర కార్మిక సంఘాలతో కలిసి సమ్మెకు దిగడం అనివార్యమవు తుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, ఫిట్ కార్యదర్శి మాలోత్ హరిసింగ్, సహాయ కార్యదర్శులు బాలుకుమార్, షేక్ సర్వర్, జి.ఏ. శ్రీనివాస్, నూనె శ్రీనివాస్, అజ్మీరా కిషోర్, కరుణ శంకర్, అహ్మద్,వెంకట నర్సయ్య, వినీత్ కుమార్, ఉమామహేశ్వరరావు, వినయ్ బాబు, పైడిరాజు, ప్రణయ్ కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలి

- ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ విద్యాచందన ఆదేశం



**టేకులపల్లి, జూలై 15, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) ఉ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) అధికారి విద్యాచందన ఆదేశించారు. బుధవారం ఆమె కొప్పురాయి గ్రామపంచాయతీ పరిధిలోని ధారపాడు,లక్ష్మీపురం గ్రామాలు, బోడు గ్రామపంచాయతీ పరిధి,గోలియాతండ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న గ్రామ సమాఖ్య భవనాలను పంచాయతీరాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. నిర్మాణాల పురోగతిని సమీక్షించిన ఆమె, పనులు చేపడుతున్న సప్లయర్లు, సంబంధిత శాఖ ఇంజనీర్లకు నాణ్యతతో పాటు వేగంగా పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, ఈ నెల 20వ తేదీ నాటికి పూర్తయిన భవనాలకు సంబంధించిన బిల్లులను వెంటనే సిద్ధం చేసి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం టేకులపల్లి మూడు కాలనీలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినుల కోసం యూనిఫాంలు తయారు చేస్తున్న కుట్టు మిషన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడి పనితీరును పరిశీలించారు. మహిళలకు ఉపాధి కల్పించే ఈ కేంద్రం కార్యకలాపాలపై వివరాలు తెలుసుకుని నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కొండపల్లి శ్రీదేవి, ఏఈ నవీన్, ఏపీవో కాళంగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, ఏపీఎం కరుణాకర్, సర్పంచులు పోడెం స్వరూప, కార్యదర్శులు సన్యాసి, లక్ష్మణ్, టీఏ ఈశ్వరి, సీసీలు సునీల్,బాయమ్మ, నాగేశ్వరరావు,ఎఫ్ఏ నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# మేడిగడ్డపై కేంద్రం తీరు దారుణం

**మొదటిపేజీ తరువాయి..**

ఢిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిగడ్డ విషయంలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) తీరుపై కేటీఆర్ విమర్శలు చేశారు. తెలంగాణలో కోటి ఎకరాలకు పైగా నిషేధిత జాబితాలో చేర్చారు. రెవెన్యూ మంత్రి 30 శాతం వసూళ్లు చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలకు చేస్తున్న పనులకు పొంతన లేదు. కాళేశ్వరంపై ఆయన పగబట్టి వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ఇంజినీర్లు ఇచ్చిన నివేదికను బయటపెట్టాలని కెటిఆర్ ఢిల్లీలో మీడియాతో అన్నారు. గత రెండేళ్లలో కేసీఆర్ ఏ ఒక్కరి పేరు పెట్టి విమర్శలు చేయలేదు. రేవంత్‌కు మాత్రం.. కేసీఆర్ పేరు తలవని రోజు లేదు. రెండు రోజులు దిల్లీలోనే ఉన్న సీఎం.. ఎన్డీఎస్ఏ అధికారులను ఎందుకు కలవలేదన్నారు. ఎన్డీఎస్ఏ ప్రాథమిక నివేదికకు.. తుది నివేదికకు చాలా వ్యత్యాసం ఉంది. మేడిగడ్డపై చూపిన శ్రద్ధ.. మిగతా రాష్ట్రాలపై ఎందుకు చూపలేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ పనితీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. ఎల్‌నినో పరిస్థితుల్లోనూ నీటి సమస్య రాకుండా ఆ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ క్లిష్ట సమయంలోనూ పట్టిసీమ నుంచి నీటిని ఎత్తిపోస్తూ రైతుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేస్తోందని చెప్పారు. ఈ విషయంలో ఆ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత.. తెలంగాణ ప్రభుత్వం ఇవ్వట్లేదన్నారు. సముద్రంలోకి పోయే నీటి వినియోగానికి ఏపీ అన్ని ప్రయత్నాలు చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసి ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని కలిసింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఆదిలాబాద్ నుంచి మాజీ మంత్రి జోగురామన్న, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతోపాటు సీసీఐ సాధాన సమితి సభ్యులను అందరినీ తీసుకొని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామిని కలిశామని అన్నారు. 1980వ దశకంలో ఏర్పాటు చేయబడ్డ సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ఎ÷-లాంట్ ఒకదశలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 6 వేల మందికి ఉద్యోగాలు కల్పించిందని అన్నారు. రాబోయే 100 సంవత్సరాల వరకు మీకు మైన్ స్టోన్ రిజర్వ్‌లు కూడా మీకు ఉన్నాయి. 4 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీతో ఉన్న ఈ ప్లాంట్‌ను నడిపేందుకు అవకాశాలు సంపూర్ణంగా ఉన్నాయన్నారు. గతంలో 2019లో కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా మాటిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఈ ప్లాంట్‌ను తప్పకుండా తెరిపిస్తామని పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చెప్పారు. ఎ÷-లాంట్‌ను తెరిపిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం కూడా మాటిచ్చారు. కానీ ఈ రోజు ఆదిలాబాద్ సీసీఐని తుక్కు కింద అమ్మేస్తున్నరని వారికి వివరంగా చెప్పడం జరిగిందన్నారు. సీసీఐ సాధన సమితి చేస్తున్న పోరాటం అభినందనీయం. మేం కూడా దీన్ని మళ్లీ నడపాలని కోరికతోనే ఉన్నామని కేంద్రమంత్రి అన్నారని కేటీఆర్ వెల్లడించారు. దాదాపు 230 ఎకరాలు అక్కడ ల్యాండ్ ఉన్నది. ఒక 770 ఎకరాలు ప్రైవేట్ పట్టా ల్యాండ్ కంపెనీకి ఉంది. అట్లాగే 1500పై చిలుకు ఎకరాలు లీజ్ ల్యాండ్ ఉంది. మరి 2 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో కొత్త ఫ్యాక్టరీతో పెడితే బాగుంటదన్నారు. ఏమైంది ఎందుకు తెరవలేకపోతున్నరని అడిగితే రాష్ట్ర ప్రభుత్వం కొంత స్పందించడం లేదు.. సంవత్సర కాలంగా మేం ప్రయత్నం చేస్తున్నం. కానీ రాష్ట్ర ప్రభుత్వం మైనింగ్ లీజ్ పొడిగించాలి. వాళ్లు ముందుకు రావడం లేదు. మరి రాష్ట్ర ప్రభుత్వం ఏం సబ్సిడీ ఇస్తదా.. ఏమన్నా పెట్టుబడి పెడ్తతా..? జీఎస్టీ మినహాయింపు ఇస్తదా? చెప్పమంటే చెప్పడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది నుంచి పెద్దగా స్పందించడం లేదని కేంద్రమంత్రి చెప్పారని కేటీఆర్ వివరించారు. సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రికి సీసీఐ సాధన సమితి తరపున ధన్యవాదాలుతెలియజేస్తూ.. మేం అధికారంలో ఉన్నప్పుడు సిర్పూర్ పేపర్ మిల్లు తెరిపించాం. అదే ఆదిలాబాద్‌జిల్లాలో మళ్లీ వెంబడ పడి తిరిగి తెరిపించి ఇవాళ వేలాది మందికిఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించినం. సీసీఐని పునరుద్ధరిస్తామని ఎన్నికల ప్రచారంలో అమిత్ షా చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని కేంద్రమంత్రి చెప్పారు. సీసీఐని పునరుద్ధరిస్తే వేలాదిమందికి ఉద్యోగాలు వస్తాయన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే భవిష్యత్

**స్కూళ్లను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది**
**ఇక్కడ చదివితేనే మెరుగైన భవిష్యత్**
**సిఎం కావచ్చనడానికి నేనే ఉదాహరణ**
**కొత్తకోటలో బాలికల హైస్కూల్ భవనాలకు ప్రారంభం**
**క్రీడల్లో అయినా రాణించాలని సిఎం రేవంత్ హితవు**

మహబూబ్‌నగర్,జూలై15(ప్రజాజ్యోతి): గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు చేరలేదని.. ఎక్కువ మంది ప్రైవేటుకు వెళ్లారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేకంగా దృష్టి సారించామని రేవంత్ చెప్పారు. వనపర్తి జిల్లా కొత్తకోటలో బాలికల హైస్కూల్ భవనాలను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఒక్కో విద్యార్థినిపై రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి



రూ.1.08లక్షలు ఖర్చు చేస్తోంది. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలి. చదువుల్లో రాణించకపోతే క్రీడల్లో రాణించాలి. క్రీడాకారులు మహ్మద్ సిరాజ్, నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలోని మాణిక్యాలను వెలికితీయాలి. విద్యార్థులు మైదానాల్లోనూ పోటీపడాలి. మీ భవిష్యత్తుకు నాదీ హామీ. క్రీడల్లో రాణించేవారిని ఉన్నతస్థాయిలో నిలిపే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ ప్రాంతంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతాం అని రేవంత్ అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివితే ముఖ్యమంత్రి అవ్వచ్చని... అందుకు తానే ఉదాహరణ అని అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రభుత్వ స్కూళ్ళు కీలక పాత్ర పోషించాయని... చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు సీఎం రేవంత్. మొన్న గోల్డ్ మెడల్ సాధించిన ఈషా సింగ్ కు రూ.3 కోట్లు ఇచ్చామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని అన్నారు. 26వేల ప్రభుత్వ స్కూళ్లలో 18 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని..ప్రైవేట్ లో 11 వేల స్కూళ్ళు ఉంటే...33 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు సీఎం రేవంత్. ప్రభుత్వ స్కూళ్ల టీచర్ల అర్హతతో సగం కూడా ప్రైవేట్ టీచర్లకు లేదని.. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు లేక జనం ప్రైవేట్ బాట పడుతున్నారని అన్నారు సీఎం రేవంత్. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూళ్ళు పునరుద్ధరిస్తున్నామని... ప్రభుత్వ స్కూళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# చావులోనూ ఎదురీతేనా..!?



**మొదటిపేజీ తరువాయి..**

నగర జీవనం, పనుల ఒత్తిడి, మారుతున్న జీవనశైలి... ఇవన్నీ కారణాలే కావచ్చు. కానీ కారణాలు ఎన్ని ఉన్నా... బాధలో ఉన్న కుటుంబానికి భుజం ఇవ్వడం, చివరి యాత్రలో కొన్ని అడుగులు నడవడం అనే మానవీయ విలువ తగ్గిపోవడం మాత్రం సమాజం ఆలోచించాల్సిన విషయం.

### ఊరివాడు అనే భావన ఎక్కడ?

ఒకప్పుడు "ఎవరి ఇంటివాడు?" అని కాదు... "మన ఊరివాడు" అనే అనుబంధం ఉండేది. ఇప్పుడు "నా పని", "నా సమయం", "నా ప్రయాణం" అనే స్వార్థపు గోడల మధ్య బంధాలు చిక్కుకుపోతున్నాయి. బతికున్నప్పుడు పలకరించకపోయినా... కనీసం చివరి చూపుకు వెళ్లడం, చివరి యాత్రలో కొంతదూరం



నడవడం, బాధలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చడం... ఇవి డబ్బుతో కొనలేని మానవీయ విలువలు.

### కోట్లు సంపాదించడం కాదు... మనుషులను సంపాదించడం ముఖ్యం

మనిషి జీవితంలో సంపాదించేది కేవలం డబ్బు కాదు... కష్టకాలంలో తోడుగా నిలిచే మనుషులు. కోట్లు సంపాదించినా... చివరి ప్రయాణంలో పాడె మోసే నలుగురు లేకపోతే ఆ సంపదకు అర్థం ఏమిటి? ఊరితో బంధం... మనుషులతో అనుబంధం... పరస్పర ఆదరణ... ఇవే నిజమైన ఆస్తులు.

### చివరి మాట...

"చావుకు నలుగురు" అనేది సామెత కాదు... మనిషి జీవితానికి సమాజం ఇచ్చే చివరి గౌరవం. ఆ నలుగురు దూరమవుతుంటే... పాడె మోసే భుజాలు కరువవుతుంటే... చివరి యాత్ర కూడా యంత్రాలకే పరిమితమవుతుంటే... మన మానవత్వం ఏ దిశగా వెళ్తుందో ప్రతి ఒక్కరూ ఒక్కసారి ఆలోచించాల్సిన సమయం వచ్చింది. కోట్లు సంపాదించడం గొప్ప కాదు... చివరి ప్రయాణంలో మన కోసం నలుగురు కన్నీరు పెట్టేలా మనుషులను సంపాదించుకోవడమే నిజమైన జీవితం."

నేటి సమాజంలో మనిషి చనిపోయాక అంతిమ యాత్రలో ప్రతీ చోట కనిపిస్తున్న యదార్థ సంఘటనను ప్రజాజ్యోతి పాఠకుల కోసం తెలియజేసే చిరు ప్రయత్నం

**- నిమ్మ నరసింహ రెడ్డి**
**ప్రజా జ్యోతి**
**కొండపాక**

# పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యంగా ప్రోత్సాహం

**మొదటిపేజీ తరువాయి..**

పాలసీలను మా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందన్నారు. గతప్రభుత్వాలపాలసీల్లో ఉన్న మంచి మేం కూడా ప్రోత్సహిస్తున్నాం.. మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో అమర రాజా గిగా కారిడార్‌లో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ తయారీ యూనిట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మంత్రులు శ్రీధర్ బాబు,జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి,అమర రాజా గ్రూప్ చైర్మన్ గల్లా జయదేవ్,ప్రభుత్వ విప్ యన్నం శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ లు డీకే అరుణ,మల్లు రవి, ఉమ్మడి జిల్లా ఎంఎల్ఏ లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హాజరయ్యారు. అమర రాజా గిగా కారిడార్‌లో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ తయారీ యూనిట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ప్లాంట్ ఆవరణలో ముఖ్యమంత్రి మొక్క నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరరాజా అద్భుతమైన పరిశ్రమను ఇక్కడ ఏర్పాటు చేసిందని, 1983 లో అమరరాజా చిత్తూరు జిల్లాలో మొదటిసంస్థను ఏర్పాటు చేసిందన్నారు. అమర రాజా సంస్థ ఏర్పాటు చేసి 40 యేళ్లు అవుతోందన్నారు. అమర రాజా గ్లోబల్ సంస్థ.. అంటూ అమర రాజా కు దేశంలో పోటీ లేదన్నారు. చైనా, జపాన్, జర్మని, కొరియా లాంటి దేశాలనుఆదర్శంగా తీసుకుని అమర రాజా సంస్థ పనిచేస్తోందన్నారు. ప్రపంచంలో చైనా ఈవీవెహికిల్స్ కు లీడర్ గా ఉంది.. ఈవీ లో చైనాతో అమర రాజా సంస్థ పోటీ పడిపనిచేస్తోంది.. కాలుష్యం వేగంగా విస్తరిస్తోంది..

వాతావరణంలో మార్పులు వేగంగా వస్తున్నాయి.. ఎలినినో ప్రభావం కారణంగా వర్షాలు పడటం లేదు.. రైతులు ఇబ్బంది పడుతున్నారు.. కోవిడ్ తర్వాత వాతావరణంలోచాలా మార్పులు వచ్చాయని సిఎం అన్నారు. కాలుష్యం తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది.. కాలుష్య నియంత్రలోఈవీవెహికిల్స్అవసరం ఉంది.. దివిటిపల్లి అమర రాజా యూనిట్ లో 700 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు..ఇందులో 400 మంది మహిళా ఉద్యోగులు ఉండటంమహిళా సాధికారిత కు నిదర్శనం.. తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా పాలసీలుతీసుకువస్తున్నాం.. ప్రస్తుతం దేశ జీడీపీలో5 శాతం తెలంగాణ వాటా గా ఉంది.. కాని నేను దీనిపైన సంతోషంగా లేను.. దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచడమే మా లక్ష్యం.. 2034 నాటికి తెలంగాణను వన్ట్రిలియన్డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్నదే మా ధ్యేయం అన్నారు. అమర రాజా లాంటి సంస్థలు తెలంగాణ రైజింగ్ కు మద్దతుగా ఉంటున్నాయి.. తెలంగాణనుక్యూర్, ప్యూర్, రేర్ గా విభజించిపాలసీలు రూపొందించి ముందుకు వెళ్తున్నాం.. తెలంగాణ పరిశ్రమలు పెట్టాలంటే మౌలిక సదుపాయాలు ముఖ్యం.. పారదర్శకంగా విధానాలు రూపొందించుకుని ప్రభుత్వం ముందుకు వెళ్తోంది.. ఢిల్లీకి రాజు అయినా తల్లికి బిడ్డ అన్నట్లు గా నేను పాలమూరుబిడ్డను. ఆదర్శవంతంగా జిల్లా గా మహబూబ్నగర్ ను తీర్చిదిద్దుతున్నాం.. ఒకప్పుడుకరువు జిల్లాగా ఉండే మహబూబ్నగర్ ఇప్పుడు ఇతరజిల్లాలనుదత్తత తీసుకునే స్థాయికి ఎదిగాం.. విద్య లో భాగంగా ట్రిబుల్ ఐటీ, ఇంజనీరింగ్ కాలేజీలు,ఏటీసీసెంటర్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ జిల్లాలో ఏర్పాటు చేశాం.. బ్లూ కాలర్ జాబ్ ల కోసం ఏటీసీలు, పాలిటెక్నిక్ లు ఏర్పాటు చేస్తున్నాం.. ఉమ్మడి జిల్లాలోని కల్వకుర్తి, బీమా, ఆర్డీఎస్, నెట్టంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం.. త్వరలోనే మహబూబ్‌గర్ జిల్లా ప్రజలకుశుభవార్త వినిపిస్తున్నాం. పక్క రాష్ట్రంతో సంప్రదింపులుజరుగుతున్నాయి.. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు 90 టీఎంసీ లు సాధించే దిశగాచర్చలుజరుగుతున్నాయి.. డిండి ప్రాజెక్టుకు 30 టీఎంసీ కేటాయింపుల పై చర్చలుజరుపుతున్నాం.. పరిశ్రమలకు అనుకూల వాతావరణంసృష్టించి జిల్లా లో ఉపాధి అవకాశాలుకల్పిస్తాం.. పాలమూరు జిల్లాలో చాలా మంది రైతులు అమర రాజా కు భూములు ఇచ్చారు.. అత్యధిక ఉద్యోగాలు వాళ్లకుఇవ్వాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ఆర్ అండ్ బీ మినిస్టర్ గా గల్లాజయ్ దేవ్ తల్లి గల్లా అరుణ కొడంగల్ లో చాలా రోడ్లు మంజూరు చేశారు.. నేను రెండో సారి గెలవడానికి నాకు అవి ఉపయోగపడ్డాయని రేవంత్ అన్నారు.

# సీతమ్మసాగర్‌కు పర్యావరణ అనుమతులు

**మొదటిపేజీ తరువాయి..**

ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన సమస్యలను మంత్రి ఉత్తమ్ దృష్టికి తుమ్మల తీసుకెళ్లారు. రేపు మంత్రి ఉత్తమ్ ప్రాజెక్ట్ సందర్శన వెళ్తున్న నేపథ్యంలో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (ఎంవోఈఎఫ్అండ్‌సీసీ) అనుసరిస్తున్న ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్‌వోపీ)కు సంబంధించిన అంశం సుప్రీంకోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉండటంతో మార్చి 2023 నుంచి ప్రాజెక్టు పనులు నిలిచిపోయిన సంగతిని గుర్తుచేశారు. ఈ న్యాయపరమైన చిక్కులు వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలా, పర్యావరణ అనుమతులు మంజూరయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్థాయిల్లోనూ కృషి చేస్తోందని వివరించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో సమన్వయంతో పనిచేస్తూ, కేంద్ర మంత్రులు, శాఖలు, అధికారుల వద్ద అన్ని విధాలుగా ప్రయత్నాలు కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. అనుమతులు లభించిన వెంటనే పనులు పునఃప్రారంభమై, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రైతాంగానికి సాగునీటి ప్రయోజనాలు త్వరితగతిన అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు జిల్లాల్లోని వేలాది ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయితే స్థానిక రైతాంగానికి పెద్దఎత్తున ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో పంప్‌హౌస్-1, పంప్‌హౌస్-2 మధ్య దోమలవాగుపై ప్రస్తుతం ఉన్న 0.20 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని 0.50 టీఎంసీలకు పెంచే ప్రతిపాదనపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో చర్చించినట్లు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నిల్వ సామర్థ్యం పెరిగితే ఎత్తిపోతల పథకం మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని, రెండు పంప్‌హౌస్‌ల మధ్య నీటి లభ్యత స్థిరంగా ఉంటుందని మంత్రి వివరించారు. ఈ ప్రతిపాదనకు నీటిపారుదల శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారని, కార్యరూపంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల వెల్లడించారు. సీతారామ ప్రధాన కాలువపై పంప్‌హౌస్-1, 2, 3 మధ్య అవసరమైన చోట్ల ఎస్కేప్ రెగ్యులేటర్ల ఏర్పాటు అంశంపైనా విస్తృతంగా చర్చించినట్లు మంత్రి తెలిపారు. వర్షాకాలంలో అధిక వరద ప్రవాహం ఏర్పడినపుడు కాలువకు నష్టం వాటిల్లకుండా ఉండేందుకు, నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు ఈ రెగ్యులేటర్లు ఎంతో దోహదపడతాయని వివరించారు. కాలువ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడం, అధిక ప్రవాహాన్ని నియంత్రించడం లక్ష్యంగా అవసరమైన సాంకేతిక పరిశీలనలు చేపట్టాలని అధికారులను ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశించినట్లు వివరించారు. సత్తుపల్లి ట్రంక్ కాలువలోని యాతలకుంట సొరంగం తవ్వకం పూర్తయిందని, ప్రస్తుతం లైనింగ్ పనులు వేగంగా సాగుతున్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 2026 ఆగస్టు నాటికి లైనింగ్ పూర్తి చేసి నీటి విడుదలకు సిద్ధం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సొరంగం పూర్తయితే సత్తుపల్లి ప్రాంత రైతాంగానికి సాగునీటి లభ్యత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. సొరంగం నిర్మాణ బిల్లుల చెల్లింపులను త్వరగా విడుదల చేస్తామని ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. బిల్లుల చెల్లింపులు సకాలంలో జరిగితే నిర్మాణ సంస్థలు మరింత వేగంగా పనులు కొనసాగించే వీలుంటుందని మంత్రి అభిప్రాయపడ్డారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పరిహార చెల్లింపులను తక్షణమే విడుదల చేయాలని మంత్రి కోరగా, అవసరమైన చర్యలు తీసుకుంటామని ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. భూసేకరణ పరిహారం అందితే బాధిత రైతులకు ఊరట లభించడంతోపాటు ప్రాజెక్టు పనులు కూడా ఎలాంటి అవాంతరాలు లేకుండా ముందుకు సాగుతాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాల్లో అత్యధిక భూములు ఆయిల్‌పామ్ సాగులో ఉన్నందున, సంప్రదాయ డిస్ట్రిబ్యూటరీ కాలువలకు బదులు పైపుల ద్వారా సాగునీటి పంపిణీసాధ్యాసాధ్యాలను పరిశీలించాలని మంత్రి సూచించారు. ఆయిల్‌పామ్ తోటలకు నిరంతరం, నియంత్రిత పద్ధతిలో నీరు అందించేందుకు పైప్డ్ ఇరిగేషన్ విధానం మరింత అనుకూలంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిపై సమగ్ర ప్రతిపాదనలు అత్యవసరంగా సిద్ధం చేయాలని మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. సీతారామ ప్రధాన కాలువపై జూలూరుపాడు సొరంగం నిర్మాణం వివిధ కారణాలతో నిలిచిపోయిన విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ పనులను ప్రాధాన్యతతో పునఃప్రారంభించి, పాలేరు జలాశయానికి వీలైనంత త్వరగా నీటిని అందించేలా చర్యలు చేపట్టాలని కోరగా, నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి వెల్లడించారు. పాలేరు జలాశయానికి నీరు చేరితే ఖమ్మం జిల్లాలోని పలు మండలాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీరతాయని మంత్రి పేర్కొన్నారు. మొత్తంమీద, సీతారామ, సీతమ్మసాగర్ ప్రాజెక్టుల్లో పెండింగ్‌లో ఉన్న అన్ని అంశాలను సమన్వయంతో పరిష్కరించుకుని, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రైతాంగానికి సాగునీటి ప్రయోజనాలు త్వరితగతిన అందించే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఇరువురు మంత్రులు ఈ సమావేశంలో పునరుద్ఘాటించారు.


మేడిగడ్డపై కేంద్రం తీరు దారుణం

మొదటిపేజీ తరువాయి..

ఢిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిగడ్డ విషయంలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) తీరుపై కేటీఆర్ విమర్శలు చేశారు. తెలంగాణలో కోటి ఎకరాలకు పైగా నిషేధిత జాబితాలో చేర్చారు. రెవెన్యూ మంత్రి 30 శాతం వసూళ్లు చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలకు చేస్తున్న పనులకు పొంతన లేదు. కాళేశ్వరంపై ఆయన పగబట్టి వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ఇంజినీర్లు ఇచ్చిన నివేదికను బయటపెట్టాలని కెటిఆర్ ఢిల్లీలో మీడియాతో అన్నారు. గత రెండేళ్లలో





కేసీఆర్ ఏ ఒక్కరి పేరు పెట్టి విమర్శలు చేయలేదు. రేవంత్‌కు మాత్రం.. కేసీఆర్ పేరు తలవని రోజు లేదు. రెండు రోజులు దిల్లీలోనే ఉన్న సీఎం.. ఎన్డీఎస్ఏ అధికారులను ఎందుకు కలవలేదన్నారు. ఎన్డీఎస్ఏ ప్రాథమిక నివేదికకు.. తుది నివేదికకు చాలా వ్యత్యాసం ఉంది. మేడిగడ్డపై చూపిన శ్రద్ధ.. మిగతా రాష్ట్రాలపై ఎందుకు చూపలేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ పనితీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. ఎల్‌నినో పరిస్థితుల్లోనూ నీటి సమస్య రాకుండా ఆ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ క్లిష్ట సమయంలోనూ పట్టిసీమ నుంచి నీటిని ఎత్తిపోస్తూ రైతుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేస్తోందని చెప్పారు. ఈ విషయంలో ఆ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత.. తెలంగాణ ప్రభుత్వం ఇవ్వట్లేదన్నారు. సముద్రంలోకి పోయే నీటి వినియోగానికి ఏపీ అన్ని ప్రయత్నాలు చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసి ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని కలిసింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఆదిలాబాద్ నుంచి మాజీ మంత్రి జోగురామన్న, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతోపాటు సీసీఐ సాధాన సమితి సభ్యులను అందరినీ తీసుకొని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామిని కలిశామని అన్నారు. 1980వ దశకంలో ఏర్పాటు చేయబడ్డ సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ఎ÷-లాంట్ ఒకదశలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 6 వేల మందికి ఉద్యోగాలు కల్పించిందని అన్నారు. రాబోయే 100 సంవత్సరాల వరకు మీకు మైన్ స్టోన్ రిజర్వ్‌లు కూడా మీకు ఉన్నాయి. 4 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీతో ఉన్న ఈ ప్లాంట్‌ను నడిపేందుకు అవకాశాలు సంపూర్ణంగా ఉన్నాయన్నారు. గతంలో 2019లో కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా మాటిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఈ ప్లాంట్‌ను తప్పకుండా తెరిపిస్తామని పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చెప్పారు. ఎ÷-లాంట్‌ను తెరిపిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం కూడా మాటిచ్చారు. కానీ ఈ రోజు ఆదిలాబాద్ సీసీఐని తుక్కు కింద అమ్మేస్తున్నరని వారికి వివరంగా చెప్పడం జరిగిందన్నారు. సీసీఐ సాధన సమితి చేస్తున్న పోరాటం అభినందనీయం. మేం కూడా దీన్ని మళ్లీ నడపాలని కోరికతోనే ఉన్నామని కేంద్రమంత్రి అన్నారని కేటీఆర్ వెల్లడించారు. దాదాపు 230 ఎకరాలు అక్కడ ల్యాండ్ ఉన్నది. ఒక 770 ఎకరాలు ప్రైవేట్ పట్టా ల్యాండ్ కంపెనీకి ఉంది. అట్లాగే 1500పై చిలుకు ఎకరాలు లీజ్ ల్యాండ్ ఉంది. మరి 2 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో కొత్త ఫ్యాక్టరీతో పెడితే బాగుంటదన్నారు. ఏమైంది ఎందుకు తెరవలేకపోతున్నరని అడిగితే రాష్ట్ర ప్రభుత్వం కొంత స్పందించడం లేదు.. సంవత్సర కాలంగా మేం ప్రయత్నం చేస్తున్నం. కానీ రాష్ట్ర ప్రభుత్వం మైనింగ్ లీజ్ పొడిగించాలి. వాళ్లు ముందుకు రావడం లేదు. మరి రాష్ట్ర ప్రభుత్వం ఏం సబ్సిడీ ఇస్తదా.. ఏమన్నా పెట్టుబడి పెడ్తతా..? జీఎస్టీ మినహాయింపు ఇస్తదా? చెప్పమంటే చెప్పడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది నుంచి పెద్దగా స్పందించడం లేదని కేంద్రమంత్రి చెప్పారని కేటీఆర్ వివరించారు. సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రికి సీసీఐ సాధన సమితి తరపున ధన్యవాదాలుతెలియజేస్తూ.. మేం అధికారంలో ఉన్నప్పుడు సిర్పూర్ పేపర్ మిల్లు తెరిపించాం. అదే ఆదిలాబాద్‌జిల్లాలో మళ్లీ వెంబడ పడి తిరిగి తెరిపించి ఇవాళ వేలాది మందికిఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించినం. సీసీఐని పునరుద్ధరిస్తామని ఎన్నికల ప్రచారంలో అమిత్ షా చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని కేంద్రమంత్రి చెప్పారు.


Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967